జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | ఆదివారం 06 సెప్టెంబర్ 2026 | సంపుటి: 19 | సంచిక: 183 | పేజీలు: 12 | వెల: రూ.3 | RNI No : TELTEL/2008/24799

పరాభవ నామ సంవత్సరం , శ్రావణ మాసము , తిథి: తృతీయ - 08:53:17 వరకు నక్షత్రంరేవతి - 27:24:42 వరకు కరణంవిష్టి - 08:53:17 వరకు, బవ - 20:21:24 వరకు పక్షంకృష్ణ యోగంగణ్డ - 25:50:48 వరకు

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## 4 రాష్ట్రాల్లో జనగణన

ఈ డిసెంబర్ 1 నుంచే షురూ!

న్యూఢిల్లీ,సెప్టెంబర్5(ప్రజాజ్యోతి): కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వచ్చే ఏడాది ఉత్తరాఖండ్, పంజాబ్, ఉత్తర్‌ప్రదేశ్, గోవాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగాల్సి ఉండగా, ఈ రాష్ట్రాల్లో జనగణన ప్రక్రియను కాస్త ముందుగానే నిర్వహించాలని నిర్ణయించింది. దీనికి సంబంధించి తాజాగా షెడ్యూల్ విడుదల చేసింది. ఈ ఏడాది డిసెంబర్ 1న జనాభా

మిగతా 2లో..

## విద్యా వ్యవస్థా లేక కార్పొరేట్ దోపిడీ వ్యవస్థా?

**ప్రైవేట్ స్కూళ్లు విచ్చలవిడిగా దోచుకుంటున్నాయి**

**ప్రైవేట్ స్కూళ్ల ఫీజుల మోతపై రేవంత్‌ను నిలదీసిన కవిత**

హైదరాబాద్,సెప్టెంబర్5(ప్రజాజ్యోతి): ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో విచ్చలవిడిగా సాగుతున్న ఫీజుల దోపిడీపై కల్వకుంట్ల కవిత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యంగా తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

మిగతా 2లో..



# 264 ఎకరాల్లో భారీ ప్రాజెక్ట్..

దేశంలోనే అతిపెద్ద ఏఐ డేటా సెంటర్

హైదరాబాద్‌లో టీసీఎస్ రూ.70వేల కోట్ల పెట్టుబడి

గ్రీన్ ఎనర్జీ, వాటర్-న్యూట్రల్ డిజైన్‌తో క్యాంపస్

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో కీలక సమావేశం

దేశానికే ఇది చారిత్రాత్మక ప్రాజెక్టు: సీఎం రేవంత్



హైదరాబాద్,సెప్టెంబర్5(ప్రజాజ్యోతి): హైదరాబాద్‌లో భారీ ఏఐ డేటా సెంటర్ ఏర్పాటుకు టీసీఎస్ అనుబంధ సంస్థ హైపర్‌వాల్ట్ ఏకంగా రూ.70,000 కోట్ల వరకు పెట్టుబడి పెట్టనుంది. ఈ ప్రాజెక్ట్‌తో వేలాది మందికి ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉండటంతో పాటు, హైదరాబాద్‌కు గ్లోబల్ ఏఐ రంగంలో మరింత కీలక స్థానం దక్కనుంది. పీటీఐ కథనం ప్రకారం టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) అనుబంధ సంస్థ హైపర్‌వాల్ట్ హైదరాబాద్‌లో 264 ఎకరాల భూమిని దక్కించుకున్నట్లు శనివారం ప్రకటించింది. ఇక్కడ భారీ స్థాయిలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) డేటా సెంటర్ క్యాంపస్‌ను ఏర్పాటు చేయనుంది. ఈ ప్రాజెక్ట్ కోసం హైపర్‌వాల్ట్, దాని భాగస్వాములు కలిసి రూ.70,000 కోట్ల వరకు పెట్టుబడి పెట్టనున్నారు.

ఈ డేటా సెంటర్ సామర్థ్యం గరిష్ఠంగా 1 గిగావాట్ (జీడబ్ల్యూ) వరకు ఉంటుంది. ప్రపంచవ్యాప్తంగా ఏఐ కంపెనీలు, హైపర్‌స్కేలర్లు ఉపయోగించుకునేలా దీన్ని ప్రత్యేకంగా రూపొందించనున్నారు. అధిక సామర్థ్యం ఉన్న కంప్యూటింగ్ సిస్టమ్స్‌ను నిర్వహించేందుకు లిక్విడ్-కూల్డ్ టెక్నాలజీతో ఈ సెంటర్‌ను ఏర్పాటు చేయనున్నట్లు కంపెనీ రెగ్యులేటరీ ఫైలింగ్‌లో తెలిపింది. ఈ ప్రాజెక్ట్ వల్ల హైదరాబాద్ ప్రాంతంలో నేరుగా, పరోక్షంగా వేలాది ఉద్యోగాలు వస్తాయని హైపర్‌వాల్ట్ తెలిపింది.

మిగతా 12లో..

## సీట్లు పెరిగితే
# 117 గెలుస్తాం

ఇప్పుడున్నవే అయితే 90 గెలుస్తాం

- కాస్కోండి కల్వకుంట్ల కుటుంబమా?
- సిరిసిల్లపై కాంగ్రెస్ జెండా ఎగరవేస్తా
- సిద్దిపేటలోనూ కాంగ్రెస్ దే గెలుపు
- వెయ్యి రోజుల్లో కేసీఆర్‌కు రూ.22 కోట్లు ఖర్చు
- ప్రభుత్వ సొమ్ము తీసుకొని అసెంబ్లీకి రావట్లేదు
- ప్రజా సమస్యలు కేసీఆర్ ప్రస్తావించరా?
- ఏడాదిలో 70 వేల ఉద్యోగాలు భర్తీ చేశాం
- కిరేకల్ బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి
- వంద పడకల ప్రభుత్వ ఆస్పత్రి ప్రారంభం

హైదరాబాద్,సెప్టెంబర్5(ప్రజాజ్యోతి): ఏ విషయంపైనైనా చర్చించేందుకు తాను సిద్ధమన్న సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీకి రావాలని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు సవాల్ విసిరారు. నల్గొండ జిల్లా నకిరేకల్‌లో వంద పడకల ప్రభుత్వ ఆస్పత్రిని ప్రారంభించిన అనంతరం, స్థానిక రాజీవ్‌గాంధీ మినీ స్టేడియంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు ఏడాదిపాటు రాకపోతే తొలగిస్తామని, వెయ్యి రోజుల్లో కేసీఆర్‌కు రూ.22 కోట్లు ఖర్చయ్యిందని, ప్రభుత్వ సొమ్ము తీసుకొని అసెంబ్లీకి రావట్లేదని అన్నారు. ప్రజల సొమ్ము తిని ప్రజా సమస్యలు ప్రస్తావించరా? అని

మిగతా 2లో..

## రెండేళ్లలో టీచర్ల సమస్యలన్నీ పరిష్కరిస్తా

- విద్యారంగ రూపురేఖలనుమార్చేస్తా
- ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోంది
- అనేక సంస్కరణలు, మార్పులు తేస్తున్నాం
- పెండింగ్ టీచర్ల పదోన్నతులు పూర్తి చేశామన్న రేవంత్
- బదిలీలపై జాగ్రత్తగా వ్యవహరిస్తున్నామన్న సీఎం
- రెండేళ్లలో ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరిస్తానని హామీ
- సాంకేతిక విద్యకు ప్రభుత్వ సహకారం ఉంటుందన్న రేవంత్
- పాలిటెక్నిక్ విధానంలో మార్పులు లేవని స్పష్టీకరణ
- కోడంగల్ పర్యటనలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

హైదరాబాద్,సెప్టెంబర్5(ప్రజాజ్యోతి): రాష్ట్రంలో విద్యారంగ రూపురేఖలను మార్చేందుకు ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని, విద్యాశాఖలో అనేక సంస్కరణలు, మార్పులు తీసుకువస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం పూర్తి కట్టుబడి ఉందని, తనకు రెండేళ్ల సమయం ఇస్తే అన్ని సమస్యలను సామరస్యపూర్వకంగా పరిష్కరిస్తానని భరోసా ఇచ్చారు. వికారాబాద్ జిల్లా కొడంగల్ ప్రభుత్వ జూనియర్

మిగతా 2లో..

## ఈనెల 7 నుంచి అసెంబ్లీ సమావేశాలు

అధికారులకు కీలక సూచనలు చేసిన స్పీకర్, ఛైర్మన్

హైదరాబాద్,సెప్టెంబర్5(ప్రజాజ్యోతి): సోమవారం నుంచి తెలంగాణ అసెంబ్లీ, శాసనమండలి వర్షాకాల సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో సభ లోపల, బయట ప్రశాంత వాతావరణం ఉండేలా చర్యలు

మిగతా 12లో..

## భారీగా పెరగనున్న ఆటో చార్జీలు!

**బేసిక్ చార్జీగా 30 రూపాయలు నిర్ణయం**

**ప్రభుత్వం ఆమోదమే తరువాయి..**



హైదరాబాద్,సెప్టెంబర్5(ప్రజాజ్యోతి): రవాణాశాఖ కమిషనర్ డాక్టర్ కె. ఇలంబర్తి ఈ ప్రతిపాదనలను రాష్ట్ర ప్రభుత్వ పరిశీలనకు పంపించారు. ఈ సిఫార్సులకు ప్రభుత్వం లాంఛనంగా ఆమోదం తెలిపిన వెంటనే కొత్త చార్జీల అమలుపై అధికారిక ఉత్తర్వులు వెలువడనున్నాయి. అధికారుల కమిటీ సమర్పించిన నివేదిక ప్రకారం, ఆటోలకు కొత్త బేసిక్ చార్జీగా తొలి 1.6 కిలోమీటర్ల దూరానికి రూ.30 నిర్ణయించాలని సూచించారు. ఆ తర్వాతి ప్రతి కిలోమీటరు ప్రయాణానికి రూ.14 వసూలు చేయాలని ప్రతిపాదించారు. ట్రాఫిక్ లేదా ప్రయాణికుల కోసం వేచి ఉండే సమయానికి సంబంధించి నిమిషానికి 75 పైసలు నిరీక్షణ చార్జీగా వసూలు చేయాలని పేర్కొన్నారు. ఇక రాత్రి వేళల్లో (నైట్ చార్జీలు) ప్రయాణించే వారికి సాధారణ చార్జీ కంటే 50 శాతం అదనంగా అమలు చేయాలని కమిటీ ప్రభుత్వానికి సిఫార్సు చేసింది.తెలంగాణ రాష్ట్ర ఆటో, క్యాబ్ జేఏసీ యూనియన్లు తమ 14 ప్రధాన డిమాండ్ల సాధన కోసం గతంలో ఆగస్టు 7న నిరవధిక సమ్మెకు పిలుపునిచ్చాయి. ఆ సమయంలో ప్రభుత్వం, రవాణా శాఖ ఉన్నతాధికారులు యూనియన్ నాయకులతో జరిపిన చర్చలలో 15 రోజుల్లోగా చార్జీల పెంపు

మిగతా 2లో..



## కాంగ్రెస్ పాలనలో భూముల కష్టాలు..

సమస్యలు గాలికొదిలేసి దేనికి ఈ సంబరాలు?

ప్రభుత్వం కుంభకోణాలమయం అయింది

రేవంత్ సర్కార్ తీరుపై హరీశ్ రావు ఫైర్

మంచిర్యాల వేదికగా హరీశ్ తీవ్ర విమర్శలు



హైదరాబాద్,సెప్టెంబర్5(ప్రజాజ్యోతి): మాజీ మంత్రి, బీఆర్ఎస్ నాయకుడు హరీష్ రావు మంచిర్యాల, కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక ప్రజలను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలపై విమర్శలు చేశారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకున్న

మిగతా 12లో..

## దొరకని ఆయుధాల దొంగలు..

రంగంలోకి దిగిన ఎన్ఐఏ

హైదరాబాద్,సెప్టెంబర్5(ప్రజాజ్యోతి): ఘటన జరిగి నాలుగు రోజులు గడుస్తున్నప్పటికీ, ఇంతవరకు నిందితులు ఎవరు, ఆయుధాలను ఎక్కడికి తరలించారనే అంశంపై అధికారులకు ఎలాంటి స్పష్టమైన సమాచారం లభించలేదు. స్థానిక పోలీసులతో పాటు మిలిటరీ ఇంటెలిజెన్స్, ప్రత్యేక విభాగాల అధికారులు రంగంలోకి దిగి అనుమానితుల కోసం ముమ్మర గాలింపు చేపట్టారు. రెజిమెంట్‌లో విధులు నిర్వర్తిస్తున్న జవాన్లతో సహా వందలాది మంది సిబ్బందిని, గతంలో పనిచేసి బదిలీపై వెళ్లిన వారిని సైతం ప్రత్యేక బృందాలు సుదీర్ఘంగా ప్రశ్నించాయి. వారి ఫోన్ కాల్ డేటా, కదలికలను క్షుణ్ణంగా విశ్లేషించినప్పటికీ దర్యాప్తులో ఎలాంటి కీలక పురోగతి కనిపించలేదు. ఈ అంశం జాతీయ భద్రతతో ముడిపడి ఉండటం, స్థానిక పోలీసుల ప్రాథమిక విచారణలో ఎలాంటి ఆధారాలు చిక్కకపోవడంతో కేంద్ర హోం శాఖ ఆదేశాల మేరకు కేసును జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్.ఐ.ఎ.)కు అప్పగించారు. ప్రస్తుతం ఎన్.ఐ.ఎ. అధికారులు కూడా రంగంలోకి దిగి లోతైన దర్యాప్తును వేగవంతం చేశారు. దర్యాప్తు కొనసాగుతున్న కొద్దీ భద్రతా లోపాలు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయి. అత్యంత పకడ్బందీ నిఘా, నియంత్రణ ఉండే 'కోట' (ఆయుధాల నిల్వ కేంద్రం) ప్రాంతంలో ఏర్పాటు చేసిన

మిగతా 2లో..

## గందరగోళంగా నోటీసుల ప్రక్రియ

**అయోమయంగా ఎస్ఐఆర్ ప్రక్రియ**

**క్షేత్రస్థాయి:ఓ సిబ్బంది నిర్లక్ష్యం**



హైదరాబాద్,సెప్టెంబర్5(ప్రజాజ్యోతి): ఓటర్ల జాబితా సమగ్ర సవరణ ప్రక్రియ గందరగోళంగా సాగుతోంది. ఎన్యూమరేషన్ దశలో చుక్కలు చూపించగా, ఇప్పుడు నోటీసుల ప్రక్రియ కూడా అదేవిధంగా జరుగుతోంది. క్షేత్రస్థాయి సిబ్బంది నిర్లక్ష్యం, అవగాహన లోపం అడుగడుగునా కనిపిస్తోంది. అభ్యంతరాలు, క్లెయిమ్‌లు భారీగా వస్తుండగా నోటీసులు, హియరింగ్ మందకొడిగా సాగుతోంది. కేంద్ర ఎన్నికల కమిషన్ నిర్ణయించిన డాక్యుమెంట్లకు భిన్నంగా బీఎల్వోలు మరికొన్ని కూడా తీసుకొని అప్‌లోడ్ చేస్తున్నారు. ఓటర్లకు అవగాహన కల్పించడంతో పాటు దరఖాస్తుల స్వీకరణ కోసం ఇవాళ, రేపు ప్రత్యేక శిబిరాలు నిర్వహించనున్నారు. రాష్ట్రంలో ఎస్ఐఆర్ ప్రక్రియ అయోమయంగా జరుగుతోంది. ఓటు ఉంటుందా? పోతుందా? అనే ఆందోళనలు కలిగించేలా కొనసాగుతోంది. ఎస్ఐఆర్‌లో

మిగతా 2లో..

# సంపాదకీయం

## విద్యా రంగానికే జీవితం అంకితం

సర్వేపల్లి రాధాకృష్ణ (1888 సెప్టెంబరు 5 - 1975 ఏప్రిల్ 17) 1962 నుండి 1967 వరకు భారతదేశానికి రెండవ రాష్ట్రపతిగా పనిచేసిన భారతీయ రాజకీయవేత్త, తత్వవేత్త, రాజనీతిజ్ఞుడు. గతంలో 1952 నుండి 1962 వరకు భారతదేశానికి మొదటి ఉపరాష్ట్రపతిగా పనిచేశాడు. 1949 నుండి 1952 వరకు సోవియట్ యూనియన్‌లో భారతదేశానికి రెండవ రాయబారిగా ఉన్నాడు. 1939 నుండి 1948 వరకు బెనారస్ హిందూ విశ్వవిద్యాలయానికి నాల్గవ వైస్-ఛాన్సలర్‌గా, 1931 నుండి 1936 వరకు ఆంధ్ర విశ్వవిద్యాలయానికి రెండవ వైస్-ఛాన్సలర్‌గా కూడా ఉన్నాడు. రాధాకృష్ణన్ తులనాత్మక మతం, తత్వశాస్త్రం యొక్క 20వ శతాబ్దపు అత్యంత ప్రభావవంతమైన, విశిష్టమైన పండితులలో ఒకరిగా పరిగణించబడ్డాడు.ళి1రి ళి2రి ఆయన కలకత్తా విశ్వవిద్యాలయంలో కింగ్ జార్జ్ వి చైర్ ఆఫ్ మెంటల్ అండ్ మోరల్ సైన్స్‌లో 1921 నుండి 1932 వరకు, ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయంలో స్పాల్డింగ్ చైర్ ఆఫ్ ఈస్టర్న్ రెలిజియన్ అండ్ ఎథిక్స్ కు 1936 నుండి 1952 వరకు తన సేవలనందించాడు.ళి3రి భారతీయ తాత్వికచింతనలో పాశ్చాత్య తత్వాన్ని ప్రవేశ పెట్టారని ప్రతీతి. రెండు పర్యాయాలు ఉపరాష్ట్రపతి పదవి చేపట్టి, తరువాత రాష్ట్రపతిగా ఒక పర్యాయం పదవిని చేపట్టి, భారతదేశపు అత్యంత క్లిష్టకాలంలో (చైనా, పాకిస్తాన్లతో యుద్ధ సమయం) ప్రధానులకు మార్గనిర్దేశం చేశాడు. డాక్టర్ రాధాకృష్ణన్ కేవలం ఒక రాష్ట్రపతి మాత్రమే కాదు. తన జీవితంలో ఎక్కువ భాగాన్ని విద్యా రంగానికే అంకితం చేసిన నిబద్ధత కలిగిన ఉపాధ్యాయుడు, ప్రఖ్యాత తత్వవేత్త. ఆయన అనేక విద్యాసంస్థల్లో తత్వశాస్త్ర బోధకుడిగా పనిచేశారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం, బెనారస్ హిందూ విశ్వవిద్యాలయాలకు వైస్-ఛాన్సలర్‌గా విశిష్ట సేవలందించారు. ఆ తర్వాత స్వతంత్ర భారత దేశపు మొట్టమొదటి ఉపరాష్ట్రపతిగా, అనంతరం రెండవ రాష్ట్రపతిగా బాధ్యతలు నిర్వర్తించారు. విద్య గురించి ఆయన వ్యక్తపరిచిన ఆలోచనలు నేటికీ ఎంతో ప్రాసంగికమైనవి. గతంలో ఒక ఉపాధ్యాయ దినోత్సవ ప్రసంగంలో మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ డాక్టర్ రాధాకృష్ణన్ సూక్తిని గుర్తుచేసుకుంటూ.. "విద్య యొక్క అంతిమ లక్ష్యం కేవలం సమాచారాన్ని సేకరించడం మాత్రమే కాదు... మనలను బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దే మానసిక పరిపక్వతను, హేతుబద్ధమైన ఆలోచనా దృక్పథాన్ని, ప్రజాస్వామ్య స్ఫూర్తిని పెంపొందించడమే." అని పర్కొన్నారు. ఈ ఉన్నతమైన ఆలోచనే రాధాకృష్ణన్‌ను ఈ దినోత్సవానికి నిరంతర ప్రేరణగా నిలబెట్టింది. ఆయన దృష్టిలో విద్య అంటే కేవలం పాఠ్యపుస్తకాలు, పరీక్షలు లేదా సాంకేతిక నైపుణ్యాలకే పరిమితం కాదుజ.. విద్యార్థుల్లో స్వతంత్ర ఆలోచనా శక్తి, తార్కిక దృష్టి, బాధ్యతాయుత పౌర భావాలను పెంపొందించడమే నిజమైన విద్య. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన వెంటనే, 1948లో కేంద్ర ప్రభుత్వం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ అధ్యక్షతన ప్రతిష్టాత్మక విశ్వవిద్యాలయ విద్యా కమిషన్ (యూనివర్సిటీ ఎడ్యుకేషన్ కమిషన్)ను ఏర్పాటు చేసింది. ఈ కమిషన్ దేశంలోని విశ్వవిద్యాలయ విద్య తీరుతెన్నులను కూలంకషంగా పరిశీలించి, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా కీలక మార్పులను సూచించింది. స్వతంత్ర భారతంలో ఉన్నత విద్యా వ్యవస్థ అభివృద్ధికి ఈ నివేదిక ఒక బలమైన పునాదిగా నిలిచింది.విశ్వవిద్యాలయ విద్య నిర్మాణం, బోధనా ప్రమాణాలు, పరిశోధనలు మరియు విద్యా నిర్వహణ వంటి రంగాలపై ఈ కమిషన్ సిఫార్సులు తీవ్ర ప్రభావాన్ని చూపాయి. తర్వాతి కాలంలో వచ్చిన కొఠారి కమిషన్ నివేదికతో పాటు, రాధాకృష్ణన్ కమిషన్ ఇచ్చిన 1948-49 నాటి నివేదిక దేశ విద్యా విధానాల రూపకల్పనకు మూలస్తంభంగా నిలిచిందని ప్రభుత్వ పత్రాలు స్పష్టం చేస్తున్నాయి. ప్రస్తుత విద్యాసంస్థలకు ఇచ్చే "డీమ్డ్ విశ్వవిద్యాలయాల" హోదా అనే భావన కూడా రాధాకృష్ణన్ కమిషన్ సిఫార్సుల నుంచే ఉద్భవించింది. ఉపాధ్యాయ దినోత్సవం 2026 సందర్భంగా దేశ రాజధాని న్యూఢిల్లీలో జాతీయ ఉపాధ్యాయ అవార్డుల ప్రదానోత్సవం జరగనుంది. పాఠశాల విద్యా రంగానికి విశేష సేవలందించిన 48 మంది ఉపాధ్యాయులకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సెప్టెంబర్ 5న ఈ ప్రతిష్టాత్మక పురస్కారాలను అందజేయనున్నారు. ఈ పురస్కార గ్రహీతలను జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలలో మూడు దశల పారదర్శక ప్రక్రియ ద్వారా ఎంపిక చేశారు. వీరు దేశంలోని 27 రాష్ట్రాలు, 7 కేంద్రపాలిత ప్రాంతాలు, ఆరు కేంద్ర ప్రభుత్వ సంస్థల పరిధికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. పాఠశాల విద్య నాణ్యతను పెంచి, తమ బోధన ద్వారా విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దిన ఉపాధ్యాయులను గుర్తించి సత్కరించేందుకు భారత ప్రభుత్వం 1958లో జాతీయ ఉపాధ్యాయ అవార్డులను ప్రారంభించింది. భారతదేశంలో జరుపుకునే ఉపాధ్యాయ దినోత్సవానికి, ప్రపంచవ్యాప్తంగా నిర్వహించే అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవానికి మధ్య తేడా ఉంది. ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఏటా అక్టోబర్ 5న నిర్వహిస్తారు. యునెస్కో ( వివరాల ప్రకారం, 1994 నుండి ఈ దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు. ఉపాధ్యాయుల స్థితిగతులకు సంబంధించి 1966లో ఐక్యరాజ్యసమితికి చెందిన ఐఎల్ఓ , యునెస్కో చేసిన చారిత్రక సిఫార్సులను ఆమోదించిన జ్ఞాపకార్థం దీనిని నిర్వహిస్తున్నారు. ఈ సిఫార్సుల ద్వారా ఉపాధ్యాయుల హక్కులు, బాధ్యతలు, శిక్షణ, నియామకం మరియు పని పరిస్థితులకు సంబంధించిన అంతర్జాతీయ ప్రమాణాలు ఏర్పడ్డాయి. విద్యార్థులు తమ ఉపాధ్యాయుల కోసం సాంస్కృతిక ప్రదర్శనలు, ఆటల పోటీలు ఏర్పాటు చేసి కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. అనేక పాఠశాలల్లో సీనియర్ విద్యార్థులే స్వయంగా ఉపాధ్యాయుల పాత్రను పోషించి జూనియర్ తరగతులకు బోధిస్తుండగా, ఉపాధ్యాయులు తమ రోజువారీ తరగతి గది బాధ్యతల నుండి కాసేపు విశ్రాంతి తీసుకుని ఈ సంబరాల్లో పాలుపంచుకుంటున్నారు. ఈ ప్రత్యేక తేదీ భారత దేశపు గొప్ప పండితుడు, తత్వవేత్త, రెండవ రాష్ట్రపతి అయిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్‌తో ముడిపడి ఉంది. ఆయన 1888 సెప్టెంబర్ 5న జన్మించారు. ఆయన పుట్టినరోజును ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకునే సంప్రదాయం 1962లో ప్రారంభమైంది. రాధాకృష్ణన్ భారత రాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత, ఆయన విద్యార్థులు, అభిమానులు ఆయన జన్మదినాన్ని ఘనంగా నిర్వహించాలని కోరారు. అయితే, ఆయన తన పుట్టినరోజును ప్రత్యేకంగా జరుపుకోవడానికి బదులుగా, బోధనా వృత్తిని మరియు ఉపాధ్యాయ సమాజాన్ని గౌరవించడానికి ఈ రోజును 'ఉపాధ్యాయ దినోత్సవం'గా పాటించాలని సూచించారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ 1888 సెప్టెంబరు 5 న మద్రాసుకు ఈశాన్యంగా 64 కి.మీల దూరంలో ఉన్న తిరుత్తణిలో తమిళనాడుకు వలస వెళ్లిన తెలుగుదంపతులు సర్వేపల్లి వీరాస్వామి, సీతమ్మ దంపతులకు జన్మించాడు.ళి4రిళి5రి అతను తన ముగ్గురు తోబుట్టువులలో రెండవవాడు.ళి6రి వారి కుటుంబం ఆంధ్రప్రదేశ్ లోని నెల్లూరు జిల్లా సర్వేపల్లి గ్రామానికి చెందినది. ఆయన బాల్య జీవితం తిరుత్తణి, తిరుపతిలో గడిచింది. అతని తండ్రి స్థానిక భూస్వామి సేవలో సబార్డినేట్ రెవెన్యూ అధికారి. అతని ప్రాథమిక విద్య తిరుత్తణిలోని కె.వి. హైస్కూల్‌లో సాగింది. 1896లో ఆయన తిరుపతిలోని హెర్మన్స్‌బర్గ్ ఎవాంజెలికల్ లూథరన్ మిషన్ పాఠశాలకు తరువాత వాలాజాపేటలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు మారాడు.ళి7రి బాల్యం నుండి అసాధారణమైన తెలివితేటలు కలవాడాయాన.

# సీట్లు పెరిగితే 117 గెలుస్తాం

మొదటిపేజీ తరువాయి..

నిలదీశారు. బీఆర్ఎస్ అనే మొక్కను తెలంగాణలో మొలకెత్తనివ్వమని, సిరిసిల్ల, సిద్దిపేటలోనూ వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుస్తోందని ఆశాభావం వ్యక్తం చేశారు. 'ఈ నెలఖరుకు వస్తా, సిరిసిల్లపై కాంగ్రెస్ జెండా ఎగరవేస్తా, వచ్చే నెలలో సిద్దిపేటకు వస్తా, కాస్కోండి కల్వకుంట్ల కుటుంబమా?, సీట్లు పెరిగితే 117 సీట్లు గెలుస్తాం, ఇప్పుడున్న సీట్లే ఉంటే 90 సీట్లు గెలుస్తాం' అని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రజాపాలన పోవాలి పాపాల భైరవుడు రావాలి అని వాళ్లు కోరుకుంటున్నారని, తమ ప్రభుత్వం వచ్చిన ఏడాదిలో 70 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని తెలిపారు. మీ జిల్లాకు ఒకేసారి మూడు ఎమ్మెల్సీ పదవులను ఇచ్చామని, కేసీఆర్ సీఎం అయితే వాళ్ల కుటుంబసభ్యులకు పదవులు ఇచ్చారని, తమ ప్రభుత్వంలో ఉద్యమకారుల పిల్లలకు పదవులు ఇచ్చామని గుర్తు చేశారు. అందరిలాగానే బీఆర్ఎస్ కార్యకర్తలకూ రేషన్‌కార్డులు, సన్నబియ్యం ఇస్తున్నామని గుర్తు చేశారు. బీఆర్ఎస్ కార్యకర్తల ఇళ్లలో ఉచిత కరెంట్ వస్తోందంటే మా ప్రభుత్వం కృషి కాదా అని సీఎం ప్రశ్నించారు. మేం ఇచ్చిన రైతుభరోసా నిధులను ఎవరైనా బీఆర్ఎస్ కార్యకర్తలు వద్దన్నారా అని అడిగారు. సంపాదన పోయిందని బావ, బామ్మర్ది ఏడుస్తున్నారని ఎద్దేవా చేశారు. నాకు చదువు లేదని బీఆర్ఎస్ నేతలు అంటున్నారు. చదువు లేకపోయినా నాకు సంస్కారం ఉంది. నాకు సంస్కారం ఉంది కాబట్టే మీరు రోడ్లపై తిరుగుతున్నారు. నాకు సంస్కారం ఉంది కాబట్టే కొండా సురేఖ, సీతక్కతో రాఖీ కట్టించుకున్నా. ఎక్కడ ఆస్తి ఇవ్వాల్సి వస్తుందోనని మీరు చెల్లిని బయటకు గెంటేశారు. చెల్లిని బయటకు గెంటేసిన వ్యక్తి ఆడబిడ్డల గురించి ఆలోచిస్తారా?. నాలుగు ఇంగ్లీష్ ముక్కలు వస్తే సరిపోదు. ఆడబిడ్డను చూసుకోవాలి. నీ సంస్కారం ఏంటో నా సంస్కారం ఏంటో అసెంబ్లీకి రా చూసుకుందాం. నేను మంచిగా ఉంటే మీరు ఏదో అనుకుంటున్నారు. బందిపోట్లలా తెలంగాణను దోచుకున్నారు. వచ్చే ఎన్నికల్లోనూ కాంగ్రెస్ ప్రభుత్వమే వస్తుందన్న రేవంత్ రెడ్డి నకిరేకల్ గడ్డా కాంగ్రెస్ అడ్డా అని వేముల వీరేశం నిరూపించారని తెలిపారు. నకిరేకల్ నియోజకవర్గ అభివృద్ధికి అండగా ఉండాలని వీరేశం కోరారని అన్నారు. గత ప్రభుత్వం అమలుచేసిన ఏ పథకాన్ని అయినా రద్దు చేశామా అని అడిగారు. మీరు ఇచ్చిన పథకాలను మరింత మెరుగ్గా ఇస్తున్నామని, బీఆర్ఎస్ ప్రభుత్వం వల్ల రైతులు అనేక రకాలుగా మోసపోయారని, చివరి విడత రైతుభరోసా నిధులు వేయకుండానే గద్దె దిగిపోయారని పేర్కొన్నారు. మీరు ఎగవేసిన రైతుభరోసా రూ.36 వేల కోట్లను రైతుల ఖాతాల్లో వేశామని, రాష్ట్రాన్ని అన్ని రకాలుగా ముంచి గద్దె దిగిపోయారని, వడ్ల కొనుగోలు, రైతుభరోసా, వడ్లకు బోనస్, ఉచిత కరెంట్ ఇస్తున్నామని వెల్లడించారు. మీకు ధైర్యం ఉంటే అసెంబ్లీకి రండి. అన్నీ చర్చిద్దాం. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కోసం రూ.11 వేల కోట్లు ఇచ్చాం. ఇవాళ కోటి మంది మహిళలు బస్సుల్లో ప్రయాణం చేస్తున్నారు. మహిళలకు ఉచిత బస్సు ఇవ్వడం చూసి కొందరు తట్టుకోలేకపోతున్నారు. మహిళలకు ఉచిత బస్సు రద్దు చేయాలంటూ ఆటో డ్రైవర్లను రెచ్చగొడుతున్నారు. సమస్యలు ఏంటో చెప్పాలని ఆటో డ్రైవర్లతో మాట్లాడుతున్నారు. వీలైన ప్రతిచోటా మహిళలను ప్రోత్సహిస్తున్నాం. కేసీఆర్ ఎప్పుడైనా మహిళల బాగు గురించి ఆలోచించారా?. మహిళలకు పెట్రోల్ బంకులు, సోలార్ నిర్వహణ అప్పగించాం. నిరుద్యోగ యువత ఉసురు పోసుకుని ఇవాళ ఫామ్‌హౌస్‌కే పరిమితం అయ్యారు. పిల్లి శాపాలకు ఉట్లు తెగవని కేసీఆర్ గుర్తుపెట్టుకోవాలి. నల్గొండ జిల్లా నకిరేకల్‌లో రూ.32 కోట్లతో నిర్మించిన 100 పడకల ఆస్పత్రిని ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి ఆస్పత్రి మొత్తం తిరిగి పరిశీలించారు. ఆస్పత్రిలో అందించబోయే సేవలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. నకిరేకల్‌లో పలు అభివృద్ధి పనులకు సీఎం శ్రీకారం చుట్టారు. రూ.345 కోట్లతో 12 రకాల అభివృద్ధి పనులకు సీఎం శ్రీకారం చుట్టారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్, సమీకృత మండల కార్యాలయాల సముదాయ నిర్మాణాలకు సీఎం శంకుస్థాపన చేశారు.

## రెండేళ్లలో టీచర్ల సమస్యలన్నీ పరిష్కరిస్తా

మొదటిపేజీ తరువాయి..

కళాశాల ప్రాంగణంలో ఘనంగా నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో ముఖ్యమంత్రి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.

తల్లిదండ్రులతో సమానంగా సమాజంలో పిల్లల బంగారు భవిష్యత్తుకు బలమైన పునాది వేసేది ఉపాధ్యాయులేనని సీఎం రేవంత్‌రెడ్డి కొనియాడారు. గత పాలకుల హయాంలో ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో పడివున్న ఉపాధ్యాయుల పదోన్నతుల ప్రక్రియను తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే చిత్తశుద్ధితో పూర్తి చేసిందని గుర్తుచేశారు. టీచర్ల బదిలీల విషయంలోనూ ఎక్కడా ఎలాంటి లోపాలు, అభ్యంతరాలకు తావులేకుండా అత్యంత జాగ్రత్తగా వ్యవహరిస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్రంలో విద్యా వ్యవస్థను బలోపేతం చేసేందుకు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నామని సీఎం తెలిపారు. "రాష్ట్రంలో కొత్తగా 88 మంది విద్యార్థులు ప్రభుత్వ బడుల్లో చేరారు. నేను కూడా ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకుని ఈ స్థాయికి చేరుకున్నాను. అందుకే ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి నా బాధ్యత. సాంకేతిక విద్యను పేద విద్యార్థులకు మరింత చేరువ చేసేందుకు ప్రభుత్వం అన్నివిధాలుగా సహకారం అందిస్తుంది. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన విద్యాశాఖ కమిషన్ ద్వారా దశాబ్దాలుగా పేరుకుపోయిన ఎన్నో సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నాం. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఉద్యోగులు, ఉపాధ్యాయులకు సంబంధించిన పీఆర్సీ సమస్యను కూడా పరిష్కరించాం" అని ముఖ్యమంత్రి వివరించారు. ఉపాధ్యాయుల పట్ల ప్రభుత్వానికి ఎంతో గౌరవం ఉందని చెబుతూ సీఎం కీలక వ్యాఖ్యలు చేశారు. "ఇటీవల హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద ఉపాధ్యాయులు ధర్నా నిర్వహించడం నన్ను ఎంతో బాధించింది. సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నప్పుడు రోడ్డెక్కడం తగదు. చర్చల ద్వారానే పరిష్కారం దొరుకుతుంది" అని ఆయన పేర్కొన్నారు.



అంతకుముందు కొడంగల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఫొటో ఎగ్జిబిషన్‌ను ముఖ్యమంత్రి సందర్శించారు. గత జ్ఞాపకాలు, విద్యా ప్రగతిని ప్రతిబింబించే చిత్రాలను ఆసక్తిగా పరిశీలించారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులతో ఆత్మీయంగా ముచ్చటించి, వారితో కలిసి గ్రూప్ ఫొటో దిగారు. ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలుపుతూ బోధనారంగంలో మరింత అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. పాలిటెక్నిక్ విద్యా విధానంలో ఎలాంటి మార్పులు చేయట్లేదని ఈ సందర్భంగా సీఎం పేర్కొన్నారు. పాలిటెక్నిక్ విషయంలో జరుగుతున్న అవాస్తవ ప్రచారాన్ని నమ్మొద్దని సూచించారు. ఉపాధ్యాయులను అడ్డుపెట్టుకుని ప్రభుత్వాన్ని బ్లాక్ మెయిల్ చేయాలని చూస్తున్నారన్న రేవంత్ రెడ్డి, అలాంటి వారి ట్రాప్‌లో పడొద్దని కోరారు. ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం తలుపులు ఎప్పుడూ తెరిచే ఉంటాయన్నారు. ప్రభుత్వ విద్యను బలోపేతం చేసేందుకు మనమంతా పునరంకితమవుదామని పిలుపునిచ్చిన ముఖ్యమంత్రి, ఉపాధ్యాయుల బాధ్యత తాను చూసుకుంటానని, విద్యార్థుల బాధ్యత టీచర్లు చూసుకోవాలని సూచించారు.అంతకుముందు కొడంగల్ నివాసంలో కార్యకర్తలు, స్థానిక నాయకులతో సీఎం రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. కేంద్ర ప్రభుత్వం సర్ పేరుతో ఓట్లను తొలగించే కుట్ర చేస్తోందని రేవంత్ రెడ్డి ఆరోపించారు. బీజేపీయేతర ప్రభుత్వాలు ఉన్న రాష్ట్రాలను లక్ష్యంగా చేసుకున్నారని అన్నారు. తెలంగాణలో ఓట్లను తొలగించి దొంగ దెబ్బ తీయాలనుకుంటే కాంగ్రెస్ కార్యకర్తలు ఊరుకోరని హెచ్చరించారు. కాంగ్రెస్ అనుకూల ఓట్లను తొలగించాలని చూస్తున్నారన్న ముఖ్యమంత్రి, ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ ఓట్లను బీజేపీ టార్గెట్ చేసిందన్నారు. గతంలో ఎన్నికల్లో ఓడించేందుకు ఈడీ, సీబీఐ ఉపయోగించేవారన్నారు. కాంగ్రెస్‌ను ఓడించే కుట్రకు బీఆర్ఎస్ కూడా బీజేపీకి మద్దతు ఇస్తోందన్న రేవంత్ రెడ్డి, అందరూ అప్రమత్తంగా ఉండి వారి కుట్రలను తిప్పికొట్టాలని స్పష్టం చేశారు.

## గందరగోళంగా నోటీసుల ప్రక్రియ

మొదటిపేజీ తరువాయి..

భాగంగా జులై 25 నుంచి ఆగస్టు 10 వరకు జరిగిన ఎన్యూమరేషన్ ప్రక్రియ గందరగోళంగానే జరిగింది. ఎన్యూమరేషన్ ఫారాలు ఇంటింటికీ ఇవ్వాలని ఈసీ చెప్పినప్పటికీ పలు ప్రాంతాల్లో తీవ్ర నిర్లక్ష్యం కనిపించింది. ఇళ్ల వద్దకు వెళ్లకుండా ఓటరు ఆ అడ్రస్ నుంచి షిఫ్ట్ అయ్యారని నమోదు చేశారన్న ఆరోపణలు ఉన్నాయి. ఎన్యూమరేషన్ దశలోనే 73.39 లక్షల ఓట్లు పోయాయి. అందులో సుమారు 62 శాతం అంటే 45 లక్షలకు పైగా ఓటర్లను షిఫ్ట్ కేటగిరీలోనే చేర్చారు. ప్రస్తుతం అభ్యంతరాలు, క్లెయిమ్‌లు, నోటీసుల దశ కొనసాగుతోంది. ఇప్పటికే సుమారు 9.5 లక్షల మంది అభ్యంతరాలు, క్లెయిమ్‌లు నమోదు చేశారు. దాదాపు 4 లక్షల మంది కొత్తగా ఓటు కోసం నమోదు చేసుకున్న వారు కాగా, మరో నాలుగున్నర లక్షలకు పైగా అడ్రస్, ఇతర వివరాలు మార్పు చేయాలని కోరారు. అభ్యంతరాలు, క్లెయిమ్‌లు సమర్పించేందుకు ఈ నెల 15 వరకే గడువు ఉంది. గడువును పొడిగించాలని సీఎంతో పాటు వివిధ పార్టీల నేతలు రాష్ట్ర ఈసీని కోరుతున్నారు.ఎన్యూమరేషన్ తరహాలోనే నోటీసుల ప్రక్రియ కూడా గందరగోళంగా జరుగుతోంది. గతంలో 2002లో జరిగిన ఎస్ఐఆర్ వివరాలు ప్రస్తావించని వారితో పాటు పేరు, తండ్రి పేరు, వయసు తదితర వివరాల్లో తేడా ఉన్న 92.87 లక్షల మందికి నోటీసులు జనరేట్ అయ్యాయి. ముసాయిదా జాబితాలో పేరు ఉన్నప్పటికీ నోటీసులకు వివరణ ఇచ్చి, ఆధారాలు సమర్పిస్తేనే తుది జాబితాలో ఓటు ఉంటుంది. అయితే నోటీసుల జారీ, హియరింగ్ ప్రక్రియ నత్తనడకన సాగుతోంది. షెడ్యూల్ ప్రకారం ఆగస్టు 17 నుంచే నోటీసులు ఇవ్వాలి. కానీ పలు జిల్లాల్లో నోటీసులు జనరేట్ చేయడానికే వారం రోజులకు పైగా సమయం పట్టింది.ఇప్పటికీ సుమారు 35 లక్షల మందికి నోటీసులు ఇవ్వగా, దాదాపు 2 లక్షల ఓటర్లకు మాత్రమే హియరింగ్ పూర్తయింది. ఓటర్లకు వ్యక్తిగతంగా నోటీసులు ఇవ్వాలని సీఈవో కార్యాలయం స్పష్టంగా ఆదేశించినా, క్షేత్రస్థాయిలో పరిస్థితి భిన్నంగా ఉంది. ముఖ్యంగా హైదరాబాద్‌తో పాటు ఇతర నగరాలు, పట్టణాల్లో బీఎల్‌వోలు ఇళ్లకు వెళ్లకుండా ఓటర్లకు ఫోన్‌లు చేసి నోటీసులు తీసుకెళ్లాలని చెబుతున్నారు. విచారణ ప్రక్రియ కూడా గందరగోళంగానే జరుగుతోంది. చాలా ప్రాంతాల్లో బీఎల్వోలే హియరింగ్ ప్రక్రియ నిర్వహిస్తున్నారు. ఓటు అర్హతను ధ్రువీకరించేందుకు 12 డాక్యుమెంట్లను ఈసీ నిర్ణయించింది. అయితే వాటిలో లేని రేషన్ కార్డు, ఆధార్ కార్డు, పాన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, బ్యాంక్ పాస్‌బుక్ వంటివి కూడా తీసుకుంటున్నారు. బీఎల్వోలు అప్‌లోడ్ చేస్తున్నప్పటికీ చివరకు ఈసీ ఆమోదిస్తుందా? లేదా? అనే అయోమయం నెలకొంది. వృద్ధులు, రోగులు, కుటుంబ సభ్యులతో పంపించినా సరిపోతుందని సీఈవో కార్యాలయం చెబుతుండగా, కొందరు బీఎల్వోలు అంగీకరించడం లేదు.నోటీసుల్లో పేర్కొన్న సమయానికి హియరింగ్‌కు వెళ్లలేకపోయిన వారు కూడా లక్షల్లో ఉన్నట్లు తెలుస్తోంది. మళ్లీ నోటీసులు ఇస్తారా? లేదా అనే ఆందోళన ఆ ఓటర్లలో నెలకొంది. అసలు తమ పేరు అన్నీ సరిగ్గా ఉన్న సుమారు కోటీ 71 లక్షల ఓట్లలో ఉందా? లేక నోటీసుల జాబితాలో ఉందా? అనేది కూడా ఓటర్లకు అర్థం కావడం లేదు. గతంలో ఎన్యూమరేషన్ ఫారాలు చాలా మందికి అందలేదు. ఓటర్లలో అనుమానాల నివృత్తి కోసం గత నెల 27న రాష్ట్రవ్యాప్తంగా గ్రామ, వార్డు సభలు ఏర్పాటు చేసినప్పటికీ, అవి మొక్కుబడిగా జరిగాయి.బీఎల్వోలు సభల్లో ప్రజలకు ముసాయిదా జాబితా చదివి వినిపించాలని ఈసీ చెప్పినప్పటికీ పలు ప్రాంతాల్లో స్వయంగా చదువుకోవాలని జాబితా ఇవ్వడంతో గ్రామీణ ప్రాంతాల్లో చాలా మంది ఇబ్బందిపడ్డారు. దీంతో పాటు కొత్త ఓటు నమోదు, సవరణ కోసం ఫారాలను అందుబాటులో పెట్టలేదు.

### ప్రజల ఆస్తులకు రక్షణ కల్పించాలి

హైదరాబాద్,సెప్టెంబర్5(ప్రజాజ్యోతి): రూపాయి రూపాయి కూడబెట్టుకుని నిర్మించుకున్న ఇళ్లను రాత్రికి రాత్రి 22ఏ నిషేధిత జాబితాలో చేర్చడం రేవంత్ రెడ్డి ప్రభుత్వ దారుణ నిర్ణయమని మెదక్ ఎంపీ రఘునందన్ రావు మండిపడ్డారు.

## భారీగా పెరగనున్నఆటో చార్జీలు!

మొదటిపేజీ తరువాయి..

ప్రతిపాదనలు సిద్ధం చేస్తామని హామీ ఇవ్వడంతో వారు సమ్మెను తాత్కాలికంగా విరమించుకున్నారు. ఈ క్రమంలో డీటీసీ సురేశ్ రెడ్డి, ఎంవీఐ శ్రీనివాస్ తదితర అధికారుల బృందం క్షేత్రస్థాయి పరిస్థితులను, దేశంలోని ఇతర ప్రధాన నగరాలైన ఢిల్లీ, బెంగళూరు (కర్ణాటక), ముంబయి (మహారాష్ట్ర), కేరళలలో అమలవుతున్న చార్జీల విధానాన్ని సమగ్రంగా అధ్యయనం చేసింది. రాష్ట్రంలో గత 12 ఏళ్లుగా ఆటో చార్జీలను సవరించలేదని కమిటీ తన నివేదికలో స్పష్టం చేసింది. ఈ కాలంలో ఇంధన ధరలు భారీగా పెరగడంతో పాటు వాహనాల ఇన్సూరెన్స్, విడిభాగాలు, నిర్వహణ ఖర్చులు తలకుమించిన భారంగా మారాయని కమిటీ గుర్తించింది. ప్రస్తుతం ఒక కొత్త ఆటో కొనుగోలు ధర సుమారు రూ.2.55 లక్షలుగా ఉండగా, అందులో 70 శాతం వరకు బ్యాంకుల నుంచే రుణాలు పొందుతున్నారు. డ్రైవర్ సగటు నెలసరి వేతనం రూ.25,000, ఒక ఆటో రోజుకు సగటున తిరిగే 161.8 కిలోమీటర్ల ప్రయాణం వంటి కీలక ఆర్థిక అంశాలను పరిగణనలోకి తీసుకుని కమిటీ లెక్కలు వేసింది. దీని ప్రకారం ప్రతి రెవెన్యూ-ఎర్నింగ్ కిలోమీటరుకు సగటు నిర్వహణ వ్యయం రూ.13.50గా తేలింది. అందుకే ప్రతి కిలోమీటరుకు రూ.14 చొప్పున నిర్ణయించాలని కమిటీ శాస్త్రీయంగా ప్రభుత్వానికి సూచించింది. రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే ఈ నివేదికను పరిశీలించి మంత్రివర్గ ఆమోదంతో తుది నిర్ణయం తీసుకోనుంది. ప్రభుత్వం ఆమోద ముద్ర వేస్తే రాజధాని హైదరాబాద్ సహా రాష్ట్రవ్యాప్తంగా నూతన మీటర్ చార్జీలు అమల్లోకి వస్తాయి.



## 4 రాష్ట్రాల్లో జనగణన

మొదటిపేజీ తరువాయి..

లెక్కల ప్రక్రియ ప్రారంభం కానుండగా, ఇది వచ్చే ఏడాది అంటే 2027 జనవరి 4 వరకు కొనసాగుతుంది. ఈ జనాభా గణనకు సంబంధించిన వివరాల్ని భారత రిజిస్ట్రార్ జనరల్ (=+× - రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా), సెన్సస్ కమిషనర్ మృత్యుంజయ్ కుమార్ నారాయణ్ తాజాగా విడుదల చేసిన గెజిట్ నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. అయితే ఈ 4 రాష్ట్రాల్లోని ప్రజలు ముందుగానే వారి వివరాల్ని నమోదు చేసుకునేందుకు స్వీయ గణన (సెల్ఫ్ ఎన్యుమరేషన్) సౌకర్యాన్ని కల్పించనున్నట్లు స్పష్టం చేశారు. ఈ ఆప్షన్ జనగణన అధికారిక ప్రక్రియ ప్రారంభమయ్యే ముందు 15 రోజులు అంటే 2026 నవంబర్ 16 నుంచి 30వ తేదీ వరకు అవకాశం ఉంటుందని తెలిపారు.

## విద్యా వ్యవస్థా లేక కార్పొరేట్ దోపిడీ వ్యవస్థా?

మొదటిపేజీ తరువాయి..

విద్యా సంవత్సరం ప్రారంభమై మూడు నెలలు గడుస్తున్నా ప్రైవేట్ స్కూళ్ల ఫీజుల కట్టడికి ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్కూల్ ఫీ రెగ్యులేటరీ కమిషన్‌ను తీసుకొస్తామని గతంలో ఇచ్చిన హామీ ఏమైందని, దానికి సంబంధించిన డ్రాఫ్ట్ బిల్లు రెండేళ్లుగా కేబినెట్ దాటి బయటకు ఎందుకు రావడం లేదని ప్రశ్నించారు. స్వయంగా విద్యాశాఖను తన వద్దే ఉంచుకున్న సీఎం రేవంత్ రెడ్డి... పేద, మధ్యతరగతి తల్లిదండ్రుల జేబులు గుల్లవుతున్నా ఎందుకు మౌనం వహిస్తున్నారని నిలదీశారు. ప్రభుత్వ భూముల్లో నడిచే హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ సైతం ఇష్టారాజ్యంగా ఫీజులు పెంచినా సర్కార్ మౌనంగా ఉండటం కార్పొరేట్ విద్యా వ్యాపారులకు బాసటగా నిలవడమేనని కవిత ఆరోపించారు. 1994 నాటి జీవో ప్రకారం వార్షిక ఫీజుల పెంపు 5 శాతానికి మించకూడదన్న స్పష్టమైన నిబంధన ఉన్నా దానిని పక్కనబెట్టి, విద్యా వ్యవస్థను దెబ్బతీస్తున్నారని మండిపడ్డారు. రాబోయే శాసనసభ సమావేశాల్లోనే తక్షణమే పాఠశాల ఫీజుల నియంత్రణ బిల్లును ప్రవేశపెట్టి ఆమోదింపజేయాలని, లేనిపక్షంలో బాధితులతో కలిసి రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.



## దొరకని ఆయుధాల దొంగలు..

మొదటిపేజీ తరువాయి..

సీసీ కెమెరాలు గత కొంతకాలంగా ప్రతిరోజూ రాత్రి 10:30 గంటల తర్వాత పని చేయడం లేదని తేలింది. తిరిగి ఉదయం 7 గంటల ప్రాంతంలోనే అవి ఆన్ అవుతున్నట్లు గుర్తించారు. ఈ పరిణామంపై అధికారుల నుంచి ఎలాంటి రాతపూర్వక ఉత్తర్వులు లేకపోవడం గమనార్హం. వాస్తవానికి చీకటి పడే రాత్రి వేళల్లోనే సీసీ కెమెరాల నిఘా ఎంతో అవసరం కాగా, అదే సమయంలో అవి నిలిచిపోవడం పలు తీవ్ర అనుమానాలకు తావిస్తోంది. ఇది లోపలి వ్యక్తుల పథకం ప్రకారమే జరిగిందా అనే కోణంలో అధికారులు ఆరా తీస్తున్నారు. మరోవైపు ఆయుధాగారం నిర్వహణ తీరుపై కూడా ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఘటన జరగడానికి సుమారు 15 రోజుల ముందు నుంచే ఆయుధాలు, మందుగుండు సామాగ్రి రిజిస్టర్లలో నమోదవుతున్న లెక్కల్లో భారీ వ్యత్యాసాలు ఉన్నట్లు అంతర్గత పరిశీలనలో తేలింది. రోజువారీ సమాచారాన్ని సరిగ్గా నమోదు చేయకపోవడానికి, సీసీ కెమెరాలను ఆపివేయడానికి మధ్య ఏదైనా సంబంధం ఉందా అన్న దిశగా అధికారులు సాంకేతిక ఆధారాలను సేకరిస్తున్నారు. ప్రస్తుతం భద్రతా వర్గాలను అత్యంత కలవరపెడుతున్న ప్రధాన ప్రశ్న.. చోరీకి గురైన అధునాతన ఆయుధాలు ఎక్కడికి చేరాయన్నదే. కమాండోలు, సైన్యం ఉపయోగించే అత్యంత శక్తిమంతమైన ఆయుధాలు సంఘ విద్రోహ శక్తులు, గ్యాంగ్‌స్టర్లు లేదా తీవ్రవాదుల చేతుల్లోకి వెళ్తే తీవ్ర విధ్వంసానికి దారితీసే ముప్పు ఉంటుంది. ఏమాత్రం ఆలస్యం కాకముందే వాటిని స్వాధీనం చేసుకోవాలని భద్రతా విభాగాలు భావిస్తున్నాయి.

సీఎస్ఐఆర్ - జాతీయ భూభౌతిక పరిశోధనా సంస్థ

ప్రకటన సంఖ్య 01/2026 - పూర్తి ప్రకటన కోసం QRని స్కాన్ చేయండి

భారత ప్రభుత్వపు సైన్స్ & టెక్నాలజీ మంత్రిత్వ శాఖ పరిధిలోని స్వయంప్రతిపత్తి గల సంస్థ అయిన సిఎస్ఐఆర్ ఆధ్వర్యంలోని ప్రముఖ పరిశోధన మరియు అభివృద్ధి **(R&D)** సంస్థ **CSIR&NGRI** (హైదరాబాద్, తెలంగాణ), 'టెక్నీషియన్ (1) గ్రేడ్-**II** (1)కు సంబంధించిన **21 (ఇరవై ఒకటి)** పోస్టుల భర్తీకి భారతీయ పౌరుల నుండి కేవలం **CSIR&NGRI** వెబ్‌సైట్ ద్వారా మాత్రమే ఆన్‌లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.

**రిజర్వేషన్:** 21 పోస్టులు - (UR-15, EWS-02, SC-03, ST-01) మరియు UR-15 పోస్టులలో, PwBD-OH కోసం 01 పోస్టు, PwBD-HH కోసం 01 పోస్టు & మాజీ సైనికుల కోసం 02 పోస్టులు రిజర్వ్ చేయబడ్డాయి.

**టెక్నీషియన్ పోస్టు ట్రేడ్‌లు:** ఫిట్టర్; ప్లంబర్; ఎలక్ట్రీషియన్; కంప్యూటర్/ఐటి అసిస్టెంట్ (కంప్యూటర్ ఆపరేటర్ & ప్రోగ్రామింగ్ అసిస్టెంట్ లేదా కంప్యూటర్ హార్డ్‌వేర్ & నెట్‌వర్క్ మెయింటెనెన్స్); డిజిటల్ ఫోటోగ్రాఫర్; కెమికల్ ప్లాంట్ ల్యాబొరేటరీ అసిస్టెంట్; మెడియల్ ల్యాబొరేటరీ టెక్నీషియన్; ఫిజియోథెరపీ టెక్నీషియన్; క్యాటరింగ్ & హాస్పిటాలిటీ అసిస్టెంట్.

ప్రారంభం: 05.09.2026 (శనివారం) 10:00 AM | చివర: 04.10.2026 (ఆదివారం) 06:00 PM

వివరణాత్మక ప్రకటన www.ngri.res.in వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంది.

CBC36225/11/0002/2627

సం/-
ఉన్నత పరిపాలనా నియంత్రణాధికారి

## కోట-కే గ్రామంలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం



**సోనాల, సెప్టెంబర్ 05 (ప్రజా జ్యోతి) :** బోథ్ సిఐ డి గురుస్వామి ఎస్సై వి పురుషోత్తం ఆధ్వర్యంలో సోనాల మండలంలోని కోట-కే గ్రామంలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా గ్రామంలో ఉదయం 5 గంటల నుంచి వంద మంది పోలీసుల విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా 47 ద్విచక్ర వాహనాలు, 5 ఆటోలు, ఒక మ్యాక్స్ వాహనాన్ని తనిఖీ చేసి వాహన దారులకు రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కల్పించారు. ఇందులో భాగంగానే దాదాపు 174 ఈ చలాన్ కేసులలో రూ 41,315/- చలాన్లను వాహనదారులు చెల్లించడం జరిగింది అని తెలిపారు. ఐదు నంబర్ ప్లేట్లు లేని వాహనాలను స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించి, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. అదేవిధంగా యువత గంజాయి, ఇతర మాదకద్రవ్యాలు, గుడుంబా వంటి నిషేధిత పదార్థాలకు దూరంగా ఉండాలని, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడవద్దని పోలీసులు సూచించారు. గ్రామంలో ఎలాంటి అనుమానాస్పద లేదా చట్టవిరుద్ధ కార్యకలాపాలు జరిగినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బోథ్ సీఐ డి. గురుస్వామి, బోథ్ ఎస్సై వి. పురుషోత్తం, బజార్హత్నూర్ ఎస్సై రమేష్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉపాధ్యాయులకు సన్మానం



**లక్షెట్టిపేట సెప్టెంబర్ 05 (ప్రజా జ్యోతి) :** మండలంలోని మిట్టపెల్లి ప్రభుత్వ పాఠశాలలో శనివారం జరిగిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి, ఉపాధ్యాయ దినోత్సవం వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా లక్షెట్టిపేట హెల్పింగ్ హాండ్స్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలు వేశారు. ఉపాధ్యాయులను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా హెల్పింగ్ హాండ్స్ ట్రస్ట్ అధ్యక్షులు బొడ్డు రవి జోసఫ్ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు అని అన్నారు. రేపు రాబోయే తరానికి అత్యంత విలువలు కలిగిన పౌరులను దేశానికి అందించడంలో ప్రధాన పాత్ర కేవలం ఉపాధ్యాయులది మాత్రమేనని కొనియాడారు. ఉపాధ్యాయ వృత్తి జీవితములో అత్యంత గౌరవప్రదమైనదని ఆయన తెలిపారు. ఉపాధ్యాయుల పట్ల పిల్లలు విధేయత కలిగి సాగిపోవాలని అన్నారు. ఈ సమాజాన్ని ప్రభావితం చేయడంలో ఉపాధ్యాయుల పాత్ర గొప్పదని హితవు పలికారు. ప్రపంచంలో ఏ స్థాయిలో నిలబడినా దాని వెనకాల ఉపాధ్యాయుల కృషి ఎంతో ఉందని తెలిపారు. ఉపాధ్యాయ దినోత్సవం రోజున మన గురువులను సత్కరిస్తూ వాళ్ళ రుణం తీర్చుకునేందుకు ఎల్లవేలల సిద్దంగా ఉండాలని విద్యార్థి లోకానికి సందేశమిచ్చారు. అనంతరం 25 మంది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ ట్రస్ట్ తరపున అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చాతరాజు బానేష్, ప్రధానోపాధ్యాయులు బి గోపీనాథ స్వామి, ఉపాధ్యాయురాలు జి స్వప్న, అంగన్వాడి టీచర్ ఎన్ కనకదుర్గ, పంచాయతీ కార్యదర్శి ఏ రాజమణి, అంబేద్కర్ యువజన సంఘం మండల ఉపాధ్యక్షుడు బైరం లింగన్న, తగరపు సత్తయ్య, శనిగారపు భాస్కర్, వరలక్ష్మి, రాణి, తదితరులు పాల్గొన్నారు...

## నిరుపేద యువతి వివాహానికి లయన్స్ క్లబ్ చేయూత




**జన్నారం, సెప్టెంబర్ 5 (ప్రజాజ్యోతి) :** జన్నారం మండలం చింతగూడ గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబం బిస్కుల సరోజ రాములు దంపతుల కుమార్తె మానస వివాహానికి జన్నారం మండల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శనివా రం రోజున రూపాయలు 10000 అందజేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ మండల అధ్యక్షుడు బండారు మారుతీ రాజు మాట్లాడుతూ నిరుపేద ఆడపడుచు వివాహానికి చేయూతనందించడం సంతోషంగా ఉందని, మండల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మునుముందు మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ గోలి రాము,కోశాధికారి రాంసింగ్, ఆర్ సి జక్కు భూమేష్, ఆర్ సి సెక్రటరీ కస్తూరి సతీష్, మల్లికార్జున్, సభ్యులు నరెందులో గోపి, గోలి మణి, విజయ్ కుమార్, వెలగందుల సురేష్, అనుముల రాజన్న, వావిలాల రాజు, కస్తూరి సతీష్, మల్లేష్, కొమురవెల్లి సందీప్ పాల్గొన్నారు.

## ఇంధన ధరల మంట.. పన్నుల పేరుతో దోపిడీ?

**మంచిర్యాల రూరల్ సెప్టెంబర్ 05 (ప్రజాజ్యోతి) :** పెట్రోల్.. డీజిల్ ధరలు పెరుగుతున్న కొద్దీ సామాన్యుడి కుటుంబ బడ్జెట్ కుదేలవుతోంది. అంతర్జాతీయ ముడిచమురు ధరల ప్రభావం ఒకవైపు ఉంటే.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విధిస్తున్న పన్నులు మరోవైపు ఇంధన ధరను భారంగామారుస్తున్నాయి. వాహనదారుడి నుంచి వసూలవుతున్న ప్రతి రూపాయిలో ప్రభుత్వాల పన్నుల వాటా ఎంత? ప్రజలకు దక్కుతున్న ఉపశమనం ఎంత?అనే ప్రశ్నలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి.

**రెండు ప్రభుత్వాల పన్నులు :** పెట్రోల్,డీజిల్ ప్రస్తుతం జీఎస్టీ పరిధిలో లేవు.కేంద్రం ప్రధానంగా ఎక్సైజ్ సుంకం,రాష్ట్రాలు వ్యాట్/సేల్స్ ట్యాక్స్ ద్వారా ఆదాయం సమకూర్చుకుంటున్నాయి.తెలంగాణలో పెట్రోల్‌పై 35.20 శాతం వ్యాట్,డీజిల్‌పై 27 శాతం వ్యాట్ ఉన్నట్లు కేంద్ర పెట్రోలియం శాఖకు చెందిన పన్నుల వివరాలు పేర్కొంటున్నాయి.ఇంధన ధర పెరిగినప్పుడు శాతంపై ఆధారపడిన పన్ను వసూళ్లు కూడా పెరిగే అవకాశం ఉండటంతో.. ధరల పెరుగుదల ప్రభావం వినియోగదారుడిపై మరింత పడుతోంది.

**కేంద్రం మాట.. రాష్ట్రం మాట! :** ఇంధన ధరల విషయంలో కేంద్రం తరచూ రాష్ట్రాల వ్యాట్‌ను తగ్గించాలని సూచిస్తుంది. రాష్ట్రాలు మాత్రం కేంద్రం విధిస్తున్న ఎక్సైజ్ సుంకాన్ని తగ్గించాలని డిమాండ్ చేస్తున్నాయి.కేంద్రం--రాష్ట్రం పరస్పరం బాధ్యతలు గుర్తుచేసుకుంటుండగా.. చివరకు బిల్లు చెల్లించేది మాత్రం ప్రజలే.పెట్రోల్ ధర పెరిగితే ద్విచక్ర వాహనదారుడి నెలవారీ ఖర్చు పెరుగుతుంది.డీజిల్ ధర పెరిగితే లారీలు, సరుకు రవాణా,వ్యవసాయ యంత్రాల నిర్వహణ ఖర్చులు పెరిగే అవకాశం ఉంది. ఆ ప్రభావం చివరకు నిత్యావసర వస్తువుల ధరలపైనా పడుతుంది.

**పన్నులపై పారదర్శకత ఏదీ? :** ఒక లీటరు పెట్రోల్,డీజిల్ ధరలో ముడిచమురు వ్యయం ఎంత?రిఫైనింగ్ ఖర్చు ఎంత?కేంద్ర ఎక్సైజ్ ఎంత?రాష్ట్ర వ్యాట్ ఎంత? డీలర్ కమిషన్ ఎంత? అనే వివరాలు వినియోగదారుడికి స్పష్టంగా అందుబాటులో ఉండాలనే డిమాండ్ పెరుగుతోంది.అంతర్జాతీయ మార్కెట్‌లో క్రూడ్ ఆయిల్ ధరలు తగ్గినప్పుడు ఆ ప్రయోజనం వినియోగదారుడికి ఎంత మేరకు చేరింది?ధరలు పెరిగినప్పుడు మాత్రం వెంటనే భారాన్ని ఎందుకు బదిలీ చేస్తున్నారు? అనే ప్రశ్నలకు ప్రభుత్వాలు సమాధానం చెప్పాల్సి ఉంది.

**జీఎస్టీ పరిధిలోకి ఎందుకు తేవడం లేదు? :** పెట్రోలియం ఉత్పత్తులను జీఎస్టీ పరిధిలోకి తీసుకురావాలనే చర్చ చాలాకాలంగా కొనసాగుతోంది.అయితే కేంద్రానికి ఎక్సైజ్ ఆదాయం,రాష్ట్రాలకు వ్యాట్ ఆదాయం కీలకమైన నేపథ్యంలో ఈ అంశంపై ఏకాభిప్రాయం కుదరడం లేదు.ప్రజల ప్రయోజనం ముందు..పన్నుల ఆదాయం తర్వాత అనే విధానంతో కేంద్రం,రాష్ట్రం కలిసి నిర్ణయం తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు.

ప్రజలపై భారమెంత? : పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగినప్పుడు దాని ప్రత్యక్ష ప్రభావం వాహనదారుడిపైనే కనిపిస్తుంది. కానీ పరోక్షంగా రవాణా, వ్యవసాయం, వ్యాపారం, నిర్మాణం,సరుకు పంపిణీ రంగాలపై కూడా ప్రభావం పడుతుంది.అందుకే ఇంధన ధరలను కేవలం పెట్రోల్ బంక్ ధరగా కాకుండా.. మొత్తం ఆర్థిక వ్యవస్థపై పడే భారంగా చూడాల్సిన అవసరం ఉంది.

ప్రభుత్వాలకు కనువిప్పు కలిగేనా! :

ప్రజల నుంచి పన్నులు వసూలు చేయడం ప్రభుత్వాల హక్కే. కానీ ఆ పన్నుల భారం ఎంత? దాని ద్వారా ప్రజలకు అందుతున్న ప్రయోజనం ఎంత? అనే లెక్కను కూడా ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంది.ఇంధన ధరలపై కేంద్రం--రాష్ట్రం రాజకీయ విమర్శలు చేసుకోవడం కంటే.. పన్నుల భారాన్ని తగ్గించి సామాన్యుడికి ఉపశమనం కల్పించడమే అసలు పరిష్కారం.ట్యాంక్ నింపేది ప్రజలు..ఖజానా నింపుకునేది ప్రభుత్వాలు..మరి ఈ భారానికి అంతం ఎప్పుడు అని ఎవరు తెలపాలి.

## బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా వైస్ ప్రెసిడెంట్‌గా బోయర్ దయాలాల్

### ఘనంగా సన్మానించిన కంఠ బిజెపి కార్యకర్తలు



**ఆదిలాబాద్ టౌన్, సెప్టెంబర్ 5 (ప్రజా జ్యోతి) :** భారతీయ జనతా పార్టీ (బిజెపి) ఓబీసీ మోర్చా జిల్లా వైస్ ప్రెసిడెంట్‌గా నూతనంగా నియమితులైన జైనథ్ మండలం కంఠ గ్రామానికి చెందిన బోయర్ దయాలాల్ ను గ్రామ బిజెపి నాయకులు, కార్యకర్తలు శుక్రవారం రాత్రి గ్రామంలో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా పార్టీ ప్రతినిధులు ఆయనను పూలమాలలు, శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

బోయర్ దయాలాల్ సుదీర్ఘకాలంగా పార్టీ బలోపేతానికి, ఇతర సామాజిక కార్యక్రమాల్లో క్రియాశీలకంగా వ్యవహరిస్తూ అందరి ప్రశంసలు అందుకున్నారు. ఆయన సేవలను గుర్తించి పార్టీ అధిష్టానం ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడిగా ఈ బాధ్యతలను అప్పగించింది.

ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ, దయాలాల్ గారి నాయకత్వంలో జిల్లాలో ఓబీసీ మోర్చా మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. వెనుకబడిన వర్గాల సంక్షేమానికి, వారి హక్కుల సాధనకు ఆయన నిరంతరం కృషి చేస్తారని తెలిపారు. అలాగే కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లడంలో ఆయన కీలక పాత్ర పోషిస్తారని అన్నారు.?అనంతరం బోయర్ దయాలాల్ మాట్లాడుతూ... తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన రాష్ట్ర నాయకత్వానికి, జిల్లా ఎంపి గోడం నగేష్ కు, ఎమ్మెల్యే పాయల్ శంకర్ కు తనకు అండగా నిలిచిన కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. పార్టీ ఆశయాలకు అనుగుణంగా నడుచుకుంటూ, ఓబీసీ వర్గాల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని మరియు పార్టీ బలోపేతానికి సాయ శక్తులా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సన్మాన కార్యక్రమంలో కంఠ బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## మూడు గంటలు ఎండలో నిలబడి..

**- ట్రాఫిక్ కష్టాలు తీర్చిన ఎమ్మెల్యే - నా ఆరోగ్యం కంటే ప్రజల సౌకర్యాలే ముఖ్యం: ఎమ్మెల్యే అనిల్ జాదవ్**





**నేరడిగొండ, సెప్టెంబర్ 05 (ప్రజాజ్యోతి) :** నేరడి గొండ మండలంలోని కుప్టి బ్రిడ్జి వద్ద నెలకొన్న సమస్య కారణంగా జాతీయ రహదారిపై రాత్రి నుంచి భారీగా ట్రాఫిక్ నిలిచిపోయింది. బోథ్ ఎక్స్‌రోడ్ నుంచి ఇచ్చోడ వరకు సుమారు 10 కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోవడంతో ప్రయాణికులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. విషయం తెలుసుకున్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ స్వయంగా ఘటనా స్థలానికి చేరుకుని ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టారు. ఆరోగ్యం సహకరించకపోయినా ప్రజలు పడుతున్న ఇబ్బందులను చూసి వెనుకాడకుండా సుమారు మూడు గంటల పాటు ఎండలోనే రోడ్డుపై నిలబడ్డారు. పోలీసు, సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటూ ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించి, వాహనాల రాకపోకలకు తాత్కాలిక మార్గం కల్పించారు. ఎమ్మెల్యే చొరవతో గంటల తరబడి ట్రాఫిక్‌లో చిక్కుకున్న వాహనదారులకు ఊరట లభించింది.

**టోల్ వసూళ్లపై శ్రద్ధ.. రోడ్ల సౌకర్యాలపై నిర్లక్ష్యం :** ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మీడియాతో మాట్లాడుతూ జాతీయ రహదారులపై అనేక టోల్ ప్లాజాలు ఏర్పాటు చేసి ప్రజల నుంచి భారీగా వసూళ్లు చేస్తున్నారని, అయితే రహదారుల నిర్వహణ, మౌలిక సదుపాయాల మెరుగుదలపై మాత్రం తగిన శ్రద్ధ చూపడం లేదని విమర్శించారు. టోల్ వసూళ్లకు అనుగుణంగా రహదారుల సౌకర్యాలను మెరుగుపరచాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తమ పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో రహదారుల అభివృద్ధికి వేల కోట్ల రూపాయలు కేటాయిస్తోందని, తెలంగాణ పట్ల మాత్రం వివక్ష చూపుతోందని ఆరోపించారు. కేంద్ర మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న నాగపూర్ ప్రాంతానికి సమీపంలోనే ఈ జాతీయ రహదారి ఉన్నప్పటికీ కుప్టి బ్రిడ్జి సమస్యను పట్టించుకోకపోవడం దారుణమన్నారు.

**శాశ్వత పరిష్కారం చూపకపోతే హైవే దిగ్బంధిస్తాం :** కుప్టి బ్రిడ్జి సమస్యకు వెంటనే శాశ్వత పరిష్కారం చూపాలని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ డిమాండ్ చేశారు. సమస్య పరిష్కారంలో నిర్లక్ష్యం కొనసాగితే ప్రజలతో కలిసి జాతీయ రహదారిని దిగ్బంధించి ఆందోళన చేపడతామని ఆయన హెచ్చరించారు.

## శిథిల హాస్టళ్లలో విద్యార్థుల అవస్థలు

- అధికారుల తనిఖీలు ఏవీ? సమస్యలు పరిష్కరించాలి
- బీసీ బాలికల కళాశాల హాస్టల్‌ను వెంటనే ప్రారంభించాలి
- అద్దె భవనాల్లోని గురుకులాలకు సొంత భవనాలు మంజూరు చేయాలి
- కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్




**ఆసిఫాబాద్, సెప్టెంబరు 5 ప్రజా జ్యోతి :** జిల్లాలోని సంక్షేమ హాస్టళ్లలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించి విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్ డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లో జరిగిన కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సమావేశంలో పాల్గొన్న ఆయన.. జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ వసతిగృహాల్లో నెలకొన్న సమస్యలను రాష్ట్ర కమిటీ దృష్టికి తీసుకెళ్లారు.

జిల్లాలోని పలు హాస్టళ్ల భవనాలు శిథిలావస్థకు చేరినా అధికారులు పట్టించుకోవడం లేదని దినకర్ ఆరోపించారు. క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించకపోవడంతో సమస్యలు తీవ్రతరమవుతున్నాయని తెలిపారు. వర్షాకాలంలో శిథిల భవనాల్లో విద్యార్థులు ఉండటం ప్రమాదకరమన్నారు. హాస్టళ్లలో నాణ్యమైన భోజనం, తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్, పారిశుధ్య సౌకర్యాలపై అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని కోరారు.

బీసీ బాలికల హాస్టల్ ప్రారంభించాలి : జిల్లా కేంద్రంలో నిర్మించిన బీసీ బాలికల కళాశాల వసతిగృహాన్ని తక్షణమే ప్రారంభించాలని దినకర్ కోరారు. భవనం సిద్ధంగా ఉన్నప్పటికీ వినియోగంలోకి రాకపోవడంతో దూర ప్రాంతాల నుంచి ఉన్నత విద్య కోసం వచ్చే బాలికలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకుని హాస్టల్‌ను ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని కోరారు.

గురుకులాలకు సొంత భవనాలు : అద్దె భవనాల్లో కొనసాగుతున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ గురుకులాలకు సొంత భవనాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల సంఖ్యకు సరిపడా వసతులు లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. అవసరమైన స్థలాలు, నిధులు కేటాయించి శాశ్వత భవనాలు నిర్మించాలని కోరారు. కలెక్టర్, సంక్షేమ శాఖల అధికారులు హాస్టళ్లను స్వయంగా సందర్శించి సమస్యలను పరిష్కరించాలని దినకర్ డిమాండ్ చేశారు.

## వెయ్యి రోజుల ప్రజాపాలనపై కాంగ్రెస్ సంబరాలు





**జన్నారం, సెప్టెంబర్ 5 (ప్రజాజ్యోతి) :** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల ప్రజాపాలనను పూర్తి చేసుకున్న సందర్భంగా జన్నారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందు నాయక్ ఆధ్వర్యంలో శనివారం రోజున విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో ఉన్న తెలంగాణ తల్లి విగ్రహం నుండి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వరకు భారీ బైక్ ర్యాలీతో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. పటాకులు కాల్చి, కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా పార్టీ అధ్యక్షుడు నందు నాయక్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారని, అందులో భాగంగానే ఎన్నో పథకాలు ప్రవేశపెట్టారని అన్నారు. 10 ఏళ్ల బిఆర్ఎస్ పాలనలో ప్రజలకొరిగింది ఏమి లేదని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం గత 1000 రోజులుగా ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తూ రైతులు, మహిళలు, యువత, విద్యార్థులు, పేద కుటుంబాల అభ్యున్నతికి అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వం నిబద్ధతతో ముందుకు సాగుతుండడం వల్లే ప్రజా పాలనపై ప్రజల విశ్వాసం మరింత బలపడిందని పేర్కొన్నారు.అలాగే డీసీసీ అధ్యక్షులు, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ నాయకత్వంలో ఖానాపూర్ నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని అన్నారు. గ్రామ స్థాయి వరకు పార్టీని మరింత బలంగా తీర్చిదిద్దేందుకు నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు మంద రాజేష్,ప్రధాన కార్యదర్శి మేకల మాణిక్యం, మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ చైర్మన్ దుర్గం లక్ష్మి నారాయణ,సయ్యద్ ఫసి ఉల్లా,పొనకల్ సర్పంచ్ జక్కు సుష్మ-భూమేష్,ప్యాక్స్ చైర్మన్ అల్లం రవి, పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మోహన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు సయ్యద్ ఇస్సాక్,ముజాఫర్ అలీఖాన్, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షులు ఎండి రియజోద్దీన్, సర్పంచ్ లు ఫోరం అధ్యక్షులు కుదిరే వెంకన్న, సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి హేమంత్ చారి,సీనియర్ నాయకులు ముత్యం సతీష్, దూమల్ల రమేష్, మచ్చ శంకరయ్య,సుధాకర్, నందు నాయక్, ముత్యం రాజన్న,అబ్దుల్ ముజ్జు,దూమల్ల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

## బూరుగుడా ఎస్సీ కాలనీలో సమస్యల పరిష్కారమెప్పుడు?

- తాగునీరు.. రోడ్లు.. డ్రైనేజీ.. విద్యుత్ సదుపాయాలు కరవు
- వర్షాకాలంలో మరింత ఇబ్బందులు..
- అధికారులకు విన్నవించినా స్పందన లేదని ఆరోపణ
- ప్రత్యేక పంచాయతీ, ఎంపీటీసీ ఏర్పాటు చేయాలని డిమాండ్



**ఆసిఫాబాద్ సెప్టెంబర్ 5 ప్రజాజ్యోతి :** ఆసిఫా బాద్ మండలంలోని బూరుగుడా గ్రామపంచా యతీ పరిధిలోని ఎస్సీ కాలనీ మౌలిక వసతుల కొరతతో సతమతమవుతోంది. తాగునీరు, రహదా రులు, మురుగునీటి కాలువలు, వీధిదీపాలు, విద్యుత్, పారిశుద్ధ్య సమస్యలు నెలకొన్నా అధికా రులు పట్టించుకోవడం లేదని వైరాగడే లోహజీ ఆరోపించారు. వర్షాలు కురిసినప్పుడు కాలనీలోని రహదారులు బురదమయంగా మారి రాకపోక లకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు.

**పథకాలు అందడం లేదని.. :** కాలనీలోని అర్హులైన కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు, పెన్షన్లు, రేషన్ తదితర సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో అందడం లేదని ఆయన పేర్కొన్నారు. అర్హులను గుర్తించి ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యార్థులకు విద్యా సహాయం, యువతకు ఉపాధి, నైపుణ్య శిక్షణ కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

**ప్రత్యేక ప్రాతినిధ్యం కల్పించాలి :**

ఎస్సీ కాలనీలోని సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ప్రత్యేక ప్రాతినిధ్యం అవసరమని వైరాగడే లోహజీ అన్నారు. ఎస్సీల కోసం ప్రత్యేక గ్రామపంచాయతీ, ఎంపీటీసీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అధికారులు కాలనీలో పర్యటించి సమస్యలను గుర్తించి, అవసరమైన నిధులు మంజూరు చేసి మౌలిక వసతులు కల్పించాలని కోరారు.

## కుమారి గ్రామంలో ఎస్ఐఆర్ ప్రక్రియ పరిశీలన





**నేరడిగొండ, సెప్టెంబర్ 05 (ప్రజాజ్యోతి):** ఎస్ఐఆర్ సవరణ ప్రక్రియలో భాగంగా మండలంలోని కుమారి గ్రామంలో శనివారం ఓటరు జాబితా పరిశీలన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటరు జాబితాలో పేర్లు, వివరాల్లో ఉన్న తప్పులు, అభ్యంతరాలను అధికారులు పరిశీలించి, సంబంధిత సవరణలకు అవసరమైన వివరాలను సేకరించారు. ఈ కార్యక్రమాన్ని డిప్యూటీ తహసీల్దార్ మాడవి విశ్వనాథ్, జీపీఓ మమత పర్యవేక్షించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఆడేపు రాజారాం, సర్పంచ్ అగ్గిమల్ల గోదావరి లస్మన్న, ఉపసర్పంచ్ ఆడేపు రవి, కారోబార్ రాజు, వార్డు సభ్యులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉషోదయ స్కూల్‌లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం





**సోనాల, సెప్టెంబర్ 05 (ప్రజజ్యోతి) :** సోనాల మండల కేంద్రంలోని ఉషోదయ పాఠశాలలో భారత రత్న మాజీ రాష్ట్ర పతి -డా॥ సర్వేపల్లి రాధకృష్ణన్ గారి జయంతి సందర్భంగా, ఉపాధ్యాయ దినోత్సవంను. ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల లో. స్వయం పరిపాలన దినోత్సవంలో భాగంగా. విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి, పాఠాలు బోధించడం జరిగింది. మరియు పాఠశాలలోని ఉత్తమ ఉపాధ్యాయులను గుర్తించి, సన్మానించనైనది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎ.గంగాధర్ మాట్లాడుతు. విద్యార్థులు, ఉపాధ్యాయులపట్ల వినయం, విధేయత, గౌరవం కలిగి ఉండాలని అలాగే. ఉపాధ్యాయులు, విధ్యార్థులను, తమ, పిల్లలుగా, భావించి. ప్రేమతో, ఆప్యాయతతో, విద్యా బుద్ధులు నేర్పించాలని. తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో, విద్యార్థినీ, విద్యార్థులు, పోషకులు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయలు, పాల్గోన్నారు.

## లారీ లోడ్‌లో గంజాయి గుట్టు రట్టు!

- 2.400 కిలోల గంజాయి పట్టివేత.. రూ.60 వేల విలువ
- ముందస్తు సమాచారంతో పోలీసుల తనిఖీలు.. లారీ డ్రైవర్ అరెస్ట్
- జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలింపు




**ఆసిఫాబాద్,జిల్లా క్రైమ్ రిపోర్టార్ మున్నా ఖాన్ సెప్టెంబరు 5 ప్రజాజ్యోతి :** అక్రమంగా గంజాయిని తరలిస్తున్న లారీ డ్రైవర్‌ను వాంకిడి పోలీసులు అరెస్టు చేశారు. అతడి వద్ద నుంచి 2.400 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల వివరాల ప్రకారం.. వాంకిడి మండలం గోయగావ్ శివారులోని ఇండియన్ దాబా సమీపంలో గంజాయి తరలిస్తున్నట్లు పోలీసులకు ముందస్తు సమాచారం అందింది. దీంతో ఎస్సై మహేందర్ ఆధ్వర్యంలో పోలీసు బృందం నిఘా ఏర్పాటు చేసి వాహనాల తనిఖీలు చేపట్టింది.

ఈ క్రమంలో అనుమానాస్పదంగా వెళ్తున్న లారీని ఆపి తనిఖీ చేయగా గంజాయి బయటపడింది. దీంతో లారీ డ్రైవర్ మహారాష్ట్రలోని బల్లార్పూర్‌కు చెందిన అజిత్ భయ్యాలాల్ (60)ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అతడి వద్ద నుంచి 2.400 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన గంజాయి విలువ సుమారు రూ.60 వేలు ఉంటుందని పోలీసులు తెలిపారు.

నిందితుడిపై కేసు నమోదు చేసి అరెస్టు చేసిన పోలీసులు కోర్టులో హాజరుపరిచారు. న్యాయస్థానం ఆదేశాల మేరకు జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారు. గంజాయి అక్రమ రవాణాకు సంబంధించి మరిన్ని వివరాలపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

మాదకద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగంపై ప్రత్యేక నిఘా కొనసాగిస్తున్నామని సీఐ వేణుగోపాల్ తెలిపారు. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచించారు. గంజాయి, ఇతర మాదకద్రవ్యాల అక్రమ రవాణాకు పాల్పడే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో వాంకిడి ఎస్సై మహేందర్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఆగస్టిన్‌కు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం

### జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో ఘన సన్మానం

గద్వాల సెప్టెంబర్ 05(ప్రజా జ్యోతి ప్రతినిధి): జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని కొడంగల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి విద్యారంగానికి అధిక ప్రాధాన్యం ఇస్తూ,విద్యార్థులకు నైపుణ్యాలతో కూడిన ఉజ్వల భవిష్యత్తును అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు.విద్యార్థులకు




నాణ్యమైన బోధన అందించి,విద్యారంగంలో తెలంగాణను దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా నిలిపేందుకు ఉపాధ్యాయులు తమ వంతు కృషి చేయాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు.2024 విద్యా సంవత్సరం నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరుగుతోందని,ఇందుకు ఉపాధ్యాయులు బాధ్యతగా పనిచేస్తూ ప్రజల్లో ప్రభుత్వ విద్యపై నమ్మకాన్ని పెంచడమే ప్రధాన కారణమని అభినందించారు.అనంతరం రాష్ట్రవ్యాప్తంగా ఎంపికైన 123 మంది ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించి పురస్కారాలను అందజేశారు.ఈ సందర్భంగా జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండలం తప్పెట్లమొర్సు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణిత ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న ఆగస్టిన్ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాన్ని అందుకున్నారు.తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ కమిషనర్ యోగితారాణా,ఉపాధ్యాయ ఎమ్మెల్సీ శ్రీపాల్‌రెడ్డి,పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్ చేతుల మీదుగా ఆయనకు పురస్కారం, సన్మానం అందించారు.రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం పొందిన ఆగస్టిన్‌ను గట్టు మండల విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు,విద్యార్థులు,గ్రామస్థులు అభినందించారు.

## విద్యార్థుల భవిష్యత్తుకు ఉపాధ్యాయులే దిక్సూచి

వనపర్తి ప్రతినిధి, సెప్టెంబరు 5 (ప్రజాజ్యోతి): విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులు అందిస్తున్న సేవలు మరువలేనివని పేర్కొన్నారు. శనివారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన వేడుకల్లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్‌తో కలిసి ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేఘారెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులకు పాఠ్యాంశాలతో పాటు క్రమశిక్షణ, విలువలు, సామాజిక బాధ్యత, నైతికతను నేర్పడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమన్నారు. తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం విద్యార్థుల జీవితంపై ఎంతో ప్రభావం చూపుతుందని తెలిపారు. విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం




ఇస్తోందని, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనతో పాటు మెరుగైన విద్యా అవకాశాలు కల్పిస్తోందన్నారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్, స్పోర్ట్స్ స్కూల్స్ ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు క్రీడా ప్రతిభను వెలికితీసే అవకాశాలు లభిస్తున్నాయని చెప్పారు. ప్రభుత్వం కల్పిస్తున్న వసతులను సద్వినియోగం చేసుకుని విద్యార్థుల్లో నాణ్యమైన విద్యను పెంపొందించేలా ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలని సూచించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి మెరుగైన బోధన అందించాలని కోరారు.

55 మంది ఉపాధ్యాయులకు సన్మానం ఉత్తమ సేవలు అందిస్తున్న 55 మంది ఉపాధ్యాయులను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించి ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి యాదయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, సీఎంవో ప్రతాప్‌రెడ్డి, విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నంబావిలో పాన్‌షాపులు,బేకరీలపై పోలీసుల మెరుపుదాడులు

-నిషేధిత పొగాకు ఉత్పత్తులు, మాదకద్రవ్యాల విక్రయాలపై నిఘా

-నార్కోటిక్ డాగ్స్‌తో ఆకస్మిక తనిఖీలు.. ఎస్సై రామన్ గౌడ్ హెచ్చరిక

చిన్నంబావి, సెప్టెంబర్ 05 (ప్రజాజ్యోతి) మాదకద్రవ్యాలు, నిషేధిత పొగాకు ఉత్పత్తుల విక్రయాల నియంత్రణకు పోలీసులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. శనివారం చిన్నంబావి మండల కేంద్రంలో స్పెషల్ డ్రగ్స్ డాగ్స్ స్క్వాడ్ సిబ్బందితో కలిసి పాన్‌షాపులు, బేకరీలు, టీ హోటళ్లు, కిరాణా దుకాణాలు, మెడికల్ షాపులు, ఆర్‌ఎంపీ క్లినిక్‌లు, తనిఖీ చేశారు.నార్కోటిక్ డాగ్ సహాయంతో అనుమానాస్పద ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించారు. పాన్‌షాపుల్లో గుట్కా, నిషేధిత పొగాకు ఉత్పత్తుల విక్రయాలపై ఆరా తీశారు.విద్యాసంస్థల పరిసరాల్లో నిషేధిత వస్తువుల విక్రయాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని పోలీసులు హెచ్చరించారు.మత్తు





పదార్థాల అక్రమ రవాణా, విక్రయాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎస్సై రామన్ గౌడ్ స్పష్టం చేశారు. గంజాయి, డ్రగ్స్ తదితర మత్తు పదార్థాల విక్రయాలు, రవాణాకు పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

సమాచారం ఇవ్వండి అనుమానాస్పద వ్యక్తుల కదలికలు, మత్తు పదార్థాలు లేదా నిషేధిత పొగాకు ఉత్పత్తుల విక్రయాలకు సంబంధించిన సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని ఎస్సై కోరారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్-112కు సమాచారం ఇవ్వాలని సూచించారు.యువత, విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని నార్కోటిక్ స్పెషల్ బ్రాంచ్ హెడ్ కానిస్టేబుల్ గోపాల్ సూచించారు. మత్తు పదార్థాలకు అలవాటు పడితే భవిష్యత్తు నాశనమయ్యే ప్రమాదం ఉందని, ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని కోరారు.ఈ తనిఖీల్లో హెడ్ కానిస్టేబుళ్లు గోపాల్, పరశురాముడు, కానిస్టేబుళ్లు కర్ణాకర్, రాంబాబు, స్పెషల్ డ్రగ్స్ డాగ్స్ స్క్వాడ్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## 40 వేల మంది విద్యార్థులకు హెల్త్ కార్డులు:కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

- మౌలిక వసతులు,ఉపాధ్యాయుల కొరత లేకుండా చర్యలు:ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి
- విద్యారంగ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

గద్వాల,సెప్టెంబర్ 5(ప్రజా జ్యోతి ప్రతినిధి): విద్యాపరంగా వెనుకబడిన జోగులాంబ గద్వాల జిల్లాలో విద్యారంగ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి అన్నారు.జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం ఐడీఓసీ సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్,ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు,ఉపాధ్యాయులతో కలిసి ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,ప్రపంచవ్యాప్తంగా అన్ని రంగాల్లో సాంకేతికత ఆధారంగా వేగవంతమైన మార్పులు చోటుచేసుకుంటున్నాయని,ఉపాధ్యాయులు కూడా సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలని సూచించారు.గతంలో జిల్లా కలెక్టర్‌తో పాటు కొంతమంది ఉపాధ్యాయులు ఫిన్లాండ్ దేశంలోని విద్యా విధానాన్ని అధ్యయనం చేసేందుకు పర్యటించిన విషయాన్ని గుర్తు చేశారు.జిల్లాలో నిర్వహించనున్న'స్ఫూర్తి'కార్యక్రమం ద్వారా పదో తరగతి విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించడంతో పాటు మెరుగైన మార్కులు పొందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ప్రభుత్వ పాఠశాలల్లో పూర్తిస్థాయిలో మౌలిక వసతులు కల్పించడంతో పాటు ఉపాధ్యాయుల కొరత లేకుండా చర్యలు చేపడతామన్నారు. గట్టు,కేటీదొడ్డి మండలాల్లో విద్యార్థుల డ్రాప్‌అవుట్‌లను నివారించేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాల్సిన అవసరం ఉందన్నారు.గతంలో సాగునీటి వసతులు లేక ఈ ప్రాంతాల నుంచి అనేక కుటుంబాలు ఉపాధి కోసం వలస వెళ్లేవని,ప్రస్తుతం వ్యవసాయం అభివృద్ధి చెందుతున్నప్పటికీ తల్లిదండ్రులు పిల్లలను పనులకు పంపకుండా చదివించాలని సూచించారు.విద్య ద్వారా ఉన్నత స్థాయికి ఎదిగే అవకాశాలు మెరుగ్గా ఉంటాయని పేర్కొన్నారు.మారుమూల గ్రామాల్లోనూ విద్యార్థులకు బోధించేందుకు ఉపాధ్యాయులు నిబద్ధతతో పనిచేస్తున్నారని అభినందించారు.జిల్లాలో నర్సింగ్,మెడికల్ కళాశాలలు ప్రారంభమయ్యాయని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత విద్యాసంస్థలను ఏర్పాటు చేసి గద్వాలను విద్యారంగంలో అగ్రస్థానంలో నిలిపేందుకు తన





వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు.విద్యారంగంలో గద్వాల ఖ్యాతిని నిలబెట్టేందుకు ఉపాధ్యాయులంతా సహకరించాలని కోరుతూ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

**40 వేల మంది విద్యార్థులకు హెల్త్ కార్డులు**

జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ,విద్యార్థులు చదువులో రాణించాలంటే ఆరోగ్యం ఎంతో ముఖ్యమన్నారు.జిల్లాలోని రెసిడెన్షియల్ పాఠశాలలు,కేజీబీవీలు, హైస్కూళ్లు,వసతి గృహాల్లో చదువుతున్న సుమారు 40 వేల మంది విద్యార్థులకు హెల్త్ కార్డులు అందజేస్తున్నట్లు తెలిపారు.వీటి ద్వారా విద్యార్థులకు వివిధ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన చికిత్స అందించనున్నట్లు చెప్పారు.విద్యార్థులకు చదువుతో పాటు నైతిక విలువలను పెంపొందించేలా ఉపాధ్యాయులు తీర్చిదిద్దాలని సూచించారు. మెరుగైన విద్యాబోధనకు ఎఫ్‌ఎల్‌ఎన్,ఎక్స్‌ఎల్ వంటి కార్యక్రమాలు దోహదపడతాయని,ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వంటి ఆధునిక సాంకేతికతను కూడా బోధనలో వినియోగించాలని తెలిపారు.ఉపాధ్యా



యుల కొరత ఉన్న పాఠశాలల్లో 125 మంది విద్యా వలంటీర్లను నియమించినట్లు వెల్లడించారు.మరుగుదొడ్లు, ప్రహరీలు,ఇతర మరమ్మతుల పనులు చేపట్టి ప్రభుత్వ పాఠశాలల్లో పూర్తిస్థాయిలో మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు.జిల్లాలోని ఎస్ఎస్‌సీ విద్యార్థులకు 'స్ఫూర్తి' పేరుతో ప్రత్యేక తరగతులు నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు.విద్యారంగానికి సంబంధించి ప్రభుత్వం నిర్దేశించిన వివిధ ప్రమాణాల్లో మెరుగైన పనితీరు కనబరిస్తే జిల్లా టాప్-10లో నిలిచే అవకాశం ఉందన్నారు.ఆ దిశగా ఉపాధ్యాయులు చిత్తశుద్ధితో పనిచేయాలని కోరారు.ప్రభుత్వం ప్రీ-ప్రైమరీ తరగతులను ప్రవేశపెట్టడం ద్వారా ప్రాథమిక స్థాయిలోనే విద్యార్థులకు బలమైన పునాది ఏర్పడుతుందని పేర్కొన్నారు.

**విద్యార్థుల భవిష్యత్తులో ఉపాధ్యాయులదే కీలక పాత్ర**

రాష్ట్ర గొర్రెలు,మేకల అభివృద్ధి కార్పొరేషన్ చైర్‌పర్సన్ సరిత మాట్లాడుతూ, ఉపాధ్యాయులు విద్యార్థులకు విద్యతో పాటు వినయం,నైతిక విలువలను బోధించాలని అన్నారు.ఉపాధ్యాయ దినోత్సవం ప్రతి గురువును గౌరవించుకునే ప్రత్యేక రోజని పేర్కొన్నారు.పాఠశాలల్లో కొన్ని సమస్యలు ఉన్నప్పటికీ ఉపాధ్యాయులు అంకితభావంతో విధులు నిర్వహిస్తున్నారని అభినందించారు.ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు.రాష్ట్ర వాల్మీకి బోయ కార్పొరేషన్ చైర్మన్ గట్టు తిమ్మప్ప మాట్లాడుతూ,వెనుకబడిన గట్టు మండలంలో విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేకంగా కృషి చేస్తోందన్నారు.పెద్ద ఎత్తున రిజర్వాయర్ల నిర్మాణంతో సాగునీటి సమస్యలు పరిష్కారమయ్యాయని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని,చదువుతోనే సమాజంలో ప్రగతి సాధ్యమవుతుందని అన్నారు.

**ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం**

అంతకుముందు జిల్లా కలెక్టర్,ఎమ్మెల్యే,ఇతర అతిథులు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూజలు నిర్వహించారు.బాలభవన్ విద్యార్థుల



నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.అనంతరం 'స్ఫూర్తి' కార్యక్రమానికి సంబంధించిన లోగో,పోస్టర్లను అతిథులు ఆవిష్కరించారు.హెల్త్ కార్డులను విడుదల చేసి పలువురు విద్యార్థులకు అందజేశారు.జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిని ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నీలి శ్రీనివాసులు,గద్వాల వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ హనుమంతు,మున్సిపల్ చైర్‌పర్సన్ జయలక్ష్మి, డీఈఓ విజయలక్ష్మి,డీఎంహెచ్ఓ సంధ్య కిరణ్మయి,అధికారులు,ప్రజాప్రతినిధులు, నాయకులు,ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు,ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## హామీలిచ్చి.. విద్యార్థులను మోసం చేశారు!

- చదువులపై కాంగ్రెస్ నిర్లక్ష్యం.. ఫీజులు లేవు.. భరోసా లేదు!
- యూత్ డిక్లరేషన్ ఏది? హామీలన్నీ ఏమయ్యాయి?
- ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేసి.. GO 97 రద్దు చేయాలి
- బిఆర్‌ఎస్వి వనపర్తి జిల్లా అధ్యక్షుడు హేమంత్ ముదిరాజ్

వనపర్తి, సెప్టెంబరు 5 (ప్రజాజ్యోతి): ఎన్నికల సమయంలో విద్యార్థులు, యువత, నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను ఈ సందర్భంగా హేమంత్ ముదిరాజ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో విద్యార్థులు కీలక పాత్ర పోషించారని, అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం విద్యార్థులు, యువత సమస్యలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఎన్నికల సమయంలో ప్రకటించిన రెండు లక్షల ఉద్యోగాల భర్తీ, రూ.4 వేల నిరుద్యోగ భృతి, విద్యార్థినులకు స్కూటీలు, రూ.5 లక్షల విద్యా భరోసా కార్డు, యూత్ కమిషన్, రూ.10 లక్షల వడ్డీలేని రుణాల వంటి హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. విదేశీ విద్యకు అర్హులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ 97ను తక్షణమే రద్దు చేయాలని కోరారు. యూత్ డిక్లరేషన్‌లో పేర్కొన్న హామీలన్నింటినీ ప్రభుత్వం అమలు చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బిఆర్‌ఎస్వి వనపర్తి ఇన్‌చార్జి సూర్యవంశం గిరి, బిఆర్‌ఎస్ సోషల్ మీడియా ఇన్‌చార్జి సునీల్ వాల్మీకి, శివగౌడ్, సిరివాటి శంకర్, జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్, మాజీ కౌన్సిలర్ ఉంగులం తిరుమల్, జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, పట్టణ అధ్యక్షుడు రమేష్‌గౌడ్, ప్రేమనాథ్‌రెడ్డి, చిట్యాల రాము, గాలిగల్ల క్రాంతికుమార్, జీవీ ప్రసాద్, విజయ్‌మోహన్, అలీమ్, జోయబ్





కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయకుండా మోసం చేసిందని బిఆర్‌ఎస్వి వనపర్తి జిల్లా అధ్యక్షుడు హేమంత్ ముదిరాజ్ ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలనకు నిరసనగా శుక్రవారం ఆయన ఆధ్వర్యంలో వనపర్తిలో విద్యార్థులతో నిరసన ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులకు రూ.25 లక్షల ఆర్థిక సాయం అందించాలని, విద్యారంగానికి బడ్జెట్ కేటాయింపులు పెంచాలని కోరారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, పెండింగ్ స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పాలిటెక్నిక్ విద్యార్థుల భవిష్యత్తుపై ప్రభావం చూపుతున్న GO హుస్సేన్, యుగంధర్‌రెడ్డి, లక్ష్మణ్‌గౌడ్, నాగరాజ్, బేధడి కుమార్, ఇమ్రాన్, మునికుమార్, అస్లాం, అఖిలేందర్, చంద్రశేఖర్, మంద రాము, రవి, సంతోష్‌తో పాటు పలువురు నాయకులు, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, యువజన నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గోవింద నామస్మరణతో మార్మోగిన కొండలయ్య గుట్ట!

- కలియుగ వైకుంఠంగా మారిన జగత్‌పల్లి గుట్ట!
- శ్రావణ మాస చివరి శనివారం.. పోటెత్తిన భక్తుల వెల్లువ!

వనపర్తి, సెప్టెంబరు 5 (ప్రజాజ్యోతి): కలియుగ వైకుంఠాన్ని తలపించేలా నుంచే భక్తుల రద్దీ పెరగడంతో ఆలయ ప్రాంగణం సందడిగా మారింది. గుట్ట దిగువన కొలువైన అభయాంజనేయస్వామిని తొలుత దర్శించుకున్న భక్తులు అనంతరం కొండలయ్య గుట్టపైకి 'ఏడుకొండలవాడా.. వెంకటరమణా.. గోవిందా.. గోవిందా..' అంటూ నామస్మరణ చేస్తూ భక్తులు గుట్ట ఎక్కారు. భక్తి పారవశ్యంతో నిర్వహించారు.

అన్నప్రసాద వితరణతో పునీతం జగత్‌పల్లి గ్రామానికి చెందిన దాత గట్టు నాయుడు ఆధ్వర్యంలో అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. భక్తి శ్రద్ధలతో సాగిన అన్నప్రసాద కార్యక్రమం క్షేత్రంలో ప్రత్యేక






పెద్దమందడి మండలం జగత్‌పల్లి కొండలయ్య గుట్టపై కొలువైన శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయం శనివారం భక్తజన సందోహంతో కిటకిటలాడింది. శ్రావణ మాసం చివరి శనివారం సందర్భంగా భక్తుల గోవింద నామస్మరణతో కొండలయ్య గుట్ట మార్మోగింది. జగత్‌పల్లి గ్రామంతో పాటు వనపర్తి మండలంలోని రాజనగరం, నాగవరం, రాజపేట, వనపర్తి పట్టణం తదితర ప్రాంతాల నుంచి వందలాది మంది భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ఉదయం సాగిన ఈ యాత్రలో కొండ ఎక్కే అలసటను సైతం మరిచి స్వామివారి దివ్యమంగళ రూపాన్ని దర్శించుకుని పులకించిపోయారు. భక్తుల కోలాహలం, గోవింద నామస్మరణతో కొండలయ్య క్షేత్రం చిన్న తిరుమలను తలపించింది. శ్రావణ మాసంలోని శనివారం రోజున శ్రీ వేంకటేశ్వరస్వామిని దర్శించుకుంటే పుణ్యఫలాలు లభిస్తాయని, కోరిన కోర్కెలు నెరవేరుతాయని భక్తుల విశ్వాసం. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు, సహస్రనామార్చనలు ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పెంటన్న యాదవ్, మాజీ సర్పంచులు మోహన్‌కుమార్ యాదవ్, నిరంజన్‌గౌడ్, నారాయణ యాదవ్, గ్రామ ప్రముఖులు బూరుగుపల్లి శ్రీనివాసరెడ్డి, జి. శ్రీనివాస యాదవ్, వార్డు సభ్యుడు మోజర్ల రాములు, కుమార్ యాదవ్, దత్తాత్రేయ రెడ్డి, కృష్ణసాగర్, సురేష్‌చారి, బుచ్చన్న నాయుడు, వెంకటేష్‌నాయుడు, తుప్పుడ భాస్కర్ యాదవ్, తిరుపతి నాయుడు, కృష్ణుడు, చంద్రుడు తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాల నిర్మూలనకు ఐరాస గుర్తింపు

- నవంబరు 27న అంతర్జాతీయ దినోత్సవం.. ఐరాస చారిత్రాత్మక నిర్ణయం
- రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ డైరెక్టర్ చిన్నమ్మ థామస్

వనపర్తి, సెప్టెంబరు 5 (ప్రజాజ్యోతి): బాల్య వివాహాల నివారణకు వనపర్తి జిల్లాలో పాఠశాలలు, పంచాయతీలు, గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ డైరెక్టర్ చిన్నమ్మ థామస్ తెలిపారు. బాల్య వివాహాల నిర్మూలనకు 'జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్' నేతృత్వంలో కొనసాగుతున్న ఉద్యమానికి ఐక్యరాజ్య సమితి అంతర్జాతీయ గుర్తింపు లభించింది. నవంబరు 27ను 'బాల్య దశలో జరిగే, బలవంతపు వివాహాల నిర్మూలన అంతర్జాతీయ దినోత్సవం' గా





ప్రకటిస్తూ ఐరాస తీసుకున్న నిర్ణయాన్ని వనపర్తిలో క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ డైరెక్టర్ చిన్నమ్మ థామస్ స్వాగతించారు. ఈ సందర్భంగా రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ డైరెక్టర్ చిన్నమ్మ థామస్ మాట్లాడుతూ.. బాల్య వివాహాల నివారణకు వనపర్తి జిల్లాలో పాఠశాలలు, పంచాయతీలు, గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బాల్య వివాహాల ముప్పులో ఉన్న కుటుంబాలను ప్రభుత్వ సంక్షేమ పథకాలతో అనుసంధానించడం, బడి మానేసిన పిల్లలను తిరిగి పాఠశాలల్లో చేర్పించడం, అవసరమైన సందర్భాల్లో చట్టపరమైన చర్యలు తీసుకోవడం ద్వారా వివాహాలను అడ్డుకున్నట్లు చెప్పారు. జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ వ్యవస్థాపకుడు భువన్ రిభు బాల్య వివాహాల నిర్మూలనకు ప్రత్యేక అంతర్జాతీయ దినోత్సవం కోసం చేపట్టిన ప్రచారానికి సియెర్రా లియోన్ నాయకత్వం వహించిందన్నారు. భారత్ సహా సుమారు 67 దేశాల మద్దతుతో నవంబరు 27ను అంతర్జాతీయ దినోత్సవంగా ప్రకటించాలంటూ ఐరాసకు తీర్మానం సమర్పించగా.. సెప్టెంబరు 4న ఆమోదం లభించిందన్నారు. దేశంలోని పలు రాష్ట్రాలు, 782 జిల్లాల్లో ప్రభుత్వ యంత్రాంగంతో కలిసి పనిచేస్తున్నాయన్నారు. సమిష్టి కృషితో ఇప్పటివరకు 5.50 లక్షలకు పైగా బాల్య వివాహాలను నివారించినట్లు జేఆర్సి తెలిపిందన్నారు.

తగ్గుతున్న బాల్య వివాహాలు జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే-5 (2019-21) ప్రకారం 20-24 ఏళ్ల మహిళల్లో 23.3 శాతం మందికి 18 ఏళ్లు నిండకముందే వివాహం జరిగిందనీ పేర్కొన్నారు. జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే-6 (2023-24)లో ఈ శాతం 20.1కు తగ్గిందనీ తెలిపారు. 2030 నాటికి బాల్య వివాహాలను పూర్తిగా నిర్మూలించాలన్న ప్రపంచ లక్ష్యానికి అనుగుణంగా ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు క్షేత్రస్థాయిలో మరింత సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని సంస్థ ప్రతినిధులు పేర్కొన్నారు.

## సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి వేడుకలు

గద్వాల ప్రజా జ్యోతి సెప్టెంబర్ 05: జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని డిసిసి ప్రజా బంగ్లాలో డిసిసి అధ్యక్షుడు రాజీవ్ రెడ్డి ఆదేశానుసారం భారత మాజీ రాష్ట్రపతి విద్యావేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ సెప్టెంబర్ 5వ తేదీ జయంతి సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. సర్వేపల్లి రాధాకృష్ణ విద్యారంగ అభివృద్ధికి, సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్రకు సర్వేపల్లి రాధాకృష్ణన్ అందించిన సేవలను మరువలేనివి అని వారు తెలిపారు.ఈ ఈ కార్యక్రమంలో డిసిసి జనరల్ సెక్రటరీ శెట్టి ఆత్మకూరు లక్ష్మణ్, మధు నాయుడు, టిపిసిసి సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ధరూర్ రవి,కొత్త గణేష్, జహంగీర్, మోహిన్, ఎండి. మహబూబ్, యోన,ఆనంద్ రాజ్,పరుశ తదితరులు ఉన్నారు.



# రైతుల భూములను లాక్కునే హక్కు కాంగ్రెస్‌కు లేదు..

-'భూభారతి' పేరుతో భూ హక్కులను హరిస్తున్నారు..
- డా. పగడాల కాళీ ప్రసాద్ రావు




**హనుమకొండ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 5 ప్రజాజ్యోతి :** రైతులు, పేదల భూ హక్కులను కాంగ్రెస్ ప్రభుత్వం కాలరాస్తోందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, పరకాల నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే డా. పగడాల కాళీ ప్రసాద్ రావు ఆరోపించారు. రైతుల భూములను 'నిషేధిత జాబితా'లో చేర్చి ఇబ్బందులకు గురిచేసే హక్కు ప్రభుత్వానికి లేదని స్పష్టం చేశారు. 'భూభారతి' రెవెన్యూ పోర్టల్‌లోని లోపాలు, సెక్షన్ 22ఏ పేరుతో సామాన్య రైతులు, పేదల భూములను నిషేధిత జాబితాలో చేర్చడాన్ని నిరసిస్తూ తెలంగాణ రాష్ట్ర బీజేపీ ఆధ్వర్యంలో హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద శుక్రవారం మహాధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తరతరాలుగా సాగు చేసుకుంటున్న, రిజిస్ట్రేషన్లు కలిగి ఉన్న భూములను సైతం 22ఏ జాబితాలో చేర్చి రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వ నిర్ణయాలతో భూములపై హక్కులు ఉన్నప్పటికీ వాటిని విక్రయించుకోలేక, అవసరాలకు రుణాలు పొందలేక రైతులు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 'భూభారతి' పేరుతో జరుగుతున్న భూ సమస్యలపై సమగ్ర విచారణ చేపట్టేందుకు అసెంబ్లీ హౌస్ కమిటీ ఏర్పాటు చేయాలని డా. కాళీ ప్రసాద్ రావు డిమాండ్ చేశారు. రైతులు, భూ బాధితులకు న్యాయం జరిగే వరకు బీజేపీ పోరాటం ఆపబోదని స్పష్టం చేశారు.

# "గురువులే భావితరాల శిల్పులు..

- విద్యార్థుల భవిష్యత్తుకు మార్గదర్శకులు"
- ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు..



**పరకాల, సెప్టెంబర్ 5 ప్రజాజ్యోతి :** ఎస్ఎఫ్ఐ పరకాల పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పరకాల పట్టణంలోని వివిధ పాఠశాలలు, కళాశాలలకు చెందిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కళ్యాణ్ మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు భావితరాలకు మార్గదర్శకులుగా నిలుస్తూ, విద్యార్థుల్లోని ప్రతిభను వెలికితీసి ఉన్నత స్థానాలకు చేరేలా తీర్చిదిద్దాలని అన్నారు. విద్యార్థులు సైతం ఉపాధ్యాయుల పట్ల గౌరవం, వినయంతో మెలుగుతూ వారి బోధనల ద్వారా జ్ఞానాన్ని పెంపొందించుకుని ఉన్నత స్థాయికి ఎదిగి గురువులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. పరకాల పట్టణంలోని శారద హైస్కూల్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల, లిటిల్ ఫ్లవర్ హైస్కూల్, చైతన్య మోడల్ స్కూల్, విద్యాలయ స్కూల్, ప్రభుత్వ పాఠశాల, మల్లారెడ్డి స్కూల్, సాహితి కళాశాల, చైతన్య స్కూల్ తదితర విద్యాసంస్థల ఉపాధ్యాయులను ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పరకాల మండల అధ్యక్షుడు బొచ్చు ఈశ్వర్, పట్టణ అధ్యక్షుడు బొజ్జ హేమంత్, పట్టణ కార్యదర్శి అఫ్రోజ్, పట్టణ ఉపాధ్యక్షుడు దొమ్మటి వినీత్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# 420 హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ వెయ్యి రోజుల దగా పాలనపై బిఆర్ఎస్ పోరుబాట



**నర్సంపేట సెప్టెంబర్ 5 (ప్రజా జ్యోతి) :** బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశానుసారం 1000 రోజుల కాంగ్రెస్ పాలనపై 4వ రోజు బగ్గుమన్న బీఆర్ఎస్ శ్రేణులు,యువత,విద్యార్థులు నర్సంపేట నియోజకవర్గ మండల కేంద్రంలో ఈ మోసపూరిత కాంగ్రెస్ ఏర్పడి 1000 రోజులు అయినా యువత కు విద్యార్థులకు ఇచ్చిన హామీ నెరవేర్చలేదు అని నిరసనగా నర్సంపేట చౌరస్తా లో విద్యార్థుల కోసం ధర్నాలో పాల్గొన్న మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు పరిశీలకులు ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి ఈ సందర్భంగా మాజీ మంత్రి వర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది.రేవంత్ ఇచ్చిన మోసపూరిత హామీలు జాబ్ క్యాలెండర్,స్కూటీలు,యూత్ డిక్లరేషన్,2లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి,ఫీజు రియంబర్స్ మెంట్, విద్యా భరోసా కార్డు పేరు మీద కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారం లోకి వచ్చింది.కాంగ్రెస్ ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయకుండా విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తూ కాలయాపన చేస్తుంది అని అన్నారు.పరిశీలకులు ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి మాట్లాడుతూ యూత్ డిక్లరేషన్ పేరుతో యువతకు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం,నేడు వాటిని అమలు చేయకుండా విద్యార్థులు,నిరుద్యోగ యువతను మోసం చేస్తుంది.జాబ్ క్యాలెండర్‌ను వెంటనే విడుదల చేయడంతో పాటు పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.అలాగే విద్యార్థులు, పాలిటెక్నిక్ విద్యార్థుల భవిష్యత్తును దెబ్బతీసే జీవో నెంబర్ 97ను వెంటనే రద్దు చేసి, విద్యారంగంలోని సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు.విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించకపోతే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మరింత పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపట్టి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ నాయకులు,యూత్ విద్యార్థి విభాగం శ్రేణులు పాల్గొన్నారు.



# హసన్‌పర్తిలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

13 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం





**హసన్‌పర్తి, సెప్టెంబర్ 5 (ప్రజాజ్యోతి) :** ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని మండల విద్యాశాఖ అధికారి ఏ. శ్రీనివాస్ అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని హసన్‌పర్తి మండల కేంద్రంలోని మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయ సమావేశ మందిరంలో శనివారం వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల స్థాయిలో ఎంపికైన 13 మంది ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఏ. శ్రీనివాస్ మాట్లాడుతూ.. విద్యార్థులను నిరంతరం గమనిస్తూ వారికి నాణ్యమైన విద్య అందించడంతో పాటు పాఠశాలల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారని ప్రశంసించారు. విద్యార్థుల ఉన్నత భవిష్యత్తుకు బాటలు వేయడంలో వారి పాత్ర అత్యంత కీలకమన్నారు.ముఖ్య అతిథిగా హాజరైన హసన్‌పర్తి పోలీసు ఇన్‌స్పెక్టర్ ఆకుల మహేందర్ మాట్లాడుతూ.. తాను ఈ స్థాయికి ఎదగడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో ఉందన్నారు. సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషిస్తున్నారని, వృత్తిపట్ల మరింత అంకితభావంతో పనిచేసి విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు మార్గనిర్దేశం చేయాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రమాదేవి, సంపత్, రవికుమార్, రవీందర్, ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు మధుకర్‌రెడ్డి, నరేష్, శ్రీనివాస్, పొన్నం చందర్, శ్రీ వర్ధన్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఉత్తమ ఉపాధ్యాయుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# యువతను నమ్మించి మోసం చేసిన కాంగ్రెస్..







- 1000 రోజుల దగా పాలనపై బీఆర్ఎస్ పోరుబాట..
- విద్యార్థులను అడ్డుకున్న పోలీసుల తీరుపై ఆగ్రహం..
- మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి.

**పరకాల సెప్టెంబర్ 5 ప్రజాజ్యోతి :** ఎన్నికల ముందు యువతకు ఎన్నో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం.. అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని గాలికొదిలేసిందని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి విమర్శించారు. విద్యార్థులు, నిరుద్యోగుల భవిష్యత్తుతో చెలగాటమాడుతున్న రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి యువత తగిన గుణపాఠం చెబుతుందని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల పాలనకు వ్యతిరేకంగా బీఆర్ఎస్ చేపట్టిన నిరసన కార్యక్రమాల్లో భాగంగా పరకాలలో నాలుగో రోజు భారీ ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ సెంటర్ నుంచి బస్టాండ్ వరకు ర్యాలీ కొనసాగి తిరిగి అంబేద్కర్ సెంటర్‌కు చేరుకుంది. వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థులు ర్యాలీలో పాల్గొని తమ మద్దతు తెలిపారు. అనంతరం అంబేద్కర్ సెంటర్‌లో ధర్నా నిర్వహించారు. ర్యాలీలో పాల్గొనేందుకు వస్తున్న పాలిటెక్నిక్ విద్యార్థులను పోలీసులు అడ్డుకోవడంపై చల్లా ధర్మారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులను చూస్తే ప్రభుత్వానికి ఎందుకంత భయమని ప్రశ్నించారు. ప్రశ్నించే గొంతులను అడ్డుకోవడం చేతగాని పాలనకు నిదర్శనమని విమర్శించారు.

**హామీలు ఎక్కడ రేవంత్‌రెడ్డి? :**

నిరుద్యోగులకు నెలకు రూ.4 వేల భృతి, తొలి ఏడాదిలో 2 లక్షల ఉద్యోగాలు, జాబ్ క్యాలెండర్, యూత్ కమిషన్, విద్యార్థులకు రూ.10 లక్షల వడ్డీలేని రుణాలు, విద్యార్థినులకు ఎలక్ట్రిక్ స్కూటీలు, రూ.5 లక్షల విద్యా భరోసా కార్డు వంటి హామీల పరిస్థితి ఏమిటని చల్లా ధర్మారెడ్డి ప్రశ్నించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు పెండింగ్‌లో ఉండటంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు.

**విద్యారంగానికి బీఆర్ఎస్ పెద్దపీట.. :**

బీఆర్ఎస్ హయాంలో విద్యారంగాన్ని బలోపేతం చేసేందుకు అనేక చర్యలు చేపట్టామని చల్లా ధర్మారెడ్డి తెలిపారు. గురుకులాలు, జూనియర్ కళాశాలలు, మైనార్టీ గురుకులాల ఏర్పాటు, 'మన ఊరు--మన బడి', 'మన బస్తీ--మన బడి' కార్యక్రమాల ద్వారా పాఠశాలల్లో మౌలిక వసతుల అభివృద్ధి చేపట్టామని పేర్కొన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు, మెడికల్ కాలేజీల ఏర్పాటు, విదేశీ విద్యానిధి పథకాల ద్వారా విద్యార్థులకు అండగా నిలిచామని తెలిపారు.

**జీఓ 97ను వెంటనే రద్దు చేయాలి.. :** పాలిటెక్నిక్ విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని జీఓ 97ను వెంటనే రద్దు చేయాలని చల్లా ధర్మారెడ్డి డిమాండ్ చేశారు. యువత భవిష్యత్తుతో ప్రభుత్వం ఆడుకుంటే బీఆర్ఎస్ చూస్తూ ఊరుకోదని, విద్యార్థులకు ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు ప్రజాక్షేత్రంలో ప్రభుత్వాన్ని నిలదీస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, యువజన నాయకులు, విద్యార్థులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పరకాలను అభివృద్ధి చేయాలి



- సీఎం సభకు రూ.30 లక్షలు ఖర్చు..
- పరకాల అభివృద్ధికి ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు
- మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో ప్రశ్నించిన ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి

**పరకాల సెప్టెంబర్ 05 ప్రజా జ్యోతి :** పరకాల పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలని వరంగల్ ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి పరకాలకు వచ్చిన సందర్భంగా మున్సిపాలిటీ నుంచి సుమారు రూ.30 లక్షలు ఖర్చు చేయడం వృథా అని ఆయన విమర్శించారు. ముఖ్యమంత్రి పర్యటనలో పరకాల అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు కేటాయించలేదని ఆరోపించారు.

మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో బీఆర్ఎస్ కౌన్సిలర్‌తో కలిసి పలు అంశాలను ప్రశ్నించినట్లు ఎమ్మెల్సీ తెలిపారు.

పట్టణంలోని 22 మంది కౌన్సిలర్లకు అభివృద్ధి పనుల కోసం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. అధికార పార్టీకి చెందిన కౌన్సిలర్లు సమావేశానికి హాజరు కాకపోవడం పట్ల ఆయన ప్రశ్నలు సంధించారు. అభివృద్ధి పనుల విషయంలో అధికార పార్టీ కౌన్సిలర్ల మధ్య పంపకాలపై ఏమైనా విభేదాలు తలెత్తాయా? అని ప్రశ్నించారు.

**పరకాలను జంక్షన్‌గా తీర్చిదిద్దాలి :**

గ్రీన్‌ఫీల్డ్ రోడ్డుకు ఎగ్జిట్ కనెక్షన్ కల్పించి పరకాలను ప్రధాన జంక్షన్‌గా అభివృద్ధి చేయాలని సమావేశంలో కోరినట్లు శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఈ ప్రతిపాదనకు పరకాల ఎమ్మెల్యే కూడా అంగీకారం తెలిపారని పేర్కొన్నారు.

**ఏఎంసీ మార్కెట్‌కు ఆధునిక హంగులు :**

పరకాల వ్యవసాయ మార్కెట్‌ను ఏ-1 మార్కెట్‌గా అభివృద్ధి చేయాలని, రైతుల కోసం కోల్డ్ స్టోరేజీ నిర్మించాలని కోరినట్లు తెలిపారు. ఈ అంశాలపై కూడా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారని చెప్పారు.

**100 పడకల ఆస్పత్రి ప్రారంభించాలి :**

పరకాలలో నిర్మించిన 100 పడకల ప్రభుత్వ ఆస్పత్రిని వెంటనే ప్రారంభించాలని ఎమ్మెల్సీ డిమాండ్ చేశారు.

నర్సంపేట తరహాలో పరకాలకు మెడికల్ కాలేజీ మంజూరు చేయాలని కోరారు. పరకాలకు గత వైభవాన్ని తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు.

ప్రస్తుతం అధికారంలో ఉన్న వారు ఎంత అభివృద్ధి చేస్తారో చేయాలని, రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చి పరకాలను మరింత అభివృద్ధి చేస్తుందని పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ దీప్తి రాకేష్ రావు, మాజీ కౌన్సిలర్ పాలకుర్తి గోపి, పాడి భగవాన్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సర్వేపల్లి రాధాకృష్ణన్ సేవలు చిరస్మరణీయం

**నర్సంపేట సెప్టెంబర్ 5 (ప్రజా జ్యోతి) :** నర్సంపేట భారత మాజీ రాష్ట్రపతి,ప్రముఖ తత్వవేత్త, విద్యావేత్త సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినాన్ని పురస్కరించుకొని దేశవ్యాప్తంగా, ముఖ్యంగా విద్యాసంస్థల్లో గురుపూజోత్సవ కార్యక్రమాలను ఘనంగా నిర్వహిస్తారని ప్రైవేట్ టీచర్స్ యూనియన్ వరంగల్ జిల్లా అధికార ప్రతినిధి సింగనబోయిన శ్రీశైలం తెలిపారు. ఈ సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు, ఉపాధ్యాయుల సేవలను గుర్తిస్తూ ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 5న ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించడం ఆయనకు ఇచ్చే గౌరవానికి ప్రతీక అని అన్నారు,సర్వేపల్లి రాధాకృష్ణన్ దేశానికి అందించిన సేవలు,విద్యారంగ అభివృద్ధికి చేసిన కృషి చిరస్మరణీయమని శ్రీశైలం పేర్కొన్నారు, తత్వశాస్త్రవేత్తగా, విద్యావేత్తగా, రాజనీతిజ్ఞుడిగా ఆయన భారతదేశ ఖ్యాతిని ప్రపంచస్థాయికి తీసుకెళ్లారని తెలిపారు. విద్యార్థుల్లో జ్ఞానం, నైతిక విలువలు, క్రమశిక్షణ పెంపొందించడంలోఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. ఉపాధ్యాయుల సేవలను సమాజం ఎల్లప్పుడూ గౌరవించాలని,విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే గురువులకు తగిన గుర్తింపు, గౌరవం లభించాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంగెం మండలం బాధ్యులు కొనుకటి రాజు, చేన్నారావు పేట మండలం బాధ్యులు మాదరపు శ్రీనివాస్,దుగ్గొండి మండలం బాధ్యులు బట్టు నాగ రాజు తదితరులు సర్వేపల్లి రాధాకృష్ణ చిత్ర పటనికి నివాళులు అర్పించారు



# సోదా పరామర్శ



**పరకాల సెప్టెంబర్ 5 ప్రజాజ్యోతి :** పరకాల మున్సిపల్ పరిధిలోని 22వ వార్డుకు చెందిన పరకాల గ్రామపంచాయతీ మాజీ రిటైర్డ్ బిల్ కలెక్టర్ అల్లం కేశవులు ఇటీవల గుండెపోటుతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు, సోదా రామకృష్ణ శనివారం కేశవులు కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా కేశవులు మృతికి సంతాపం వ్యక్తం చేస్తూ, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కేశవులు సేవలను గుర్తుచేసుకుంటూ, ఆయన మృతి కుటుంబానికి తీరని లోటని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ సమన్వయ కమిటీ సభ్యులు మార్క రఘుపతి గౌడ్, నల్లెల్ల అనిల్ కుమార్, ఏకు రాజు తదితరులు పాల్గొన్నారు.

# భీమారంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ వర్గాల బాహాబాహీ

పోటాపోటీ నినాదాలతో ఉద్రిక్తత..
రహదారిపై బైఠాయింపు




**హసన్‌పర్తి, సెప్టెంబరు 5 (ప్రజాజ్యోతి) :** హసన్‌పర్తి పరిధిలోని భీమారంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ కార్యకర్తల మధ్య శుక్రవారం ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భీమారం బస్టాండ్ వద్ద వెయ్యి రోజుల ప్రజాపాలన విజయోత్సవాలు నిర్వహించగా.. అదే ప్రాంతంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన చేపట్టారు. వెయ్యి రోజుల పాలనలో ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందంటూ బీఆర్ఎస్ కార్యకర్తలు నినాదాలు చేశారు. ఇరువర్గాలు ప్రక్కప్రక్కనే వేర్వేరుగా ఢీజే లు ఏర్పాటు చేసుకుని పోటాపోటీగా నినాదాలు చేయడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఈ క్రమంలో ఇరువర్గాల కార్యకర్తలు పరస్పరం ముందుకు దూసుకెళ్లి తోపులాటకు దిగారు.సమాచారం అందుకున్న హనుమకొండ ఏసీపీ నరసింహారావు ఆధ్వర్యంలో కేయుసి ఇన్‌స్పెక్టర్ రవికుమార్ సిబ్బందితో కలిసి ఘటనాస్థలికి చేరుకున్నారు. ఇరువర్గాలను చెదరగొట్టి పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు పోలీసులు తీవ్రంగా శ్రమించారు. అనంతరం ఇరువర్గాల కార్యకర్తలు జాతీయ రహదారిపై బైఠాయించడంతో కొద్దిసేపు వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది.

# గుండు సుధారాణికి టీఎన్జీవోస్ నేతల అభినందనలు..



**హనుమకొండ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 5 ప్రజాజ్యోతి :** నూతనంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన జీడబ్ల్యూఎంసీ చైర్‌పర్సన్ గుండు సుధారాణిని టీఎన్జీవోస్, ఉద్యోగ సంఘాల నేతలు అభినందించారు. హనుమకొండ ఉద్యోగ సంఘాల జేఏసీ చైర్మన్, టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో ఉద్యోగ సంఘాల నాయకులు కార్యాలయంలో గుండు సుధారాణిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమెకు పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. నూతన బాధ్యతల్లో ఆమె విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దాస్య నాయక్, టీఎన్జీవోస్ జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య, అసోసియేట్ అధ్యక్షుడు పుల్లూరు వేణుగోపాల్, గౌరవ అధ్యక్షుడు శ్యాంసుందర్, జిల్లా నాయకులు కలకోట్ల భరత్, ప్రణయ్, పృథ్వీ, రమేష్, వెంకటస్వామి, శ్రీనివాస్, ఆకుల సుధాకర్, అలీం, శ్రీధర్, సిద్ధార్థ తదితరులు పాల్గొన్నారు.

# సునీతకు మానవ హక్కుల ఫోరమ్‌లో కీలక బాధ్యత



**హసన్‌పర్తి, సెప్టెంబరు 5 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ మానవ హక్కుల ఫోరమ్ హనుమకొండ జిల్లా కార్యవర్గ సభ్యురాలిగా సంటి సునీత నియమితులయ్యారు. ఈ మేరకు ఫోరమ్ అధ్యక్షురాలు డాక్టర్ వ్యాసభట్ శ్రీవాణి ప్రకటించారు. తనకు అప్పగించిన బాధ్యతపై సునీత మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన అధ్యక్షురాలు డాక్టర్ వ్యాసభట్ శ్రీవాణికి, నియామకానికి కృషి చేసిన డాక్టర్ సత్యనారాయణ దేవరకొండకు కృతజ్ఞతలు తెలిపారు. మానవ హక్కుల పరిరక్షణకు శక్తిమేరకు కృషి చేస్తామని, బాధితులకు అండగా నిలిచి వారికి న్యాయం జరిగేలా పనిచేస్తామని పేర్కొన్నారు.ఫోరమ్ అభివృద్ధికి కృషి చేస్తామని, హక్కులకు భంగం కలిగిన ప్రతిసారీ సంస్థ తరఫున గట్టిగా స్పందిస్తామని తెలిపారు. ఈ బాధ్యత సామాజిక బాధ్యతను మరింత పెంచిందన్నారు. నూతనంగా నియమితులైన సునీతకు ట్రస్టు సభ్యులు, స్థానిక ప్రముఖులు, సామాజిక కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు.

## వెంపటిలో స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేసిన గ్రామ సర్పంచ్



**తుంగతుర్తి, సెప్టెంబర్ 5, (ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందించే పలు సంక్షేమ పథకాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ తప్పట్ల ఎల్లయ్య అన్నారు. శనివారం మండల పరిధిలోని వెంపటి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ తప్పట్ల ఎల్లయ్య లబ్ధిదారులకు కార్డులు పంపిణీ చేసి మాట్లాడారు..రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.లబ్ధిదారుల పూర్తి వివరాలతో కూడిన స్మార్ట్ రేషన్ కార్డును ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. స్మార్ట్ కార్డులు పొందిన లబ్ధిదారులు రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్డుల పంపిణీ తో అర్హులైన కుటుంబాలకు సంక్షేమ పథకాలు మరింత సులభంగా అందే అవకాశం ఉందని గ్రామస్తులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ దాసరి మంజుల రామచంద్రు,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు మాదరబోయిన రవి, వార్డు సభ్యులు ఏర్పుల మహేష్, పుల్లూరు సాయమ్మ, పులిగుజ్జ నరసయ్య, మూరగుండ్ల వీరయ్య, సింగిల్ విండో డైరెక్టర్ పులిగుజ్జ యాకయ్య, మాజీ సర్పంచ్ లు అబ్బగాని పద్మ సత్యనారాయణ గౌడ్, తునికి సాయిలు, కొండగడుపుల నాగయ్య,కొండ వెంకన్న,ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు తప్పట్ల శంకర్, దాయం ఝాన్సీ రాజిరెడ్డి, యామగాని బిక్షం, భాష బోయిన వెంకన్న, కొండ వెంకన్న, పూల్లూరు రమేష్,దేవరపు రమేష్, డీలర్లు అబ్బ గాని రాణి, పుల్లూరు వేణు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## అజోల్లా సాగుపై రైతులకు అవగాహన



**గరిడేపల్లి, సెప్టెంబర్ 05(ప్రజా జ్యోతి) :** అజోల్లా సాగు ప్రయోజనాలపై రైతులకు అవగాహన కల్పించారు.గరిడేపల్లి మండలం కీతవారిగూడెంలో (సిహెచ్ఎస్ డి)సెయింట్ థెరిస్సా కాలేజ్ ఫర్ ఉమెన్, ఏలూరు విద్యార్థినులు, శ్రీ అరబిందో కృషి విజ్ఞాన కేంద్రం (కేవికే), గడ్డిపల్లి ఆధ్వర్యంలో రావేలో భాగంగా కార్యక్రమం నిర్వహించారు. అజోల్లాను వరి వంటి పంటల్లో జీవ ఎరువుగా వినియోగించడం ద్వారా నేల సారాన్ని పెంచడంతో పాటు రసాయన ఎరువుల వినియోగా న్ని తగ్గించుకోవచ్చని వివరించారు. పశువులకు అజోల్లాను పోషకాహారంగా అందించడం వల్ల కలిగే ప్రయోజనాలను కూడా తెలిపారు.ఆధునిక, సేంద్రియ వ్యవసాయ పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించడమే కార్యక్రమం ఉద్దేశ్యమని పేర్కొన్నారు.

## మండల అధ్యాపకుడికి రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు





**మునగాల సెప్టెంబర్ 05 (ప్రజజ్యోతి) :** ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇబ్రహీంపట్నంలో పనిచేస్తున్న మునగాల మండలం, రేపాల గ్రామానికి చెందిన అర్థశాస్త్ర విభాగ అధ్యాపకుడు డాక్టర్ సోమపంగు రమేష్ 2026 సంవత్సరానికి గాను ప్రతిష్టాత్మక రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారానికి ఎంపి కయ్యారు. ఈ పురస్కారాన్ని డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి అయిన ఉపాధ్యాయ దినోత్స వాన్ని పురస్కరించుకొని కొడంగల్‌లో ఈరోజు ఈ అవార్డును తీసుకున్నారు ఎంపికైన వారికి ప్రశంసా పత్రం, శాలువా మరియు పదివేల రూపాయల నగదు బహుమతి అందించారు. ఈ సందర్భంగా విద్యాశాఖలో ఈ అవార్డు ఎంపికకు అనేక ప్రమాణాలు పాటిస్తారని ఉదాహరణకు విద్యార్థులు ఉత్తీర్ణత శాతం, డిగ్రీ అనంతరం వారి విద్యా మరియు ఉద్యోగ అవకాశాలు, వారు సాధించిన విజయాలు, అవార్డు గ్రహీత రచించిన గ్రంథాలు, జాతీయ మరియు అంతర్జాతీయ సదస్సుల్లో పత్రికల్లో ప్రచురింపబడిన వ్యాసాలు, పెటెంట్లు కళాశాలలో నిర్వహించిన ఎన్ఎస్ఎస్, కళాశాల అభివృద్ధిలో భాగస్వామ్యం, స్వచ్ఛభారత్ పర్యావరణ పరిరక్షణ, చెట్లను నాటించడం మరియు ఇతర బాధ్యతలు ఆధారంగా అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారిని ఎంపిక చేస్తారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా అవార్డు సాధించిన డాక్టర్ రమేష్ ను రేపాల గ్రామ సర్పంచ్ మొగిలిచర్ల సత్యనారాయణ అభినందించారు. అలాగే మాది ఎంప్లాయిస్ ఫెడరేషన్ నాయకులు డాక్టర్ కత్తి వెంకటేశ్వర్లు అభినందించారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత రమేష్ మాట్లాడుతూ చిన్నతనం నుండి పేదరికంతో అనేక కష్టనష్టాలు ఎదుర్కొని తన విద్యాభ్యాసాన్ని పూర్తి చేశారని తెలియజేశారు. విద్యతోనే అనేక సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని తెలుసుకొని విద్యాభివృద్ధిలో అనేక మైలురాళ్లను అధిగమించి రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు రావడం తన బాధ్యతను మరింత పెంచిందని డాక్టర్ సోమపంగు రమేష్ తెలియజేశారు.

## విద్యాజ్ఞానంతో మనిషిని ఉన్నతంగా తీర్చిదిద్దేది గురువే - ఎమ్మెల్సీ శంకర్ నాయక్

**- టీచర్స్ డే సందర్భంగా ఉపాధ్యాయులకు ఘన సన్మానం**



**మిర్యాలగూడ, సెప్టెంబర్ 05, (ప్రజాజ్యోతి) :** విద్య జ్ఞానంతో మనిషిని ఉన్నతంగా తీర్చిదిద్దటంలో గురువుల పాత్ర కీలకమని ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా శనివారంమిర్యాలగూడ ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి, ఉపాధ్యాయులతో కలిసి జ్యోతి వెలిగించి ఘనంగానివాళులర్పించారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు అందిస్తున్న సేవలను కొనియాడారు."గురుర్ బ్రహ్మ, గురుర్ విష్ణుః, గురుర్ దేవో మహేశ్వరః" అనే శ్లోకాన్ని ప్రస్తావిస్తూ, గురువు దేవుడితో సమానమని, విద్యార్థులకు జ్ఞానాన్ని అందించి వారిని ఉన్నత స్థాయికి తీసుకెళ్లడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో గొప్పదని ఎమ్మెల్సీ శంకర్ నాయక్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ ధర్మనాయక్, హెడ్‌మాస్టర్ లాలునాయక్, ఉపాధ్యాయులు, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సిరెడ్డి, 5వ వార్డు ఇన్‌చార్జి కేతావత్ జవహర్ నాయక్, కాంగ్రెస్ నాయకులు కొమ్ము దాసు, కొండా లక్ష్మణ్, ప్రవీణ్, బొంగర్ల వినోద్, వేణు, సైదులు, అభి, శివ, దైద, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సేవలు సమాజానికి మార్గదర్శకం

**- ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ - ఉపాధ్యాయులకు ఘన సన్మానం**



**మిర్యాలగూడ, సెప్టెంబర్ 05, (ప్రజాజ్యోతి) :** ఉపాధ్యాయుల సేవలు సమాజానికి మార్గదర్శకం అని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బి ఎల్ ఆర్) అన్నారు.

డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ 138వ, జయంతిని పురస్కరించుకొని నిర్వహించేఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా శనివారం మిర్యాలగూడ పట్టణం లోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల దినోత్సవ వేడుకలను ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.



ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాఠశాలలోని ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి, ఉపాధ్యాయుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.విద్యార్థుల భవిష్యత్తును తీర్చిది ద్దడంలోఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని, సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులు అందిస్తున్న సేవలు అమూల్యమైనవని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులకు కేవలం పాఠ్యాంశాలను బోధించడం మాత్రమే కాకుండా, క్రమశిక్షణ, విలువలు, బాధ్యతా యుతమైన పౌరులుగా ఎదగడానికిఅవసరమైన మార్గనిర్దేశంచేయడంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు.ప్రత్యేకంగా బాలికల పాఠశాలలో పనిచేస్తున్నఉపాధ్యాయుల బాధ్యత మరింత గొప్పదన్నారు. ఎందుకంటే ఒక బాలిక చదువుకుంటే ఒక కుటుంబంఎదుగుతుంది.ఒక బాలిక ఉన్నతంగా ఎదిగితే ఒక తరం మారుతుంది. విద్యావంతురాలైన ఒక మహిళ సమాజాన్ని మార్చగలదన్నారు. అందుకే ఈ పాఠశాలలో చదువుతున్న ప్రతి బాలికలో నేను ఒక భవిష్యత్తు డాక్టర్‌ను, ఇంజనీర్‌ను, ఉపాధ్యాయురాలిని, శాస్త్రవేత్తను, పోలీస్ అధికారిణిని, ఐఏఎస్ అధికారిణిని, ప్రజాప్రతినిధిని చూడాలనుకుంటున్నాను అని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ ఆదర్శాలను స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ, వారి ఉజ్వల భవిష్యత్తు కోసం కృషి చేస్తున్న ప్రతి ఒక్క ఉపాధ్యాయుడికి ఉపాధ్యాయుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎం ఇ ఓ ధర్మా నాయక్,కౌన్సిలర్ దైద సోమ సుందర్, పాఠశాలఉపాధ్యాయులు, సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## స్మార్ట్ రేషన్ కార్డుల ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే








**కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు మాదరబోయిన రవి**

**తుంగతుర్తి, సెప్టెంబర్ 5,(ప్రజా జ్యోతి) :** అర్హులైన ప్రతి ఒక్కరికి స్మార్ట్ రేషన్ కార్డులు అందించడం సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వ ఘనత అని వెంపటి గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాదరబోయిన రవి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని వెంపటి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ శాఖ అధ్యక్షుడు మాదరమైన రవి కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి లబ్ధిదారులకు పంపిణీ చేసి మాట్లాడారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల కాలంలో పేదలకు రేషన్ కార్డులు ఇవ్వలేదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి స్మార్ట్ రేషన్ కార్డులు మంజూరు చేసింది అన్నారు.

రాష్ట్రంలో పేదలు తిండి కోసం ఇబ్బంది పడకూడదని ఉద్దేశంతో సీఎం రేవంత్ రెడ్డి సన్న బియ్యం పథకాన్ని తీసుకొచ్చారని తెలిపారు.

ప్రభుత్వానికి రుణపడి ఉంటాం స్మార్ట్ కార్డులు పొందిన లబ్ధిదారులు

గత కొన్నేళ్లుగా పేదలకు రేషన్ కార్డులు రాలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు ఇవ్వడంతో పాటు సన్న బియ్యం కూడా అందిస్తుందని పలువురు మహిళలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వం పట్ల కృతజ్ఞతలు తెలుపుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే మందుల సామేల్ పది కాలాలపాటు చల్లగా ఉండాలని ఆకాంక్షించారు. కాంగ్రెస్ పార్టీ వార్డు సభ్యులు ఏర్పుల మహేష్, పులిగుజ్జ నరసయ్య, మూరగుండ్ల వీరయ్య, సింగిల్ విండో డైరెక్టర్ పులిగుజ్జ యాకయ్య, మాజీ సర్పంచ్ అబ్బగాని పద్మ సత్యనారాయణ గౌడ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు తప్పట్ల శంకర్, దాయం ఝాన్సీ రాజిరెడ్డి, యామగాని బిక్షం, కొండ వెంకన్న,భాష బోయిన వెంకన్న, కొండ వెంకన్న, పూల్లూరు రమేష్,దేవరపు రమేష్,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ నిధులు వెంటనే విడుదల చేయాలి

**- జాబ్ క్యాలెండర్, యూత్ డిక్లరేషన్ హామీలను అమలు చేయాలి**

**- 1,000 రోజుల కాంగ్రెస్ పాలనపై విద్యార్థులు, యువత మహా నిరసన**

**- దేవరకొండలో భారీ ర్యాలీ, మహాధర్నాలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్**






**దేవరకొండ, సెప్టెంబర్ 05, (ప్రజా జ్యోతి) :** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1,000 రోజులు పూర్తవుతున్నా విద్యార్థులు, నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేస్తోందని దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ ఆరోపించారు. విద్యార్థులు, యువత సమస్యల పరిష్కారం కోసం శనివారం దేవరకొండ పట్టణంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల నుంచి ప్రారంభమైన ర్యాలీ బస్‌స్టాండ్ వరకు కొనసాగగా, అనంతరం అక్కడ మహాధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రమావత్ రవీంద్ర కుమార్ పాల్గొని మాట్లాడారు....కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులకు, విద్యార్థులకు తీవ్ర అన్యాయం చేస్తోందని ఆయన అన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ నిధులు విడుదల కాక వేలాది మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థుల చదువులు మధ్యలోనే ఆగిపోయే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. నిరుద్యోగులకు ప్రభుత్వం రూ.8,832 కోట్లు బాకీ పడిందని, వెంటనే ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

కరోనా కష్టకాలంలోనూ బీఆర్ఎస్ ప్రభుత్వం ఏటా సుమారు రూ.2 వేల కోట్లను ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం ఖర్చు చేసిందని, పదేళ్లలో సుమారు రూ.20 వేల కోట్లు వెచ్చించి పేద విద్యార్థులకు ఉన్నత విద్య అందేలా చర్యలు తీసుకుందని రవీంద్ర కుమార్ పేర్కొన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టిన ఫీజు బకాయిలను సైతం బీఆర్ఎస్ ప్రభుత్వమే చెల్లించిందని అన్నారు. నేడు ఫీజులు అందక రాష్ట్రవ్యాప్తంగా అనేక ప్రైవేట్ డిగ్రీ కాలేజీలు మూతపడే పరిస్థితి ఏర్పడిందని ఆరోపించారు. విద్యాశాఖ మంత్రిగా ఉన్న సమయంలో రాష్ట్రంలో విద్యా ప్రమాణాలు పెంచామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పడం హాస్యాస్పదమని రవీంద్ర కుమార్ అన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు మూసివేయడం, గురుకులాల్లో విద్యార్థుల సమస్యలు, మరణాలు చోటుచేసుకోవడం, విద్యార్థులు తమ సమస్యల పరిష్కారం కోసం రోడ్లపైకి రావడం విద్యా ప్రమాణాల పెంపునకు నిదర్శనమా అని ప్రశ్నించారు. విద్యా సంవత్సరం ప్రారంభమై నెలలు గడుస్తున్నా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు కనీసం యూనిఫాంలు కూడా సకాలంలో అందించలేని పరిస్థితి నెలకొందని విమర్శించారు.పాలిటెక్నిక్ విద్యార్థులు తమ సమస్యల పరిష్కారం కోసం ఆందోళనలు చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అన్నారు. పాలిటెక్నిక్ విద్యార్థులకు సమస్యగా మారిన జీవో నంబర్ 97ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కేవలం రూ.5 వేల ఫీజుతో మూడేళ్లలో పూర్తయ్యే పాలిటెక్నిక్ విద్యను స్కిల్ యూనివర్సిటీ, పీపీపీ మోడల్ పేరుతో ప్రైవేటుపరం చేసే ప్రయత్నాలను ప్రభుత్వం విరమించుకోవాలని అన్నారు. ఇంజనీరింగ్ విద్యార్థులపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని పేర్కొన్నారు.

ఉస్మానియా యూనివర్సిటీకి రూ.1,000 కోట్లు ఇస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చినా ఇప్పటి వరకు అమలు చేయలేదని రవీంద్ర కుమార్ అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పాలిటెక్నిక్ విద్యను ప్రోత్సహించడంతో పాటు ప్రతి జిల్లాకు మెడికల్ కాలేజీ ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకున్నామని గుర్తుచేశారు.ఉద్యోగాల విషయంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులను మభ్యపెడుతోందని రవీంద్ర కుమార్ విమర్శించారు. మొదటి ఏడాదిలోనే 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చి, ఖాళీల వివరాలు కూడా స్పష్టంగా లేని జాబ్ క్యాలెండర్‌ను అసెంబ్లీలో విడుదల చేశారని, అది జాబ్ క్యాలెండర్ కాదు.. జాబ్‌లెస్ క్యాలెండర్ అని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం 1.62 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటి వరకు సుమారు 16--17 వేల ఉద్యోగాలకే పరిమితమైందని ఆరోపించారు.కేసీఆర్ ప్రభుత్వం ఉన్న సమయంలోనే గ్రూప్-1 నోటిఫికేషన్ ఇచ్చామని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఉద్యోగాల పేరుతో నిరుద్యోగులను మభ్యపెడుతోందని అన్నారు. ఎన్నికల సమయంలో నిరుద్యోగులకు నెలకు రూ.4,000 నిరుద్యోగ భృతి ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 1,000 రోజులు పూర్తయినా ఒక్క నిరుద్యోగికైనా ఆ భృతి అందించిందా అని ప్రశ్నించారు. ఆడపిల్లలకు స్కూటీలు ఇస్తామని, మహిళలకు నెలకు రూ.2,500, అవ్వాతాతలకు రూ.4,000 పెన్షన్, పెళ్లికి తులం బంగారం ఇస్తామని ఇచ్చిన హామీల పరిస్థితి ఏమైందని నిలదీశారు. జాబ్ క్యాలెండర్, యూత్ డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అశోక్‌నగర్, దిల్‌సుఖ్‌నగర్, సరూర్‌నగర్ ప్రాంతాల్లోని నిరుద్యోగులతో సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ చర్చకు సిద్ధమా అని రవీంద్ర కుమార్ సవాల్ విసిరారు.

కాంగ్రెస్ నాయకులు కేసీఆర్ రాజీనామా చేయాలని రోడ్లపై ర్యాలీలు చేయడం కాదని, దమ్ముంటే ఎన్నికల హామీల అమలు, ఫీజు రీయింబర్స్‌మెంట్, నిరుద్యోగ భృతి కోసం సీఎం రేవంత్ రెడ్డి ఇంటి ముందు ర్యాలీలు నిర్వహించాలని అన్నారు.ఆరు గ్యారెంటీల అమలులో పూర్తిగా విఫలమైన సీఎం రేవంత్ రెడ్డి నైతిక బాధ్యత వహిస్తూ తన పదవికి రాజీనామా చేయాలని రమావత్ రవీంద్ర కుమార్ డిమాండ్ చేశారు. విద్యార్థులు, నిరుద్యోగుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించకపోతే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. నిరుద్యోగ భృతి, ఉద్యోగాల భర్తీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ నిధుల విడుదలతో పాటు విద్యా రంగ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తామని తెలిపారు.గద్దెనెక్కి 1,000 రోజులైనా నిరుద్యోగ భృతి ఇవ్వకుండా నిరుద్యోగులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎక్కడికక్కడ గల్లా పట్టి నిలదీయాలని ఆయన విద్యార్థులు, యువతకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతావత్ బిల్యా నాయక్, పల్లా ప్రవీణ్ రెడ్డి, మండల అధ్యక్షుడు టీవీఎన్ రెడ్డి, బీఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేముల రాజు, బీఆర్ఎస్వీ నియోజకవర్గ అధ్యక్షుడు బొడ్డుపల్లి కృష్ణ, ఇస్లావత్ అభిషేక్, మండల అధ్యక్షుడు పాత్లవత్ లక్ష్మణ్, కౌన్సిలర్లు పొట్ట మురళి, పొట్ట మధు, సర్పంచులు హరికృష్ణ, కిషన్, వెంకటేష్, ఇలియాస్ పటేల్, వాజిద్ పాషా, ముదిగొండ హరిదాస్, షేక్ జమీర్ బాబా, సయ్యద్, షేక్ ఇస్మాయిల్,పగిడిమర్రి సతీష్,ఎర్ర విజయ్, పుణ్యమూర్తి లింగం,పంది హరికృష్ణ,మూడవత్ రుప్లా, చాట్ల ప్రశాంత్, కొమ్ము ఉదయ్, తరి గోవర్ధన్, బత్తుల ఆంజనేయులు, అశోక్, శివ, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## పోలేపల్లి ఎక్స్ రోడ్డు వద్ద ఘనంగా ఉచిత మెగా హెల్త్ క్యాంప్ ప్రారంభం

**బిఆర్ఎస్ నాయకుడు వడ్త్య రమేష్ ఆధ్వర్యంలో మహిళల కోసం ప్రత్యేకంగా ఉచిత రొమ్ము క్యాన్సర్ పరీక్షల కేంద్రం ఏర్పాటు**









**దేవరకొండ, సెప్టెంబర్ 05, (ప్రజా జ్యోతి) :** దేవరకొండ నియోజకవర్గం పోలేపల్లి ఎక్స్ రోడ్డు వద్ద బిఆర్ఎస్ పార్టీ దేవరకొండ నియోజకవర్గ నాయకుడు వడ్త్య రమేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా హెల్త్ క్యాంప్ మహిళల ఉచిత రొమ్ము క్యాన్సర్ల పరీక్ష కేంద్రం ఘనంగా నిర్వహించబడింది.ఈ ఉచిత వైద్య శిబిరాన్ని చందంపేట మండల పిఏసిఎస్ చైర్మన్ జ్వాల నరసింహ రెడ్డి, బిఆర్ఎస్ నాయకుడు వడ్త్య రమేష్, ఉమ్మడి చందంపేట మండలం మాజీ ఎంపీపీ లోకసాని తిరుపతన్న, డిండి మండలం మాజీ జడ్పీటీసీ సభ్యులు రాఘవ చారి, మాజీ జడ్పిటిసి సలహాదారులు మోహన్ కృష్ణ, మాజీ ఎంపీపీ నున్సవాత్ పార్వతీ - చందు నాయక్, పోలేపల్లి సర్పంచ్ శ్రీను, పార్వతీ దేవి హెల్పింగ్ హ్యాండ్స్ అధ్యక్షులు హరీష్ వంగల, మరియు ఆర్.కె. ముఖ్య అతిథులుగా హాజరై రిబ్బన్ కట్ చేసి అధికారికంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా శిబిరానికి విచ్చేసిన ముఖ్య అతిథులను బిఆర్ఎస్ నాయకుడు వడ్త్య రమేష్ శాలువాలతో ఘనంగా సత్కరించారు. మహిళల్లో వచ్చే రొమ్ము క్యాన్సర్‌ను ప్రాథమిక దశలోనే గుర్తించి తగిన వైద్య సలహాలు అందించేందుకు ఈ ఉచిత స్క్రీనింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో పోలేపల్లి మాజీ సర్పంచ్ మహేష్, నోముల మహేష్, అజ్మాపురం మాజీ సర్పంచ్ రామకృష్ణ, జవహర్ లాల్, ఘనపురం శంకర్, నరసింహ, విజయ్, బాలాజీ, అరుణ్, వెంకటేష్, కోటేష్, హరిబాబు, జగన్, శరత్, శ్రీను, వెంకులు, తిరుపతి రెడ్డి, దినేష్, ఉప సర్పంచ్ రమేష్ తదితర స్థానిక నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ పైపుల లీకేజీలు.. తాగునీటికి ఇబ్బందులు

★ అధికారుల నిర్లక్ష్యంతో నీరు వృథా అవుతోందని లింబూర్ గ్రామస్థుల ఆవేదన

**డోంగ్లి సెప్టెంబర్. 05 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి జిల్లా డోంగ్లి మండల కేంద్రంలోని లింబూర్ గ్రామంలో మిషన్ భగీరథ నీటి సమస్య తీవ్రంగా మారిందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మిషన్ భగీరథ పైపులైన్లకు తరచూ లీకేజీలు ఏర్పడుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని వారు ఆరోపిస్తున్నారు. గ్రామంలోని పలు ప్రాంతాల్లో పైపులు లీకేజీ కావడంతో విలువైన మిషన్ భగీరథ నీరు రోడ్లపైకి వచ్చి వృథాగా పోతోందని ప్రజలు చెబుతున్నారు. ఒకవైపు గ్రామంలోని కొన్ని ప్రాంతాలకు సక్రమంగా మిషన్ భగీరథ నీరు అందక ప్రజలు ఇబ్బందులు పడుతుండగా, మరోవైపు సరఫరా అవుతున్న నీరు పైపుల లీకేజీల కారణంగా వృథా అవుతోందని వాపోతున్నారు. నీటి సరఫరా సమయంలో లీకేజీల ద్వారా పెద్ద మొత్తంలో నీరు వృథాగా పోతున్నప్పటికీ సంబంధిత అధికారులు సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడం లేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. పలుమార్లు సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం కనిపించడం లేదని వారు పేర్కొంటున్నారు. గ్రామంలో ఎక్కడెక్కడ పైపుల లీకేజీలు ఉన్నాయో గుర్తించి వెంటనే మరమ్మతులు చేపట్టి, ప్రతి కుటుంబానికి సక్రమంగా మిషన్ భగీరథ నీరు అందించాలని డిమాండ్ చేస్తున్నారు. పైపుల లీకేజీలపై తక్షణమే స్పందించి నీటి వృథాను అరికట్టడంతో పాటు, తాగునీటి సరఫరాలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని లింబూర్ గ్రామస్థులు సంబంధిత అధికారులను కోరుతున్నారు.





## హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

★ నిరుద్యోగులు, విద్యార్థులతో భారీ ర్యాలీ ★ విద్యార్థుల భవిష్యత్‌తో ప్రభుత్వం చెలగాటమాడొద్దు

★ ఫీజు రీయింబర్స్‌మెంట్, రెండు లక్షల ఉద్యోగాలు, జాబ్ క్యాలెండర్ హామీ ఏమైంది?

**డిచ్ పల్లి ప్రజాజ్యోతి సెప్టెంబర్ 5** డిచ్ పల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 100 రోజులు పూర్తయిన సందర్భంగా ఇచ్చిన హామీలు 1000 రోజులు అయినా అమలు కాలేదంటూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఫీజురీయింబర్స్‌మెంట్ జాబ్ క్యాలెండర్, యువత డిక్లరేషన్, యువతతో ర్యాలీ నిర్వహించారూ ఈ సందర్భంగా నిజామాబాద్ రూరల్ ఇన్చార్జ్ బాజిరెడ్డి జగన్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను ఇప్పటికీ పూర్తిస్థాయిలో అమలు చేయలేదని ఆరోపించారు. విద్యార్థులు, నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.

**ఫీజు రీయింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలి..**

ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు సకాలంలో విడుదల కాకపోవడంతో విద్యార్థులు, తల్లిదండ్రులు ఇబ్బందులు పడుతున్నారని జగన్‌మోహన్ అన్నారు. పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేసి విద్యార్థుల చదువులకు ఆటంకం లేకుండా చూడాలని కోరారు.

**రెండు లక్షల ఉద్యోగాల హామీ అమలు చేయాలి..**

నిరుద్యోగ యువతకు రెండు లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని ఇచ్చిన హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకోవాలని ఆయన అన్నారు. ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న యువతకు ప్రభుత్వం స్పష్టమైన భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు.



**జాబ్ క్యాలెండర్ ఎక్కడ?**

ప్రతి సంవత్సరం ఉద్యోగ నియామకాలకు సంబంధించి జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం దానిని సమర్థవంతంగా అమలు చేయాలని జగన్‌మోహన్ అన్నారు. ఖాళీగా ఉన్న పోస్టులను గుర్తించి పారదర్శకంగా నియామక ప్రక్రియ చేపట్టాలని కోరారు.

**విద్యార్థులకు స్కూటీల హామీని నెరవేర్చాలి..**

కాలేజీ విద్యార్థులకు స్కూటీలు అందిస్తామని ఇచ్చిన హామీని కూడా ప్రభుత్వం ఇప్పటివరకు అమలు చేయలేదని ఆయన ఆరోపించారు. విద్యార్థినుల ప్రయాణ ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని హామీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.

**విద్యార్థులు, యువతను మోసం చేయొద్దు..**

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేయడం సరికాదని బాజిరెడ్డి జగన్‌మోహన్ అన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, రెండు లక్షల ఉద్యోగాలు, జాబ్ క్యాలెండర్, విద్యార్థులకు స్కూటీలు వంటి హామీలపై ప్రభుత్వం వెంటనే కార్యాచరణ ప్రకటించాలని డిమాండ్ చేశారు. హామీల అమలు కోసం విద్యార్థులు, నిరుద్యోగ యువత తరపున బీఆర్ఎస్ నిరంతరం ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తుందని జగన్‌మోహన్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు చక్కరిగుండ కృష్ణ, నీరెడ్డి పద్మారావు, నల్లవెల్లి సాయిలు, మాజీ జెడ్పిటిసి లక్ష్మీనరసయ్య, సర్పంచులు యూసుఫ్ గంగారం లింగం యాదవ్ అంజయ్య యువకులు గోపి చరణ్ నవీన్ నవనీత్ రెడ్డి నాయకులు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ బి ఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు మాజీ సర్పంచులు మాజీ ఉపసర్పంచ్ పాల్గొన్నారు.



## సత్యశోధక్ పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

★ విద్యార్థులే ఉపాధ్యాయులుగా స్వయం పాలన దినోత్సవం ★ 62 మంది విద్యార్థులు టీచర్లుగా బాధ్యతలు

**సిరికొండ, ప్రజా జ్యోతి** సిరికొండ మండల కేంద్రంలోని సత్యశోధకు పాఠశాలలో విద్యార్థుల జీవితాలను సరైన దిశలో నడిపిస్తూ, వారిని సమాజానికి బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని, విద్యార్థుల భవిష్యత్తుకు గురువులే మార్గదర్శకులు అని సత్యశోధక్ పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య అన్నారు. భారత మాజీ రాష్ట్రపతి, భారత రత్నహో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి, ఉపాధ్యాయ దినోత్సవాన్ని మరియుహోవిశ్వమాత నోబెల్ శాంతి గ్రహీత, భారత రత్నహో మదర్ థెరిస్సా వర్ధంతి సందర్భంగా నేడు సత్యశోధక్ పాఠశాలలోహోప్రిన్సిపల్ ఆర్. నర్సయ్య ఉపాధ్యాయులతో కలిసి సర్వేపల్లి రాధాకృష్ణన్, మదర్ థెరిస్సా చిత్ర పటాలకు పూల మాలలను అలంకరించి నివాళులు అర్పించనైనది. తదనంతరం జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య మాట్లాడుతూ భారత విద్యా రంగానికి విశిష్ట సేవలందించిన మహనీయుడు, తత్వవేత్త, మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని దేశవ్యాప్తంగా ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవడం ఉపాధ్యాయ వృత్తికి దక్కిన విశిష్ట గౌరవమని పేర్కొన్నారు. మానవత్వానికి ప్రతిరూపంగా, అభాగ్యులకు ఆశాదీపంగా నిలిచి, తన జీవితాన్ని సామాజిక సేవకే అంకితం చేసిన మహోన్నత మూర్తి మదర్ థెరిసా అని కొనియాడారు. విద్యను కేవలం పుస్తకాలకే పరిమితం చేయకుండా విద్యార్థుల్లో ఆలోచనా శక్తిని, వివేకాన్ని, మానవీయ విలువలను పెంపొందించడమే నిజమైన విద్య అని మహనీయుల ఆదర్శాలను స్ఫూర్తిగా తీసుకొని ఉపాధ్యాయులు జ్ఞానంతో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలు, సామాజిక బాధ్యత, సృజనాత్మకత, నాయకత్వ లక్షణాలను విద్యార్థుల్లో పెంపొందించాలని సూచించారు. ఒక మంచి ఉపాధ్యాయుడు కేవలం పాఠాలు బోధించడమే కాకుండా జీవితాన్ని అర్థం చేసుకునే దృక్పథాన్ని అందిస్తారని, విద్యార్థుల విజయాల వెనుక ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం, ప్రోత్సాహం ఉంటుందని తెలిపారు.

**విద్యార్థులే ఉపాధ్యాయులుగా.. స్వయం పాలన దినోత్సవం**

ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో భాగంగా పాఠశాలలో నిర్వహించిన స్వయం పాలన దినోత్సవం సందర్భంగా 62 మంది విద్యార్థులు ఒకరోజు ఉపాధ్యాయులుగా మారి వివిధ తరగతుల్లో బోధనా బాధ్యతలు నిర్వర్తించారు. దీని ద్వారా విద్యార్థులకు బోధనా ప్రక్రియతో పాటు సమయపాలన, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలను ప్రత్యక్షంగా తెలుసుకునే అవకాశం లభించింది. అనంతరం ఉత్తమంగా బోధించిన విద్యార్థి ఉపాధ్యాయులకు బహుమతులు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.





## ఆయిల్‌పామ్‌లో అంతర పంటగా మినుము సాగుపై క్షేత్ర ప్రదర్శన

**రాయికోడ్ సెప్టెంబర్ 05 (ప్రజాజ్యోతి ):** ఆయిల్‌పామ్ తోటల్లో అంతర పంటగా మినుము సాగు ద్వారా అదనపు ఆదాయం పొందే అవకాశాలపై రైతులకు అవగాహన కల్పించేందుకు ఆత్మ ఆధ్వర్యంలో శంషోద్దీన్పూర్ గ్రామంలో క్షేత్ర ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు సమగ్ర పోషక యాజమాన్య పద్ధతులు పై వ్యవసాయ శాఖ అధికారులు వివరించారు. నేల స్వభావాన్ని బట్టి సమతుల్య ఎరువుల వినియోగం, సేంద్రియ ఎరువులు, సూక్ష్మ పోషకాల వినియోగంతో పాటు ఆధునిక పోషక యాజమాన్య పద్ధతులను పాటించాలని సూచించారు. మినుము పంటలో మొక్కల ఎదుగుదల, పూత, దిగుబడి పెంపునకు శాస్త్రీయ సాగు పద్ధతులు అవలంబించాలని తెలిపారు. అలాగే రైతులకు నానో డిఏపి, నానో యూరియా పంపిణీ చేసి, వాటి వినియోగ విధానం, సరైన సమయంలో పంటకు అందించడం, ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. రసాయన ఎరువులను సిఫారసు చేసిన మోతాదులోనే వినియోగించాలని అధికారులు సూచించారు. ఆయిల్‌పామ్ తోటల ప్రారంభ దశలో అంతర పంటగా మినుము సాగు చేయడం వల్ల భూమిని సమర్థవంతంగా వినియోగించుకోవడంతో పాటు రైతులకు అదనపు ఆదాయం లభించే అవకాశం ఉంటుందని వివరించారు. అంతర పంట సాగులో పంటల మధ్య తగిన దూరం, నీటి యాజమాన్యం, కలుపు నివారణ, పోషక యాజమాన్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. కార్యక్రమంలో రాయికోడ్ మండల వ్యవసాయ అధికారి సారిక, ఏఈఓ మమత, ఏటీఎం రమేష్ పాల్గొని రైతులకు పంట సాగుపై సాంకేతిక సూచనలు అందించారు.




## విద్యార్థుల సమస్యల పరిష్కారానికి బీఆర్ఎస్ పోరుబాట

★ ఫీజు బకాయిలు చెల్లించాలని డిమాండ్ ★ జోగిపేటలో భారీ నిరసన ర్యాలీ

**అందోల్, సెప్టెంబర్ 05 (ప్రజాజ్యోతి):** విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో జోగిపేటలో విద్యార్థులు నిరసన చేపట్టారు. బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ పిలుపు మేరకు మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ చౌరస్తా నుంచి బస్‌స్టాండ్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం మానవహారం చేపట్టి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా క్రాంతి కిరణ్ మాట్లాడుతూ విద్యార్థులకు రావాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉపకార వేతనాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. వసతి గృహాల్లో నాణ్యమైన భోజనం అందించాలని, పాలిటెక్నిక్ విద్యను ఇంజినీరింగ్ విద్యగా గుర్తించాలని కోరారు. 95 జీవోను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ విద్యార్థుల సమస్యలపై బీఆర్ఎస్ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ డిసిసిబి వైస్ చైర్మన్ పి జైపాల్ రెడ్డి మాజీ ఏఎంసీ చైర్మన్లు పి నారాయణ ముదిరాజ్, డి.బి.నాగభూషణం మాజీ ఎంపీపీలు అర్జునయ్య, జె.బాలయ్య బిఆర్ఎస్ నాయకులు లింగా గౌడ్, చాపల వెంకటేశం, సార శ్రీధర్, వసంత్ రెడ్డి, బిర్ల శంకర్, మహేష్ యాదవ్, దాసరి దుర్గయ్య, కరుణాకర్, పరిపూర్ణం, నిరుడి లక్ష్మణ్, నాజీం పటేల్, ఇమ్రాన్ ఖాన్, అల్లే సంతోష్, ప్రభాకర్, సుంకే రమేష్ తదితరులు పాల్గొన్నారు




## జోగిపేట మైనార్టీ బాయ్స్ రెసిడెన్షియల్ కళాశాలలో ఘనంగా గురుపూజోత్సవం

**అందోల్, సెప్టెంబర్ 05, (ప్రజాజ్యోతి):** జోగిపేటలోని తెలంగాణ మైనార్టీ గురుకుల బాలుర జూనియర్ కళాశాల (టిజీఎంఆర్ జెసి)లో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా గురుపూజోత్సవ వేడుకలు గురువారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ ఎన్. సౌజన్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, అధ్యాపక బృందం మరియు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా భారత మాజీ రాష్ట్రపతి, గొప్ప తత్వవేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి ప్రిన్సిపాల్ సౌజన్య మరియు ఉపాధ్యాయ బృందం పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఎన్. సౌజన్య మాట్లాడుతూ... సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమైనదని అన్నారు. ప్రతీ విద్యార్థి జీవితంలో గురువు చూపే మార్గం వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తుందని, ఉపాధ్యాయుల విలువైన సూచనలను పాటిస్తూ క్రమశిక్షణతో కూడిన విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. సమాజానికి ఉత్తమ పౌరులను అందించేందుకు ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



## విద్యా హక్కు చట్టం అవగాహన సదస్సును జయప్రదం చేయండి

★ విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలి

★ ఐఎన్‌హెచ్‌ఆర్‌పీసీ రాష్ట్ర నాయకులు ఓంప్రకాష్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఖైసర్

**నారాయణఖేడ్, సెప్టెంబర్ 5, ప్రజాజ్యోతి:** విద్యా హక్కు చట్టం అవగాహన సదస్సును జయప్రదం చేయాలని ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ రాష్ట్ర నాయకులు డా. డి. ఓంప్రకాష్, సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి యం.ఏ. ఖైసర్ పిలుపునిచ్చారు. శనివారం వారు విలేకరులతో మాట్లాడుతూ..విద్యా హక్కు చట్టంపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు ఈ నెల 6వ తేదీన సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టడీ సర్కిల్ భవన్‌లో మధ్యాహ్నం 1 గంట నుంచి ఐఎన్‌హెచ్‌ఆర్‌పీసీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న అవగాహన సదస్సుకు విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. విద్య ప్రతి విద్యార్థి ప్రాథమిక హక్కు అని, ఆ హక్కు సమర్థవంతంగా అమలయ్యేలా సమాజంలోని ప్రతి ఒక్కరూ చైతన్యవంతులు కావాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యా వ్యవస్థ ఎదుర్కొంటున్న సమస్యలు, విద్యార్థులకు రాజ్యాంగం కల్పించిన హక్కులు, విద్యా హక్కు చట్టం అమలు తీరు, పాఠశాలల్లో విద్యార్థుల హక్కుల పరిరక్షణ, ఉపాధ్యాయుల హక్కులు, విద్యారంగంలో ప్రభుత్వాశీ బాధ్యత తదితర అంశాలపై సదస్సులో విస్తృతంగా చర్చించనున్నట్లు తెలిపారు. ఈ సదస్సుకు ఐఎన్‌హెచ్‌ఆర్‌పీసీ చైర్మన్, జేఎన్‌టీయూ ప్రొఫెసర్ నవోదయ సిద్ధార్థతో పాటు పలువురు ప్రొఫెసర్లు, విద్యావేత్తలు, మానవ హక్కుల ప్రతినిధులు ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించనున్నట్లు వెల్లడించారు. కావున విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, విద్యారంగంపై ఆసక్తిగల వారు పెద్ద సంఖ్యలో హాజరై సదస్సును విజయవంతం చేయాలని కోరారు. విద్యా హక్కు చట్టంపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించడంతో పాటు విద్యార్థులు, ఉపాధ్యాయుల హక్కుల పరిరక్షణకు ఈ సదస్సు వేదికగా నిలుస్తుందని వారు పేర్కొన్నారు.



### ఉపాధ్యాయులకు

## అమీన్‌పూర్ పోలీసుల ఘన సన్మానం

– విద్యార్థులకు సైబర్ నేరాలు, డ్రగ్స్, రోడ్డు భద్రతపై అవగాహన





**అమీన్ పూర్(ప్రజాజ్యోతి)** భావితరాల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని అమీన్ పూర్ సిఐ ప్రవీణ్ రెడ్డి అన్నారు, ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు అమీన్ పూర్ పోలీసుల ఆధ్వర్యంలో బీరంగూడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బారి సంఖ్యలో విద్యార్థులు హాజరయ్యారు. పాఠశాలలో విద్యాబోధనతో పాటు విద్యార్థుల అభ్యున్నతికి సేవలందిస్తున్న 33 మంది ఉపాధ్యాయులను సిఐ ప్రవీణ్‌రెడ్డి ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మాదకద్రవ్యాల దుర్వినియోగ నివారణ, రహదారి భద్రత, ట్రాఫిక్ నిబంధనలు, సైబర్ నేరాలు, ఆన్‌లైన్ భద్రత, మహిళల భద్రత, బాలల రక్షణ తదితర అంశాలపై పోలీసులు అవగాహన కల్పించారు. సోషల్ మీడియాను బాధ్యతాయుతంగా వినియోగించాలని, అపరిచిత వ్యక్తులతో ఆన్‌లైన్‌లో వ్యక్తిగత సమాచారాన్ని పంచుకోవద్దని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ రహదారి భద్రతపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, మాదకద్రవ్యాలకు పూర్తిగా దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను గౌరవిస్తూ వారి సూచనలు పాటించాలని, విద్యపై పూర్తి దృష్టి సారించి ఉన్నత లక్ష్యాలను సాధించాలని విద్యార్థులకు సూచించారు. బెదిరింపులు, వేధింపులు లేదా అనుమానాస్పద కార్యకలాపాలు ఎదురైతే వెంటనే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా పోలీసుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. సోషల్ మీడియా దుర్వినియోగం, మాదకద్రవ్యాల బారిన పడిన వారిని సమాజం వెలివేయకుండా, సానుభూతితో ఆదరించి అవసరమైన సహకారం అందించాలని పోలీసులు సూచించారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ విద్య, క్రీడలు, సృజనాత్మక కార్యక్రమాల్లో రాణించి బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో క్రమశిక్షణ, సామాజిక బాధ్యత పెంపొందించడంతో పాటు పోలీస్--ప్రజల మధ్య సత్సంబంధాలను బలోపేతం చేయడమే లక్ష్యమని సిఐ తెలిపారు.

# టెట్ 'కు పకడ్బందీ ఏర్పాట్లు చేయండి

కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 5( ప్రజాజ్యోతి )
ఇన్ సర్వీస్ ఉపాధ్యాయుల కోసం నిర్వహించే టెట్ పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ చిత్రా మిశ్రా సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో టెట్ పరీక్ష నిర్వహణపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఐదు సెంటర్లలో ఈనెల




8న, 9న రెండు రోజులు పరీక్షలు జరుగుతాయన్నారు. కంప్యూటర్ బేస్డ్ పరీక్ష కాబట్టి.. విద్యుత్ సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.
అభ్యర్థులకు ఇబ్బందులు రాకుండా
పరీక్షా కేంద్రాల్లో తాగునీరు, శానిటేషన్ తప్పనిసరిగా ఉండాలని ఆదేశించారు.ప్రతి కేంద్రం వద్ద మందులు, ors ప్యాకెట్లు ఏర్పాటు చేయాలని వైద్య శాఖకు సూచించారు. అవాంఛనీయ ఘటనలు జరగకుండా సిబ్బందిని నియమించి చర్యలు చేపట్టాలని పోలీస్ శాఖను ఆదేశించారు. పరీక్ష నిర్వహణ సజావుగా సాగేలా ఫ్లయింగ్ స్క్వాడ్లను, అబ్జర్వర్లను నియమించినట్లు పేర్కొన్నారు.
శాఖల అధికారులు సమన్వయం చేసుకుంటూ సమర్థవంతంగా పరీక్ష నిర్వహించాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో డీఈవో చైతన్య జైనీ , వైద్య, పోలీస్, ఎన్పీడీసీఎల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చలో హైదరాబాద్‌ను విజయవంతం చేయాలి

## దారం శ్రీనివాస్ రెడ్డి, మడిపల్లి కాళీ చరణ్ గౌడ్

కరీంనగర్ టౌన్,సెప్టెంబర్ 5 (ప్రజాజ్యోతి )
ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు, గెజిటెడ్ అధికారుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోసం సెప్టెంబర్ 10న హైదరాబాద్‌లో నిర్వహించనున్న "చలో హైదరాబాద్" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి, కన్వీనర్ మడిపల్లి కాళీ చరణ్ గౌడ్ పిలుపునిచ్చారు.కరీంనగర్‌లో చలో



హైదరాబాద్ పోస్టర్‌ను విడుదల చేసిన వారు, సెప్టెంబర్ 8న టీఎన్జీవోల కమ్యూనిటీ భవనంలో జరిగే ఉమ్మడి జిల్లా సన్నాహక సమావేశానికి ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు, గెజిటెడ్ అధికారులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని కోరారు.సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ పునరుద్ధరించాలని, ఉద్యోగుల పెండింగ్ బకాయిలు, పీఆర్సీ సమస్యలను పరిష్కరించాలని, ఎంప్లాయిస్ హెల్త్ స్కీంను సమర్థవంతంగా అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఉద్యోగుల న్యాయమైన హక్కుల సాధన కోసం ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో జేఏసీ కార్యదర్శి సంగెం లక్ష్మణరావు, వివిధ ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

ఎండపల్లి, సెప్టెంబర్ 5, ప్రజా జ్యోతి
మండలంలోని గుల్లకోట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు చందూరి రాజిరెడ్డి ఆధ్వర్యంలో జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను శుక్రవారం



ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారత మాజీ రాష్ట్రపతి, ప్రముఖ విద్యావేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి ఉపాధ్యాయులు, విద్యార్థులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.
ఉపాధ్యాయుల సేవలను కొనియాడుతూ విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దడంలో గురువుల పాత్ర ఎంతో కీలకమని పలువురు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు,రాజిరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నూతన తాసిల్దార్ కు బొప్పాపూర్ గ్రామపం చాయతీ ఆత్మీయ సన్మానం



ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 5( ప్రజా జ్యోతి )
ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల బొప్పాపూర్ గ్రామంలో నూతనంగా విధులు నిర్వర్తిస్తున్న ఎల్లారెడ్డిపేట తాసిల్దార్ దివ్య జ్యోతి కి ప్రభుత్వ కార్యాలపాల సందర్శనకు వెళ్లిన సందర్భంగా బొప్పాపూర్ గ్రామపంచాయతీ పాలకవర్గం సన్మానాన్ని చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి ఇల్లెందుల గీతాంజలి శ్రీనివాస్ రెడ్డి ఉపసర్పంచ్ వార్డు సభ్యులు లు కార్యదర్శి సంతోష్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా దొడ్డే శ్రీకాంత్

కరీంనగర్, సెప్టెంబర్05 ( ప్రజాజ్యోతి ):
కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జనరల్ సెక్రటరీగా జమ్మికుంట కి చెందిన దొడ్డే శ్రీకాంత్ నియమితులయ్యారు. టీపీసీసీ రాష్ట్ర ఎస్సీ విభాగం చైర్మన్, మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఆయనకు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ.. ఎస్సీల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తానన్నారు. జిల్లా వ్యాప్తంగా దళితుల సమస్యలను గుర్తించి పార్టీ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. రాహుల్ గాంధీ ఆశయాలు, సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గ్రామస్థాయికి తీసుకెళ్తానన్నారు. తనపై నమ్మకం ఉంచిన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మేడిపల్లి సత్యం, హుజురాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వొడితల ప్రణవ్‌బాబు, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు అరుణ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.



# గురువులే భావితరాల రూపశిల్పులు

## కరీంనగర్ ను విద్యా కేంద్రంగా తీర్చిదిద్దుదాం కలెక్టర్ చిత్రా మిశ్రా

కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 5( ప్రజాజ్యోతి )
గురువులే భావితరాల రూపశిల్పులని.. మన అజ్ఞానాన్ని తొలగించి జ్ఞానవంతులుగా తీర్చిదిద్దే ఉపాధ్యాయ వృత్తి మహోన్నతమైందని కలెక్టర్ చిత్రా మిశ్రా పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్ ఆడిటోరియంలో విద్యాశాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు.
దీనికి కలెక్టర్, నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, డీఈవో చైతన్య జైనీ, విద్యాశాఖ ఏడి ప్రశాంత్ రెడ్డి తదితరులు హాజరయ్యారు.ఈ కార్యక్రమానికి కలెక్టర్ హాజరై మాట్లాడారు.విద్యార్థులకు పాఠశాల రెండో ఇల్లు అని.. బాల్యం నుంచే పాఠ్యాంశాలతో పాటు శుభ్రత, ధైర్యం, క్రమశిక్షణ నేర్పించాలని ఉపాధ్యాయులకు సూచించారు. మేము ఇలాంటి స్థితిలో ఉన్నామంటే మాకు చదువు చెప్పిన ఉపాధ్యాయులే కారణమని..నా ఉన్నతికి కారణమైన ఉపాధ్యాయులను నిత్యం గుర్తు చేసుకుంటూ ఉంటానని పేర్కొన్నారు. అన్ని వృత్తుల వారిని తయారు చేసేది ఉపాధ్యాయ వృత్తి అని.. ఇలాంటి వృత్తిలో ప్రతి నిమిషం బాధ్యతగా పనిచేస్తూ రాష్ట్రంలోనే జిల్లాను అగ్రగామిగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.విద్యార్థుల విద్యాసామర్థ్యాలు పెంపొందించేందుకు FLN (ఫౌండేష



నల్ లిట్రసి అండ్ న్యూమరసీ ) పై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. పాఠశాలల్లో అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని.. ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యార్థులకు విద్య అందించాలని పేర్కొన్నారు.అన్ని పాఠశాలల ప్రగతిపై మండలాల వారిగా డిటెయిల్ రివ్యూ నిర్వహించాలని పేర్కొన్నారు.మరిన్ని సిఎస్ఆర్ నిధులు తెచ్చి పాఠశాలలను మెరుగుపరుస్తామన్నారు. ఎలాంటి సమస్యలు ఉన్నా ఉపాధ్యాయులు తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ పేర్కొన్నారు. భయంతో కాకుండా నిబద్ధతతో విధులు నిర్వర్తించాలని సూచించారు. జిల్లాలోని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో విద్యారంగ అభివృద్ధికి పాటుపడుతున్నారని.. వారి తోడ్పాటును అభినందించారు.మేయర్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. సామాన్యులను అసామాన్యులుగా తీర్చిదిద్దేది ఉపాధ్యాయులేనని పేర్కొన్నారు. వ్యక్తి ఉన్నత స్థానంలో నిలిచేందుకు ఉపాధ్యాయుల పాత్ర కీలకమని.. విద్యార్థుల్లోని సృజనాత్మకత వెలికి తీసేలా పాఠాలు బోధించాలని ఉపాధ్యాయులకు సూచించారు.మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ నగరపాలిక పరిధిలోని పాఠశాలలకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. సైన్స్ మ్యూజియంను ఆధునీకరించామని త్వరలో ప్రారంభిస్తామని పేర్కొన్నారు. డీఈవో చైతన్య జై ని మాట్లాడుతూ విద్యార్థుల ప్రగతికి అనేక కార్యక్రమాలు రూపొందిస్తున్నామని.. భాగస్వాములు అవుతున్న ఉపాధ్యాయుల కృషిని



కొనియాడారు. కలెక్టర్ మార్గదర్శకత్వం మరింత స్ఫూర్తిని ఇస్తుందని వివరించారు. జిల్లా గ్రంథాలయ చైర్మన్ సత్తు మల్లేశం మాట్లాడుతూ.పుస్తక పఠనం కోసం విద్యార్థులకు సహకారం అందిస్తూ వసతులు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యారంగంలో విశిష్ట సేవలందించిన ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులు అందించి సన్మానించారు. కార్యక్రమంలో పరీక్షల విభాగం సెక్రటరీ భగవంతయ్య, స్పెషల్ అధికారులు అశోక్ రెడ్డి, మిల్కూరి శ్రీనివాస్, దాసి శ్రీనివాస్, మహేందర్, జీ సీడీఓ ఉమారాణి, జిల్లా సైన్స్ అధికారి జైపాల్ రెడ్డి, ఎంఈఓ లు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న 'గంగుల రణధీర్'

కోరుట్ల, సెప్టెంబర్ 05 ప్రజాజ్యోతి
కోరుట్ల మండలం యూసుఫ్ నగర్ ఎంపీపీఎస్ పాఠశాలలో ఉపాధ్యాయునిగా



పని చేస్తున్న గంగుల రణధీర్ సేవలను గుర్తించి, విద్యాధికారులు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుని అవార్డుకు ఎంపిక చేశారు. గత 24 సంవత్సరాల సర్వీస్ కాలంలో అయన విద్యారంగంలో వివిధ పాఠశాలల్లో ఉత్తమ సేవలందించినందులకు గాను ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా శనివారం జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్, అడిషనల్ కలెక్టర్ రాజగౌడ్, జిల్లా విద్యాధారి కె.రాము గంగుల రణధీర్ ను జిల్లా ఉత్తమ అవార్డుతో సత్కరించారు. గంగుల రణధీర్ గతంలో కోరుట్ల మండలంలోని ఎంపీపీఎస్ అల్లమయ్య గుట్ట, ఎంపీపీఎస్ సర్వరాజ్ పూర్, ప్రస్తుతం ఎంపీపీఎస్ మాదాపూర్ కాలనీ పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులుగా బాధ్యతలు నిర్వర్తించి, విద్యారుల ఎన్రోల్మెంట్ ను గణనీయంగా పెంచి, సర్కారు బడులకు జీవం పోశారు. పాఠశాలల్లో విద్యార్థులకు వినూత్న పద్ధతుల్లో సులభంగా అర్థమయ్యేలా విషయాలవారి ప్లేవే మెథడ్ లో నాణ్యమైన విద్యాబోధనకు కృషి చేశారు. అలాగే జిల్లా, మండల రిసోర్స్ పర్సన్ గా, రీడ్, క్లిప్, క్లాప్స్, వర్క్ ఎక్స్పీరియన్స్, విద్యా వాలంటీర్, క్యూఐపీ, ఎల్ ఈపి, సీసీఈ, స్నేహ బాల, ఎఫ్ఎల్ఎన్, ఎఫ్ఎల్ఎస్ వంటి ఎన్నో శిక్షణలు ఉపాధ్యాయులకు అందించారు.
ఈ సందర్భంగా గంగుల రణధీర్ మాట్లాడుతూ..ఈ అవార్డు రావడం ఎంతో సంతోషంగా ఉందని, అవార్డు స్వీకరణతో తనపై మరింత బాధ్యతను పెంచిందని పేర్కొన్నారు. తన సేవలను గుర్తించిన జిల్లా, మండల విద్యాధికారులకు, ఉపాధ్యాయ సంఘ బాధ్యులకు, ఉపాధ్యాయులకు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# రెడ్ల నిరసన దీక్ష పోస్టర్ ఆవిష్కరణ

ముస్తాబాద్: సెప్టెంబర్ 5 ( ప్రజా జ్యోతి ):
రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో సెప్టెంబర్ 8, 2026న ఇందిరా పార్క్ వద్ద నిర్వహించనున్న "రెడ్ల నిరసన దీక్ష"కు సంబంధించిన పోస్టర్‌ను శనివారం రెడ్డి సంఘం నాయకులు ఆవిష్కరించారు.



ఈ సందర్భంగా రెడ్డి సంఘం జిల్లా అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి, మండల అధ్యక్షులు కుంభాల మల్లారెడ్డి, ముస్తాబాద్ గ్రామ సర్పంచ్ మట్టా వెంకటేశ్వర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి, కోశాధికారి ఆగం రెడ్డి, ఆత్మ చైర్మన్ కొండెం రాజిరెడ్డి తదితరులు పాల్గొని పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మోసర్ల రాజిరెడ్డి, ముద్దం రాజిరెడ్డి, కరెడ్ల తిరుమల్ రెడ్డి, ఎద్దండి నరసింహారెడ్డి, కస్తూరి శ్రీనివాస్ రెడ్డి, రవీందర్ రెడ్డి, మాధవరెడ్డి, బీక్షపతి రెడ్డి తదితర రెడ్డి సంఘం నాయకులు పాల్గొన్నారు.

# దేశ భవిష్యత్తు తరగతి గదిలోనే నిర్మితమవుతుంది

రాయికల్, సెప్టెంబర్ 05 (ప్రజా జ్యోతి)
దేశ భవిష్యత్తు తరగతి గదిలోనే నిర్మితమవుతుందని ఆ భవిష్యత్తు ఉపాధ్యాయుల మీద ఆధారపడి ఉందని లయన్స్ క్లబ్ అధ్యక్షులు వాసం ప్రసాద్ అన్నారు.శనివారం ఉపాధ్యాయుల దినోత్సవాన్ని పురస్కరించుకుని రాయికల్ పట్టణంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు,జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలు గాజెంగి రాజేశం, బెజ్జంకి హరికృష్ణ లను సాలువా మెమొంటోతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులను సమాజంలో ఉన్నత వ్యక్తులుగా తీర్చి దిద్దేది గురువులేనని అలాంటి ఉపాధ్యాయులను లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సన్మానించడం అభినందనీయమన్నారు.ఉపాధ్యాయులు తరగతి గదిలో బోధించే పాఠాలు విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు పునాదులు వేస్తాయన్నారు.తల్లిదండ్రుల కన్న ఉపాధ్యాయులు చెప్పే పాఠాలతోనే విద్యార్థులు భవిష్యత్తులో సరైన మార్గాన్ని ఎంచుకుంటారన్నారు.ఉపాధ్యాయులు గ్రామంలోని బాలబాలికలకు విద్య అందించేందుకు విశేషంగా కృషి చేస్తున్నారని ప్రశంసించారు.ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రభుత్వ ఉపాధ్యాయులు పాటుపడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కనపర్తి శ్రీనివాస్,కోశాధికారి



సుధవేణి మురళి,చార్టర్డ్ ప్రెసిడెంట్ మోర హన్మాండ్లు,క్లబ్ సభ్యులు మచ్చ శేఖర్,దాసరి గంగాధర్,ఆడెపు రామ్ ప్రసాద్,పారి పెల్లి శివ ప్రసాద్,పులి రమేష్,సత్యనారాయణ,గ్రామీణ వైద్యులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయునికి సన్మానం

చొప్పదండి, సెప్టెంబర్ 5 (ప్రజాజ్యోతి):
చొప్పదండి మండలం మంగళపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శాంతి కిరణ్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా అవార్డు పొందిన సందర్భంగా మంగళపల్లి గ్రామ ప్రజలు శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఉపాధ్యాయులు స్కూలు



పిల్లలతో మమేకమై చదువు నేర్పిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. సన్మాన గ్రహీత శాంతి కుమారు మాట్లాడుతూ గ్రామంలోని పిల్లలకు మరింత మెరుగ్గా బోధనను అందించి సేవలను కొనసాగిస్తానని అన్నారు. తనను సన్మానించిన గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు బదుగు నరేష్, శేఖర్, మాజీ సర్పంచ్ నాగిరెడ్డి, పెద్దెల్లి అంజయ్య, ఎనుగందుల శ్రీకాంత్ ,కదారి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గార్డియన్ ఉపాధ్యాయులకు సీఐ చేతుల మీదుగా ఘన సన్మానం

జమ్మికుంట,సెప్టెంబర్05 ( ప్రజాజ్యోతి ):
ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని, తల్లిదండ్రుల తర్వాత పిల్లలకు గురువులే మార్గదర్శకులని సీఐ రామకృష్ణ గౌడ్ అన్నారు. డా. సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా శనివారం జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లి గార్డియన్ స్కూల్‌లో ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించారు. ప్రిన్సిపాల్ మహమ్మద్ అంకూస్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సీఐ, రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. విద్యార్థులు ఉపాధ్యాయుల సూచనలు పాటిస్తూ క్రమశిక్షణతో ఉత్తమ పౌరులుగా ఎదగాలని సూచించారు. అనంతరం ఉపాధ్యాయ బృందాన్ని శాలువాలు, పూలబొకేలతో



ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో టీపీటీఎల్ఏ అధ్యక్షుడు రహమాన్, జర్నలిస్టులు నసిరుద్దీన్, యూసుఫ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వేములవాడ మార్కెట్ యార్డ్‌లో రూ. 67 లక్షలతో నూతన షెడ్ల నిర్మాణం

వేములవాడ,సెప్టెంబర్,05:ప్రజాజ్యోతి.
వేములవాడ వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఆవరణలో శనివారం మార్కెట్ కమిటీ పాలకవర్గ సమావేశం చైర్మన్ రొండి రాజు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో మార్కెట్ యార్డ్‌కు వచ్చే రైతులు, వ్యాపారుల సౌకర్యార్థం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం సమీపంలో రూ. 67 లక్షల అంచనా వ్యయంతో నూతనంగా షెడ్లు (సెటర్లు) నిర్మించేందుకు పాలకవర్గం ఏకగ్రీవంగా తీర్మానించింది. ఈ సందర్భంగా పాలకవర్గ ప్రతినిధులు మాట్లాడుతూ... మార్కెట్ యార్డ్‌లో మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. వర్షం, ఎండల నుండి ధాన్యం, ఇతర వ్యవసాయ ఉత్పత్తులు పాడవకుండా ఉండేలా ఈ నూతన షెడ్ల



నిర్మాణం ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. త్వరలోనే పనులను ప్రారంభించి అందుబాటులోకి తీసుకువస్తామని వెల్లడించారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, పాలకవర్గ సభ్యులు మరియు అధికారులు పాల్గొన్నారు.

# కృష్ణారావుకు కలం గోల్డెన్ వరల్డ్ రికార్డు అవార్డు

సుల్తానాబాద్, సెప్టెంబరు 5:( ప్రజా జ్యోతి)
మండలంలోని కాట్నపల్లి గ్రామానికి చెందిన వాస్తు ప్లానర్ పురం




కృష్ణారావుకు అరుదైన గౌరవం దక్కింది. వాస్తు రంగంలో ఆయన అందిస్తున్న సేవలకు గుర్తింపుగా కలం గోల్డెన్ వరల్డ్ రికార్డ్ అవార్డు లభించింది. తమిళనాడు రాష్ట్రం చెన్నైలో శనివారం జరిగిన కార్యక్రమంలో కృష్ణారావు ఈ పురస్కారాన్ని అందుకున్నారు.వాస్తు రంగంలో పలు సంవత్సరాలుగా సేవలందిస్తున్న కృష్ణారావు.. వివిధ నిర్మాణాలకు వాస్తు ప్రణాళికలు రూపొందిస్తూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. నిర్మాణ స్థల పరిశీలన, వాస్తు ప్రణాళికల రూపకల్పనలో అనుభవంతో ముందుకు సాగుతున్నారు. ఈ క్రమంలో కలం గోల్డెన్ వరల్డ్ అవార్డుకు ఎంపికై చెన్నైలో పురస్కారం అందుకున్నారు.కాట్నపల్లి గ్రామానికి చెందిన కృష్ణారావుకు ఈ గౌరవం దక్కడంపై గ్రామస్తులు, కుటుంబ సభ్యులు, మిత్రులు హర్షం వ్యక్తం చేశారు. వాస్తు రంగంలో మరింత నాణ్యమైన సేవలు అందించేందుకు ఈ పురస్కారం తనకు ప్రోత్సాహంగా నిలుస్తుందని కృష్ణారావు తెలిపారు.

# గీతా విద్యాలయంలో జన్మాష్టమి వేడుకలు

చొప్పదండి, సెప్టెంబర్ 5 (ప్రజా జ్యోతి):
చొప్పదండి పట్టణంలోని గీతా విద్యాలయం పాఠశాలలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో విద్యార్థిని,విద్యార్థులు



గోపిక వేషధారణలతో అలరించి ఉట్టిని కొట్టారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ లింగారావు మాట్లాడుతూ భగవద్గీతలో అర్జునుడికి మార్గదర్శకంగా ఉపదేశించిన మాటలలో కొన్ని అయిన కర్మ, నిర్వహణ,ధర్మం,జ్ఞానం మొదలైన విషయాలపై అవగాహన కల్పించారు. మనం కూడా అదే మార్గంలో నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా మండల శాఖ అధ్యక్షులు గుర్రం ఆనంద రెడ్డి, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# గురుపూజోత్సవం....



ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 5( ప్రజా జ్యోతి )
ఎల్లారెడ్డిపేట మండలం కేంద్రంలో శనివారం రోజున గురుపూజోత్సవం నిర్వహించారు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సన్మానించి గురుభక్తిని చాటుకున్నారు మండల కేంద్రంలో తమ గురువైన జల్లి చంద్రయ్య కు మండల వనరుల కేంద్రంలో ఉద్యోగులు ఎం ఐ ఎస్ రోషిని కంప్యూటర్ ఆపరేటర్ దాసర్ లావణ్య గురువును సన్మానించారు.

# బీడీ కార్మికుల జీవన భృతి 4016/- రూ"లు ప్రకటించాలి

● అసెంబ్లీ సమావేశాలలో చర్చించాలి ● దుబ్బాక ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేత
● తెలంగాణ బీడీఅసిగార్ వర్కర్స్ జిల్లా ప్రధానకార్యదర్శి జి.భాస్కర్



**దుబ్బాక ప్రతినిధి , సెప్టెంబర్ 05 (ప్రజా జ్యోతి)** ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన బీడీ కార్మికుల జీవన భృతి హామీ పై అసెంబ్లీలో చర్చించాలని కోరుతూ దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి కి సిఐటియు ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు. అనంతరం తెలంగాణ బీడీఅసిగార్ వర్కర్స్ యూనియన్ సిద్ధిపేట జిల్లా ప్రధానకార్యదర్శి జి.భాస్కర్ మాట్లాడుతూ... సోమవారం నుండి జరిగే అసెంబ్లీ సమావేశాలలో ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం బీడీ కార్మికుల జీవన భృతిని షరతులు లేకుండా బీడీ కార్మికులందరికీ ఇవ్వాలని,జీనవ భృతి 4016/- రూ"లకు పెంచాలనీ డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో సుమారు 7లక్షల మంది బీడీ కార్మికులు బీడీ పరిశ్రమపై ఆధారపడి జీవిస్తున్నారనీ వీరిలో అధిక సంఖ్యలో మహిళా కార్మికులు ఉన్నారనీ అన్నారు 4లక్షల మంది బీడీ కార్మికులకు మాత్రమే జీవన భృతి అందుతున్నాయని.మరో 3 లక్షల మంది బీడీ కార్మికులకు జీవన భృతి మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.బీడీ పరిశ్రమలో పని రోజులు తగ్గిపోవడం,తక్కువ కూలి,పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరల కారణంగా బీడీ కార్మికుల కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయనీ ఆవేదన వ్యక్తం చేశారు.బీడీ కార్మికుల జీవన పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం రూ.4,016/–లు నెలకు జీవన భృతి వెంటనే అందించాలనీ అర్హులైన కార్మికుల దరఖాస్తులను వెంటనే స్వీకరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు దుబ్బాక పట్టణ కన్వీనర్ కొంపల్లి భాస్కర్, లక్ష్మీనారాయణ, తుమ్మ రమేష్, రవి, కుమార్, భూమయ్య, లక్ష్మీ, గాయత్రీ, బాల్ నర్సవ్వ,రజిత, తదితరులు పాల్గొన్నారు.

# పరిశుభ్రమైన సిద్దిపేటే లక్ష్యం



**సిద్దిపేట,ఆగస్టు 24,(ప్రజాజ్యోతి):** పట్టణ పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ శనివారం ఉదయం సైకిల్‌పై పలు వార్డుల్లో పర్యటించి పారిశుద్ధ్య పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.7వ వార్డులోని గణపతి కుంటను పరిశీలించిన కమిషనర్.. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సిబ్బందికి సూచించారు. అనంతరం 27వ వార్డులో ఇంటింటికీ చెత్త సేకరణ ప్రక్రియను పరిశీలించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ప్రతి ఇంటి నుంచి తడి, పొడి, హానికర చెత్తను వేర్వేరుగా విభజించి మున్సిపల్ చెత్త వాహనాలకే అందించాలని ప్రజలకు సూచించారు. బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయకుండా ప్రజలు బాధ్యతగా వ్యవహరించాలని కోరారు.బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేసే వారిపై నిబంధనల ప్రకారం జరిమానాలు విధించాలని సంబంధిత అధికారి శివకుమార్‌ను ఆదేశించారు. పరిశుభ్రమైన సిద్దిపేట నిర్మాణానికి ప్రజలు మున్సిపాలిటీకి సహకరించాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు.



## రాజ్మా గింజలతో
# రాధాకృష్ణన్ చిత్రం వేసిన రామకోటి రామరాజు

● భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు

**గజ్వేల్ సెప్టెంబర్ 05 (ప్రజా జ్యోతి):** ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఆయన చిత్రాన్ని రాజ్మా గింజలతో 5 అడుగుల పరిమాణంలో అద్భుతంగా చిత్రించారు.సిద్దిపేట జిల్లా గజ్వేల్‌కు చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు. శనివారం రామకోటి కార్యాలయంలో చిత్రాన్ని ఆవిష్కరించి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రామకోటి రామరాజు మాట్లాడుతూ.. మనలోని అజ్ఞాన చీకట్లను తొలగించి జ్ఞాన వెలుగులు నింపేవారే గురువు అన్నారు. రాధాకృష్ణన్ బోధనలు, గురువు గొప్పతనాన్ని చాటిచెప్పే సందేశాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమన్నారు. చీమను చూసి క్రమశిక్షణ, భూమిని చూసి ఓర్పు, చెట్టును చూసి ఎదుగుదల, ఉపాధ్యాయుడిని చూసి సుగుణాలు నేర్చుకోవాలి అనే సందేశాన్ని ప్రతి ఒక్కరూ ఆచరించాలని తెలిపారు.




# గురువులే మార్గదర్శకులు



**సిద్దిపేట రూరల్ ,ఆగస్టు 24,(ప్రజాజ్యోతి):** విద్యార్థులు రాధాకృష్ణన్ స్ఫూర్తితో కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించి దేశానికి సేవ చేయాలని, తమకు విద్యాబుద్ధులు నేర్పుతున్న గురువులను ఎల్లప్పుడూ గౌరవించాలని ప్రధానోపాధ్యాయులు పన్యాల జనార్దన్ రెడ్డి సూచించారు.డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని మాచాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారత ఉపరాష్ట్రపతి, రాష్ట్రపతిగా, వివిధ దేశాలకు భారత రాయబారిగా, పలు విశ్వవిద్యాలయాల్లో కీలక బాధ్యతలు నిర్వహించిన డాక్టర్ రాధాకృష్ణన్ సేవలను కొనియాడారు. ఆయన సేవలకు భారత ప్రభుత్వం భారతరత్నతో గౌరవించిందన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాధిక, రాజయ్య, వసంత, ప్రీ–ప్రైమరీ ఇన్‌స్ట్రక్టర్ మానస, ఆయా రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

# గంగమ్మ కుటుంబానికి బీఆర్ఎస్ నేతల ఆర్థికసాయం

**జగదేవపూర్, సెప్టెంబర్ 5 (ప్రజా జ్యోతి):** మండలంలోని పలుగుగడ్డ గ్రామానికి చెందిన చెక్కల రమేష్ తల్లి చెక్కల గంగమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న గ్రామ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పిట్టల అంజయ్య ఆధ్వర్యంలో పార్టీ నాయకులు బాధిత కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం బాధిత కుటుంబానికి రూ.5,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పిట్టల అంజయ్య మాట్లాడుతూ,గంగమ్మ మృతి బాధాకరమని, ఆమె కుటుంబానికి తమ వంతు అండగా ఉంటామని తెలిపారు. వారి తో పాటు గ్రామ బీఆర్ఎస్ నాయకులు సీపతి రవి,నర్ర పెద్ద కనకయ్య,గువ్వ రమేష్, లింగాల కనకయ్య, చెక్కల కృష్ణ, సుధాకర్, కృష్ణ, అరుముల్ల నర్సింలు, పిట్టల లక్ష్మణ్, లోకుల ప్రశాంత్, కనకరాజు, కమలాకర్, రామచంద్రం, పెద్దులు, పాండు, సుదర్శన్, నర్సింలు, రాజయ్యతో పాటు గ్రామస్తులు ఉన్నారు.



# రాజకీయ విమర్శలు హద్దులు దాటితే సహించేది లేదు

● ఆవుల రాజిరెడ్డిపై అసత్య ఆరోపణలు చేస్తే ఊరుకోం: కాంగ్రెస్ ఘాటు హెచ్చరిక
● అభివృద్ధి చేస్తున్న నాయకుడిపై బురదజల్లుడు రాజకీయాలు మానుకోవాలి
● మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు వీరన్నగారి కృష్ణారెడ్డి



**వెల్దుర్తి-మాసాయిపేట్ (ప్రజాజ్యోతి) సెప్టెంబర్ 05:** నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డిపై మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రగౌడ్ చేస్తున్న ఆరోపణలను మాసాయిపేట మండల కాంగ్రెస్ నాయకులు ఖండించారు. రాజకీయ విమర్శలు చేయడంలో తప్పులేదని, అయితే వ్యక్తిగత విమర్శలు, నిరాధార ఆరోపణలకు పాల్పడటం సరికాదని అన్నారు. ఇకనైనా బాధ్యతాయుతంగా మాట్లాడాలని సూచించారు. కాంగ్రెస్ నాయకులు మాసాయిపేట మండల కేంద్రంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా,మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు వీరన్నగారి కృష్ణారెడ్డి మాట్లాడుతూ, గత పదేళ్లలో మాసాయిపేట మండల అభివృద్ధిపై గత పాలకులు తగిన శ్రద్ధ చూపలేదని అన్నారు. హకీంపేట, నాగ్సన్‌పల్లి గ్రామాల రోడ్ల సమస్యను ఇన్నాళ్లు ఎందుకు పరిష్కరించలేదో చంద్రగౌడ్, బిఆర్ఎస్ నాయకులు ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన అనంతరం నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి ప్రత్యేక చొరవతో హకీంపేట, నాగ్సన్‌పల్లి రోడ్లకు నిధులు మంజూరయ్యాయని తెలిపారు. హకీంపేట రోడ్డు పనులు ఇప్పటికే పూర్తయ్యాయని, నాగ్సన్‌పల్లి రోడ్డు పనులను కూడా త్వరలో పూర్తి చేస్తామని చెప్పారు.మాసాయిపేట మండల అభివృద్ధిపై మాట్లాడే ముందు గత పదేళ్లలో తాము చేసిన అభివృద్ధి ఏమిటో ప్రజలకు వివరించాలని అయన సూచించారు. అభివృద్ధి పనులు జరుగుతున్న సమయంలో వాటిని గుర్తించకుండా రాజకీయ విమర్శలు చేయడం సరైన పద్ధతి కాదన్నారు.మాసాయిపేట గ్రామ అభివృద్ధికి నిధులు సమకూర్చడంతో పాటు 49 ఇందిరమ్మ ఇళ్ల మంజూరుకు ఆవుల రాజిరెడ్డి ప్రత్యేకంగా కృషి చేశారని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ఆయన నిరంతరం అందుబాటులో ఉంటున్నారని, నియోజకవర్గవ్యాప్తంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు.ఆవుల రాజిరెడ్డికి ప్రజల్లో లభిస్తున్న ఆదరణను చూసి కొందరు రాజకీయ విమర్శలకు దిగుతున్నారని కాంగ్రెస్ నాయకులు అన్నారు. రాజకీయంగా విమర్శలు చేయాలనుకుంటే విధానాలపై, అభివృద్ధి అంశాలపై మాట్లాడాలని, వ్యక్తిగత ఆరోపణలకు పాల్పడటం తగదని హితవు పలికారు. అదేవిధంగా చంద్రగౌడ్‌పై కూడా ప్రజల్లో వివిధ అంశాలపై చర్చలు, ఆరోపణలు ఉన్నాయని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. పరిశ్రమల్లో ప్రమాదవశాత్తు మరణించిన కార్మికుల కుటుంబాలకు అందాల్సిన పరిహారం విషయంలోనూ, కుటుంబ వివాదాల మధ్యవర్తిత్వానికి సంబంధించిన డబ్బుల వ్యవహారాలపై తనపై వస్తున్న ఆరోపణలపైనా చంద్రగౌడ్ ప్రజలకు వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అయితే ఈ ఆరోపణలకు సంబంధించి వాస్తవాలు సంబంధిత ఆధారాలతోనే తేలాల్సి ఉంటుందని తెలిపారు.ఇతరులపై ఆరోపణలు చేసే ముందు తనపై వస్తున్న ఆరోపణలకు కూడా సమాధానం చెప్పాల్సిన బాధ్యత ఉందని కాంగ్రెస్ నాయకులు అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తున్న నాయకులపై వ్యక్తిగత విమర్శలు చేయడం వల్ల రాజకీయంగా ఎలాంటి ప్రయోజనం ఉండదని పేర్కొన్నారు. ఇకనైనా చంద్రగౌడ్ వ్యక్తిగత విమర్శలు, నిరాధార ఆరోపణలకు దూరంగా ఉండాలని మాసాయిపేట మండల కాంగ్రెస్ నాయకులు హెచ్చరించారు. ప్రజాస్వామ్య పద్ధతిలో రాజకీయ విమర్శలకు రాజకీయంగానే సమాధానం ఇస్తామని, అవసరమైతే చట్టపరమైన మార్గాలను కూడా ఆశ్రయిస్తామని స్పష్టం చేశారు.

# హామీలు ఆరు.. అమలు సున్నా..

● అసెంబ్లీలో గట్టిగా నిలదీస్తా ● జీవో 97 రద్దు చేయాలి ● మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు






**సిద్దిపేట,ఆగస్టు 24,(ప్రజాజ్యోతి):** ఆరు గ్యారంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు మండిపడ్డారు. హామీల అమలులో వైఫల్యానికి బాధ్యత వహిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలని సిద్దిపేట అంబేద్కర్ చౌరస్తా వేదికగా డిమాండ్ చేశారు.నిరుద్యోగ యువత, విద్యార్థుల నిరసన కార్యక్రమంలో పాల్గొన్న హరీశ్ రావు మాట్లాడుతూ ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, సర్టిఫికెట్లు అందక ఉన్నత విద్యకు దూరమయ్యే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంటర్, డిగ్రీ, ఫార్మసీ తదితర కోర్సుల విద్యార్థులకు వెంటనే ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు.పాలిటెక్నిక్ విద్యను స్కిల్ యూనివర్సిటీ పరిధిలోకి తీసుకెళ్లే జీవో 97ను తక్షణమే రద్దు చేయాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాలిటెక్నిక్ విద్యను యథావిధిగా కొనసాగించాలని, కమిటీల పేరుతో విద్యార్థుల భవిష్యత్తును కాలయాపన చేయవద్దని ప్రభుత్వాన్ని కోరారు.రెండు లక్షల ఉద్యోగాల హామీ ఏమైందని ప్రభుత్వాన్ని ప్రశ్నించిన హరీశ్ రావు.. నిరుద్యోగులకు ఇచ్చిన జాబ్ క్యాలెండర్ హామీ అమలుకు నోచుకోలేదని విమర్శించారు. ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న యువతకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.కేసీఆర్ హయాంలో అమలైన రైతు బీమా, ఫీజు రీయింబర్స్‌మెంట్, కల్యాణలక్ష్మి, కేసీఆర్ కిట్ వంటి పథకాలపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని కోరారు.సిద్దిపేటలో తాను తీసుకొచ్చిన విద్యాసంస్థలు, పాలిటెక్నిక్, ఐటీఐ, నర్సింగ్, బీ–ఫార్మసీ, మహిళా డిగ్రీ, వ్యవసాయ విద్యాసంస్థలతో పాటు వెటర్నరీ కళాశాల, శిల్పారామం, రంగనాయకసాగర్ టూరిజం అభివృద్ధి పనులను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు.సిద్దిపేటకు మంజూరైన వెటర్నరీ కళాశాలను తరలించడంపై ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.విద్యార్థుల నిరసనలను అణచివేయడానికి పోలీసుల ద్వారా కేసుల బెదిరింపులకు పాల్పడవద్దని హెచ్చరించారు.విద్యార్థులు, నిరుద్యోగ యువత సమస్యలపై రానున్న అసెంబ్లీ సమావేశాల్లో బీఆర్ఎస్ తరఫున గళమెత్తుతానని ప్రకటించారు.

# విద్యార్థులు ఉద్యోగాలు వెతికే స్థాయి నుంచి సృష్టించే స్థాయికి ఎదగాలి

● ఉపకులపతి ప్రొఫెసర్ దండరాజిరెడ్డి



**ములుగు,సెప్టెంబర్5 (ప్రజాజ్యోతి)** విద్యార్థులు ప్రభుత్వ ఉద్యోగాల కోసం వెతికే స్థాయి నుండి ఉద్యోగాలు సృష్టించి స్థాయికి ఎదగాలని శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ డా,దండ రాజిరెడ్డి పేర్కొన్నారు.శనివారం శ్రీ కొండా లక్ష్మణ్ ఉద్యాన విశ్వవిద్యాలయ పరిధిలోని పోస్ట్ గ్రాడ్యుయేట్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ అర్టికల్చర్ సైన్స్ లో సెప్టెంబర్ 5 ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను వైభవోపేతంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఉపకులపతి దండ రాజిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగాలే కాకుండా సివిల్స్,గ్రూప్స్, పార్టీ ప్రేమ్యూర్షిప్ వైపు విద్యార్థులు అడుగులు వేయాలని ఉపకులపతి పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర నిర్మాణంలో ఉత్తమ సమాజాన్ని రూపుదిద్దడంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల పాత్ర కీలకమని,సమాజ మార్పునాకు గురువులు దిక్సూచిలా నిలుస్తారని కొనియాడారు.ఉద్యాన విశ్వవిద్యాలయం ద్వారా అందిస్తున్న ఉచిత శిక్షణ కార్యక్రమాల వల్ల ఎంతోమంది విద్యార్థులు లబ్ధి పొందుతున్నారని గుర్తు చేశారు. ప్రభుత్వ ఉద్యోగాల కోసమే పరిమితం కాకుండా తమ ఆలోచనపర్తిని విస్తృతం చేసుకోవాలని విద్యార్థులకు ఉపకులపతి పిలుపునిచ్చారు. దేశంలోనే అత్యున్నతమైన సివిల్ సర్వీసెస్,రాష్ట్రస్థాయి గ్రూపు ఉద్యోగాలకు సన్నద్ధం కావాలని కోరారు.ఉద్యానరంగంలో సరికొత్త ఆవిష్కరణలతో హార్టీ పెన్యూర్ షిప్ వైపు అడుగులు వేస్తూ స్వయం ఉపాధితో పాటు ఇతరులకు ఉద్యోగ అవకాశాలు కల్పించే పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని విద్యార్థులకు ఉద్బోధించారు. ఈ కార్యక్రమంలో డా,భగవాన్,డా,సురేష్ ,డా, లక్ష్మీనారాయణ, డా,శ్రీనివాసన్ డా,విజయ, ప్రొఫెసర్ రాజశేఖర్, డా అనిత,డా సుచిత్ర,డా వీణ జోషి, తులసి రాణి, బోధన, బోధ నేతర సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.





# పేద కుటుంబానికి సీఎం ఆర్ఎఫ్ అండ

**జగదేవపూర్, సెప్టెంబర్ 05 (ప్రజాజ్యోతి):** నీరు పేద కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ అండగా నిలుస్తుందని బి.జి. వెంకటాపూర్ గ్రామ సర్పంచ్ చెక్కల పరమేశ్వర్ అన్నారు. మండలం లోని మాందాపూర్ గ్రామానికి చెందిన లింగాల లత భర్త మహేందర్ అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందడంతో వైద్య ఖర్చుల కోసం అధిక మొత్తంలో డబ్బు వెచ్చించారు. దీంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబం సీఎం సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా ఆర్థిక సాయం కోసం దరఖాస్తు చేసుకుంది. ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి ప్రత్యేక చొరవతో సీఎం సహాయనిధి ద్వారా రూ.18,500 ఆర్థిక సాయం మంజూరైంది. మంజూరైన చెక్కును బి.జి. వెంకటాపూర్ గ్రామ సర్పంచ్ చెక్కల పరమేశ్వర్, మాందాపూర్ గ్రామ సర్పంచ్ లింగాల మౌనిక ముత్యం చేతుల మీదుగా మహేందర్ కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ, తమ కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న సమయంలో సీఎం సహాయనిధి ద్వారా సాయం అందేలా చొరవ చూపిన ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డికి, సహకరించిన గ్రామ సర్పంచులకు కృతజ్ఞతలు తెలిపారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు అనారోగ్య సమయంలో సీఎం సహాయనిధి ఎంతో భరోసా కల్పిస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు జహంగీర్, మహేష్, మహేందర్, లింగాల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



## నియోజకవర్గాన్ని పట్టించుకోని
# కేసీఆర్ వెంటనే రాజీనామా చేయాలి

**కొండపాక సెప్టెంబరు 5( ప్రజా జ్యోతి):-** నియోజకవర్గ సమస్యలను పట్టించుకోకుండా వ్యవహరిస్తున్న గజ్వేల్ ఎమ్మెల్యే మాజీ సీఎం వెంటనే రాజీనామా చేయాలని మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం కొండపాక మండలం దుద్దెడలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గజ్వేల్ ఎమ్మెల్యేగా ఉన్న కేసీఆర్ ఏనాడు కూడా నియోజకవర్గ ప్రజల సమస్యలను పట్టించుకోలేదని దుయ్యబట్టాడు. నియోజకవర్గం లో పెండింగ్ లో ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలని లేకుంటే రాజీనామా చేయాలన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కనక రాములు, మార్కెట్ కమిటీ చైర్మన్, కొయ్యడ వెంకటేశం, సుదర్శన్, లింగారావు తదితరులు పాల్గొన్నారు.



## పరిగిలో వైభవంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు..

**– శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయంలో రెండో రోజు ఘనంగా ఉత్సవాలు**

**– పెరుగు వసంతం, ఉట్టి పూజలు, అన్నప్రసాద వితరణ**





**పరిగి, సెప్టెంబర్ 05 (ప్రజాజ్యోతి) :** పరిగి పట్టణంలోని శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు రెండో రోజు అత్యంత వైభవంగా నిర్వహించారు. పరిగి పిఏసిఎస్ చైర్మన్ సిద్ధాంతి పార్థసారథి పంతులు ఆధ్వర్యంలో, పరిగి మున్సిపల్ చైర్‌పర్సన్ రజిత వెంకటేష్ పర్యవేక్షణలో జరిగిన ఈ ఉత్సవాల్లో పెరుగు వసంతం, ఉట్టి పూజలు, అన్నప్రసాద వితరణ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు, పట్టణ ప్రజలు పాల్గొని శ్రీకృష్ణునికి ప్రత్యేక పూజలు నిర్వహించి పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, మండల అధ్యక్షుడు వెంకట్ రాములు, రఘు మోహన్ రెడ్డి, లాల్ కృష్ణ ప్రసాద్, పిఏసిఎస్ వైస్ చైర్మన్ రాజా పుల్లారెడ్డి, చంద్రయ్య, చిన్న నర్సింహులు, దండు అశోక్, మాజీ కౌన్సిలర్ మల్లేష్, జరూపుల శ్రీనివాస్, రాధాకృష్ణారెడ్డి, ఆంజనేయులు, గణేష్, నివాచారి శ్రీనివాస్ రెడ్డి, పూజారి సంపద పంతులు, మహిళా నాయకులు సురేఖ, పావని, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు. అలాగే పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో హాజరై వేడుకలను విజయవంతం చేశారు.

## శ్రీ అభయాంజనేయ స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





**ఉప్పల్, సెప్టెంబర్ 5, ప్రజాజ్యోతి :** దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో ఎం జి ఆర్ ఐ వద్ద నిర్వహిస్తున్న శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయ వార్షిక బ్రహ్మోత్సవాల్లో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయం లో నిర్వహించిన ప్రత్యేక పూజలు, అభిషేక కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే స్వామివారి ఆశీస్సులు పొందారు. భక్తుల సౌకర్యార్థం ఆలయ నిర్వాహకులు చేపట్టిన ఏర్పాట్లను పరిశీలించారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని నియోజకవర్గంలో శాంతి, సౌభాగ్యం, అభివృద్ధి మరింతగా విస్తరించాలని స్వామివారిని కోరడం జరిగింది. అని ఎమ్మెల్యే తెలిపారు. ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించడం అభినందనీయమని పేర్కొంటూ, ఉత్సవాల్లో పాల్గొనే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని సంబంధిత నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వహణ అధికారి వెంకన్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ప్రవీణ్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవాలకు భారీగా ఏర్పాట్లు చేయండి

**– అధికారులను కోరిన మాజీ కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి**





**ఉప్పల్, సెప్టెంబర్ 5, ప్రజాజ్యోతి :** గణేష్ ఉత్సవాలకు భారీగా ఏర్పాట్లను చేయాలని ఉప్పల్ మాజీ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి అధికారులను కోరారు. ఉప్పల్ లోని నల్ల చెరువు సమీపంలోని గణేష్ నిమజ్జన కొలనును శనివారం మాజీ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి మున్సిపల్ అధికారులతో కలిసి పరిశీలించారు. భక్తులకు ఉత్సవాల, నిమజ్జన సమయంలో ఎలాంటి ఇబ్బంది కలగ కుండా ఉండేలా ఏర్పాట్లను చేయాలని ఈ సందర్భంగా రజిత పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ రాజ్ కుమార్, డిఈ వెన్నెల్ గౌడ్, సల్లా ప్రభాకర్ రెడ్డి బర్ల కృష్ణ. పీరంబి, పేరమ్మ టునా మహారాణ. గార్లపల్లి శివప్రసాద్. సింగారం గురుమూర్తి. పెంచలమ్మ, చిన్న ఎర్రమా, భవాని, కాశిం, చెరుకు శ్రవణ్ గౌడ్. కరుణాకర్ గుప్త. భీమేష్, తెలకల రాజు రెడ్డి రామ్ రెడ్డి సతీష్ ఐలయ్య రాము కార్తీక్ రవి, దుర్గారెడ్డి నరేష్ యాదవ్ రాము యాదవ్ ఉపేందర్ యాదవ్, నంగి శ్రీనివాస్ విజేందర్ రాజు విజయ్ కుమార్ సతీష్ నాయబ్, రసూల్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు, యువత సమస్యల పరిష్కారం కోసం భారీ ర్యాలీ

**– ముఖ్య అతిథిగా పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**



**ఉప్పల్, సెప్టెంబర్ 5, ప్రజాజ్యోతి :** విద్యార్థులు, యువత ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు విద్యార్థులు, నిరుద్యోగ యువత ఆధ్వర్యంలో శుక్రవారం భారీ ర్యాలీ నిర్వహించారు. రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే చెల్లించాలి, జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలి, యూత్ డిక్లరేషన్‌ను అమలు చేయాలి అనే ప్రధాన డిమాండ్లతో ఈ ర్యాలీ చేపట్టారు. ఈ సి ఐ ఎల్ ఎక్స్ రోడ్ ( రౌండ్ బిల్డింగ్ ) వద్ద ప్రారంభమైన ఈ భారీ ర్యాలీ రాధికశ రోడ్ వరకు కొనసాగింది. ఈ కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులు, యువతకు మద్దతు తెలిపారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ. విద్యార్థులు, నిరుద్యోగ యువత భవిష్యత్తుతో ముడిపడి ఉన్న సమస్యలను ప్రభుత్వం సీరియస్‌గా పరిగణించి వెంటనే పరిష్కరించాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న రీయింబర్స్‌మెంట్ బకాయిల ను చెల్లించడంతో పాటు, నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలను అమలు చేసి ఉద్యోగ అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. యువతకు భవిష్యత్తుపై భరోసా కల్పించేందుకు జాబ్ క్యాలెండర్ ను విడుదల చేసి, యూత్ డిక్లరేషన్‌ను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. విద్యార్థుల విద్యాభ్యాసానికి ఆర్థిక ఇబ్బందులు అడ్డంకిగా మారకుండా రీయింబర్స్‌మెంట్ బకాయిలను త్వరితగతిన విడుదల చేయాలని అన్నారు.

ఈ ర్యాలీలో ఉప్పల్ నియోజకవర్గానికి చెందిన మాజీ కార్పొరేటర్లు విద్యార్థులు, నిరుద్యోగ యువత, యువజన నాయకులు, విద్యార్థి సంఘాల ప్రతినిధులు యువ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. విద్యార్థుల హక్కుల కోసం, యువత భవిష్యత్తు కోసం, హామీల అమలు కోసం ఐక్యంగా పోరాడుదాం అంటూ నినాదాలతో ర్యాలీ ఉత్సాహంగా సాగింది.

## ఉపాధ్యాయులు రాధాకృష్ణన్ ఆశయాలను ఆచరణలో పెట్టాలి..

**– పి.ఆర్.టి.యు ఆధ్వర్యంలో ఘనంగా 139వ జయంతి వేడుకలు**



**పరిగి, సెప్టెంబర్ 5 (ప్రజాజ్యోతి) :** భారత మాజీ రాష్ట్రపతి, తత్వవేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ 139వ జయంతిని పురస్కరించు కుని పరిగి మండల పి.ఆర్.టి.యు శాఖ ఆధ్వర్యంలో మండల విద్యా వనరుల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వికారాబాద్ జిల్లా పి.ఆర్.టి.యు అధ్యక్షుడు కడియాల చంద్రశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి దోమ అమర్నాథ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్‌ను ఆదర్శంగా తీసుకుని విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ముఖ్యంగా బడుగు, బలహీన వర్గాల విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ చూపాలని, ఉపాధ్యాయ వృత్తి సమాజానికి మార్గదర్శకంగా నిలిచే విధంగా ప్రతి ఉపాధ్యాయుడు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో పి.ఆర్.టి.యు పరిగి మండల శాఖ అధ్యక్షుడు మంచనపల్లి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి డి.మనోహర్, గౌరవ అధ్యక్షుడు ఉస్మాన్ అలీ, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు రామాంజనేయులు, ఎస్. వెంకటయ్య, బాల్‌రాజు, కె. శ్రీశైలం, బుగ్గయ్య, రాకేష్, జిల్లా నాయకులు నిరంజన్ రెడ్డి, శివప్రసాద్, బాబ్యా నాయక్, మండల అసోసియేట్ అధ్యక్షుడు అనిల్, కార్యదర్శి రమేష్, వెంకట్ ప్రసాద్, శ్రీనివాస్, భీమయ్య, శ్రీశైలం, అశోక్ తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యార్థుల హామీల అమలుకు బీఆర్ఎస్ 'విద్యార్థి గర్జన'.. పాదయాత్రలో మహేష్ రెడ్డి

- ఫీజు రీయింబర్స్‌మెంట్, నిరుద్యోగ భృతి, మెగా డీఎస్సీ, జాబ్ క్యాలెండర్ అమలు చేయాలని డిమాండ్
- లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరిక





**పరిగి, సెప్టెంబర్ 05 (ప్రజాజ్యోతి) :** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం నిర్వహించిన 'విద్యార్థి గర్జన' కార్యక్రమంలో భాగంగా పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం భారీ ర్యాలీ, పాదయాత్ర నిర్వహించారు. పరిగి పట్టణంలోని కొడంగల్ చౌరస్తా నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు విద్యార్థులతో కలిసి పాదయాత్ర చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలిపారు.

ఈ సందర్భంగా మహేష్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులకు ఇచ్చిన ఫీజు రీయింబర్స్‌మెంట్, నిరుద్యోగ భృతి, విద్యార్థినులకు స్కూటీలు, మెగా డీఎస్సీ, జాబ్ క్యాలెండర్, రెండు లక్షల ఉద్యోగాల హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. గురుకుల విద్యాసంస్థల పరిస్థితి రోజురోజుకు దిగజారుతోందని, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల కాకపోవడంతో పేద విద్యార్థులు చదువులకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

విద్యార్థుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తోందని ఆరోపించిన ఆయన, ఇప్పటికైనా ప్రభుత్వం హామీల అమలుపై స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని కోరారు. లేని పక్షంలో విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొప్పుల అనిల్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్, మాజీ ఏఎంసి చైర్మన్ సురేందర్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మాజీ జడ్పీటీసీ కో ఆప్షన్ మెంబర్ మీర్ మహేమూద్ అలీ, సీనియర్ నాయకులు ప్రవీణ్ కుమార్ రెడ్డి, కౌన్సిలర్లు మీర్ తాహేర్ అలీ, జేఏసి రవికుమార్, మాజీ కౌన్సిలర్ ఎదిరే కృష్ణ తోపాటు బీఆర్ఎస్ నాయకుల, ప్రజాప్రతినిధులకు, కార్యకర్తలు, వివిధ పాఠశాల విద్యార్థులు, పట్టణ అలాగే పలు గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పోట్లీ మహారాజ్ దేవస్థానంలో అవినీతి రాజ్యం మేలుతోంది!

**– అభివృద్ధి పేరుతో కోట్ల రూపాయల కుంబకోణం**

**– మార్గదర్శకుడుగా వ్యవహరిస్తున్న ఈవో**

**– బిఆర్ఎస్ నాయకుడు సంతోష్ కుమార్ విమర్శ**





**తాండూరు సెప్టెంబర్ 4(ప్రజా జ్యోతి :** వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలోని శ్రీ పోట్లీ మహారాజ్ దేవస్థానం ప్రాంగణంలో జరుగుతున్న అభివృద్ధిలో అక్రమాలు, అవినీతి రాజ్యమేలుతుందని బిఆర్ఎస్ పార్టీ నాయకుడు సంతోష్ కుమార్ ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి పేరుతో దేవాదాయ శాఖ అధికారి నరేందర్ కనుసన్నల్లో కోట్ల రూపాయల అవకతవకలు జరుగుతున్న చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇట్టి వ్యవహారానికి సంబంధించి మా వద్ద అన్ని ఆధారాలతో కూడిన పత్రాలు ఉన్నాయని స్పష్టం చేశారు. ముఖ్యంగా దేవస్థానం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన దుకాణ సముదాయాలను ఎవరికి కేటాయించారు? ఎవరి ద్వారా కేటాయించారు అనే విషయంలో ఎందుకు రహస్యంగా వ్యవహరిస్తున్నారని ప్రశ్నించారు. ఒక్కో దుకాణదారు వద్ద ఎంత మొత్తంలో అడ్వాన్స్ తీసుకున్నారు అనేది మా వద్ద ఉందన్నారు. అట్టి డబ్బు ఎవడబ్బ సొమ్మని దేవస్థానం ఖాతాలో జమ చేయకుండా రాబందుల్లా ఎత్తుకు వెళ్లారని ఆరోపించారు. అభివృద్ధి పేరుతో కోట్ల రూపాయలు చేతులు మారాయనేది వాస్తవం కాదా అంటూ గుర్తు చేశారు.

ప్రస్తుతం నూతనంగా నిర్మిస్తున్న దుకాణ సముదాయాలను ఎవరికి కేటాయించారో ఆ జాబితా బయటపెట్టాలని సవాల్ విసిరారు. ఒక్కో దుకాణానికి లోలోపల ఒప్పందల ప్రకారం తీసుకున్న అడ్వాన్స్ వివరాలను కూడ బయటపెట్టాలని డిమాండ్ చేశారు. దుకాణాలను దక్కించుకోవడానికి అడ్వాన్సుగా ఇచ్చే డబ్బులను దేవస్థానం బ్యాంక్ ఖాతాలో జమ చేసినట్లు రసీదులు ఉంటే బయటపెట్టాలని డిమాండ్ చేశారు. అక్కడ జరుగుతున్న అవినీతి అక్రమాలకు వత్తాసు పలుకుతూ దేవాదాయ శాఖ అధికారి నరేందర్ జేబులు నింపుకుంటున్నాడని ఆరోపించారు. దేవాలయంలో నూతనంగా నిర్మిస్తున్న దుకాణ సముదాయాలకు సంబంధించి భహిరంగంగా టెండర్లు వేసి వ్యాపారాలకు కేటాయించాలన్నారు. శ్రీ పోట్లీ మహారాజ్ దేవస్థానం అభివృద్ధి పేరుతో నిజంగా ప్రజా ప్రయోజనం కోసం పనులు జరుగుతున్నాయా? లేక ఆ పేరుతో ఆర్థిక అవకతవకలు జరుగుతున్నాయా అనే దానిపైన స్పష్టత రావాలన్నారు.

దేవస్థానం ఆస్తులు ప్రజలవని ప్రతి రూపాయికి ప్రజలకే లెక్క చెప్పాలని డిమాండ్ చేశారు. అభివృద్ధి పేరుతో అబద్ధపు మాటలు మాటలు చెప్పి తప్పించుకునే ప్రయత్నం చేయొద్దన్నారు.

దేవాలయం వద్ద అవినీతి అక్రమాలు జరిగాయనడాని కి ప్రస్తుతం జరుగుతున్న లోపకారి ఒప్పందమే అని దీనికి బహిరంగ చర్చకు కూడ మేము సిద్ధంగా ఉన్నామని చెప్పారు. ఎవరెవరికి ఎంత చేతులు మారాయో కూడా త్వరలోనే ప్రకటిస్తామని హెచ్చరించారు.

## కొత్తూరులో ఘనంగా గణేష్ ఆగమాన్ అదరహో

**– యువజన యూత్ ఆధ్వర్యంలో అట్టహాసంగా గణపతి సాగతోత్సవం**

**– ముఖ్యఅతిథిగా హాజరై స్వాగతం పలికిన జండగూడెం సుదర్శన్ గౌడ్, మొర్ర క్రాంతి రెడ్డి, ఇందూరి శ్రీనివాస్**

**– కొత్తూరు బైపాస్ నుండి పాత మున్సిపల్ కార్యాలయం వరకు బ్యాండ్ తో గణేష్ శోభాయాత్ర భారీ ఎత్తున పాల్గొన్న ప్రజలు**







**కొత్తూరు సెప్టెంబర్ 05 (ప్రజా జ్యోతి) :** గణేష్ చతుర్థి సందర్భంగా గణనాథుడికి స్వాగతం పలుకుతూ నిర్వహించిన ఆగమాన్ కార్యక్రమం కొత్తూరులో కన్నుల పండుగగా అంగరంగ వైభవంగా జరిగింది. యువజన యూత్ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జండగూడెం సుదర్శన్ గౌడ్, మొర్ర క్రాంతి రెడ్డి, ఇందూరి శ్రీనివాస్ హాజరై గణనాథుడికి స్వాగతం పలికారు. అనంతరం కొత్తూరు బైపాస్ నుంచి పాత మున్సిపల్ కార్యాలయం వరకు బ్యాండ్ మేళంతో యువత నృత్యాలు చేస్తూ ఆగమాన్ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భారీ ఎత్తున ప్రజలందరూ పాల్గొని గణనాథుడికి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో నాయకులు రవీందర్ యాదవ్, నాగరాజు చారి, తుప్పర రమేష్, తుప్పర రవి, జగన్ గౌడ్, రాజు యాదవ్, గణేష్ యాదవ్, బండి శ్రావణ్, రాజు యాదవ్, గోవింద్ నాయక్, విష్ణు చారి, భాస్కర్, పెంటయ్య యాదవ్, చింత సాయి తేజేశ్వర్, బాలు, వెంకటేష్, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీని మరింత అభివృద్ధి చేస్తాం

- కొత్తూరు మండల అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి
- కాంగ్రెస్ పార్టీ మండల నూతన కార్యదర్శిగా మామిడి నవీన్ రెడ్డి





**కొత్తూర్ సెప్టెంబర్ 05 (ప్రజా జ్యోతి) :** కాంగ్రెస్ పార్టీని మండలంలో మరింత అభివృద్ధి చేస్తానని మండల అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి అన్నారు. శనివారం కొత్తూరు మండలంలోని పెంజర్ల గ్రామానికి చెందిన మామిడి నవీన్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శిగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన మండల కార్యదర్శి నవీన్ రెడ్డి మాట్లాడుతూ..తనకు మండల కార్యదర్శిగా బాధ్యతలు అప్పగించిన పార్టీ అధిష్ఠానానికి, మండల అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ అంబటి ప్రభాకర్, స్థానిక నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు ఎర్రోళ్ల జగన్, గ్రామ కమిటీ అధ్యక్షుడు దేశాల రమేష్, గ్రామ కమిటీ ప్రధాన కార్యదర్శి మామిడి శ్రీకాంత్ రెడ్డి, గ్రామ కమిటీ వైస్ ప్రెసిడెంట్ షేక్ నిజాముద్దీన్ రాజేందర్ రెడ్డి, పుల్ల రెడ్డి, నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 14వ వార్డులో విద్యుత్ దీపాల ఏర్పాటు

**– ప్రజలకు మెరుగైన సౌకర్యాలు**

**– అనంతరెడ్డి కాలనీ, నిజాం కాలనీ, పోచమ్మ ఆలయ పరిసరాల్లో ప్రత్యేక చర్యలు చేపట్టిన కౌన్సిలర్ సరిత ఆంజనేయులు**



**పరిగి, సెప్టెంబర్ 05 (ప్రజాజ్యోతి):** పరిగి మున్సిపల్ పరిధిలోని 14వ వార్డులో ప్రజల సౌకర్యార్థం విద్యుత్ దీపాలను ఏర్పాటు చేసినట్లు వార్డు కౌన్సిలర్ సరిత ఆంజనేయులు తెలిపారు. అనంతరెడ్డి కాలనీ శివాలయం రోడ్డులో, నిజాం కాలనీ శారద ఫంక్షన్ హాల్ దగ్గర, బహార్ పేట్ ఎస్సి కాలనీ పోచమ్మ ఆలయ సమీప ప్రాంతాల్లో విద్యుత్ శాఖ సిబ్బంది సహకారంతో విద్యుత్ దీపాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ సరిత ఆంజనేయులు మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడంలో తాను ఎల్లప్పుడూ ముందుంటానని అన్నారు. వార్డులో ఎక్కడైనా సమస్యలు తలెత్తిన వెంటనే స్పందిస్తూ పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. కాలనీ వాసులు తమ సమస్యలను తన దృష్టికి తెచ్చిన వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. విద్యుత్ దీపాల ఏర్పాటు పట్ల కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తూ కౌన్సిలర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ఫ్రీ లెఫ్ట్ ఏర్పాట్లపై ప్రత్యేక చొరవ

**– నాచారం నుండి ఉప్పల్ వెళ్లేవారికి ఫ్రీ లెఫ్ట్ ఏర్పాటు చేయండి**

**– ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

**– హబ్సిగూడ చౌరస్తా వద్ద ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలి**



**ఉప్పల్, సెప్టెంబర్ 5, ప్రజాజ్యోతి :** నాచారం మీదుగా ఉప్పల్ వెళ్లే వాహనదారులకు హబ్సిగూడ చౌరస్తా వద్ద తీవ్ర ట్రాఫిక్ ఇబ్బందులు ఎదురవు తున్నాయని తక్షణమే అక్కడ ఫ్రీ లెఫ్ట్ ఏర్పాటు చేయాలని ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి కోరారు. నాచారం నుండి ఉప్పల్ తార్నాక వైపు వెళ్లే వాహనాలు పెద్ద సంఖ్యలో ఉండటంతో హబ్సిగూడ చౌరస్తా వద్ద సిగ్నల్ పడిన ప్రతిసారి వాహనదారులు సుమారు 10 నుంచి 12 నిమిషాల వరకు వేచి ఉండాల్సి వస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. ముఖ్యంగా ఉదయం, సాయంత్రం రద్దీ సమయాల్లో హబ్సిగూడనుండి హెచ్‌ఎంటి నగర్ కమాన్ వరకు ట్రాఫిక్ నిలిచిపోయివాహనాలు నెమ్మదిగా కదులుతున్నాయని పేర్కొన్నారు. తార్నాక వైపు వెళ్లే వాహనాలకు సిగ్నల్ ఉండటం తో పాటు, ఉప్పల్ వైపు వెళ్లే వాహనాలకు ప్రత్యేక ఫ్రీ లెఫ్ట్ లేకపోవడం వల్ల ఉప్పల్ వెళ్లే వాహనాలు కూడా సిగ్నల్ కోసం వేచి ఉండాల్సివస్తోందని తెలిపారు.

దీంతో ట్రాఫిక్ రద్దీ మరింత పెరుగు తోందన్నారు ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం గా హబ్సిగూడ చౌరస్తాలో ఫ్రీ లెఫ్ట్‌కు అడ్డుగా ఉన్న పురాతన భవనాన్ని తొలగించి, రోడ్డును అవసర మైన మేరకు విస్తరించి ఉప్పల్ వైపు వెళ్లే వాహనాలకు ప్రత్యేక ఫ్రీ లెఫ్ట్ ఏర్పాటు చేయాలని ఎంఎంసీ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి ని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కోరారు అదేవిధంగా నియోజకవర్గం లోని పలు ప్రాంతాల్లో ఫ్రీ లెఫ్ట్‌లు ఆక్రమణలకు గురైనట్లు తమ దృష్టికి వచ్చిందని, అన్ని ఫ్రీ లెఫ్ట్‌లను తక్షణమే పరిశీలించి ఆక్రమణలను తొలగించి, వాహనదారులకు సులభంగా రాకపోకలు సాగించేలా ఫ్రీ లెఫ్ట్‌లను అందుబాటులోకి తీసుకు రావాలని ఎమ్మెల్యే కోరారు ఎమ్మెల్యే విజ్ఞప్తిపై ఎంఎంసీ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి సానుకూలంగా స్పందిస్తూ త్వరలోనే నియోజకవర్గం లోని అన్ని ఫ్రీ లెఫ్ట్‌లను పరిశీలించి అవసరమైన చర్యలుతీసుకుని వాహనదారుల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్, విఠల్ యాదవ్, కట్ట బుచ్చన్న గౌడ్, చంద్రశేఖర్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు బియ్యం బస్తాలు పంపిణీ చేసిన మాజీ కార్పొరేటర్ గంధం జ్యోత్స్నానాగేశ్వరావు



**ఉప్పల్, సెప్టెంబర్ 5, ప్రజాజ్యోతి :** రామంతాపూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ గంధం జ్యోత్స్న మాట్లాడుతూ ఆర్థికంగా వెనుకబడిన, శారీరక వైకల్యం తో ఇబ్బంది పడుతున్న దివ్యాంగులను ఆదుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. వికలాంగులకు తన సొంత ఖర్చులతో ఉచితంగా బియ్యం బస్తాలు పంపిణీ చేశారు. దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ముందు ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు సురం శంకర్, నందు, తదితరులు పాల్గొన్నారు.

### విద్యార్థులు లక్ష్యంతో చదవాలి..
## విజయం సాధించాలి: జడ్జి మారగాని

● ప్రతి విద్యార్థికి తప్పు, ఒప్పులపై అవగాహన ఉండాలి



**సత్తుపల్లి సెప్టెంబర్05(ప్రజా జ్యోతి)** ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యంతో చదివి, విజయం సాధించాలని ఆరవ అదనపు జిల్లా జడ్జి, సత్తుపల్లి మండల లీగల కమిటీ చైర్మన్ మారగాని శ్రీనివాసరావు అన్నారు. శనివారం పెనుబల్లి జూనియర్ కళాశాలలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ,ప్రతి విద్యార్థి చట్టాల గురించి తెలుసుకోవాలని, చట్టాలపై అవగాహన ఉండాలని, మంచి చెడు పూర్తిగా తెలుసుకోవాలని, చెడును వదిలేసి, మంచిని ఆశ్రయిస్తే భవిష్యత్తులో విజయాలు సాధించవచ్చని, చట్టాల గురించి, ఫోక్సో, బి ఎన్ ఎస్, ఎన్ డి పి ఎస్, సివిల్, క్రిమినల్ కేసులు పై క్షుణ్ణంగా వివరించారు. 18 సంవత్సరాలు దాటిన వారు మాత్రమే వాహనాలు నడపాలని, డ్రగ్స్ కి దూరంగా ఉండాలని, మంచి గా చదివి జీవితంలో నిలబడితే తల్లిదండ్రులకు ,సమాజానికి మంచి పేరు తీసుకురావచ్చు అని, లక్ష్యంతో చదవాలని విద్యార్థులకు సూచించారు. సమాజంలో ఉపాధ్యాయులను, తల్లిదండ్రులను గౌరవించి వారిని మర్యాదగా చూసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెనుబల్లి సీఐ ముత్తిలింగం, కళాశాల ప్రిన్సిపల్ ప్రవీణ్, ఎస్ ఐ షాకీర్, అధ్యాపకులు,విద్యార్థులు ఉన్నారు.

### అడిషనల్ ఇంజనీర్‌గా
## బాధ్యతలు స్వీకరించిన సంతోష్ కుమార్

● బదిలీపై వెళుతున్న రవికుమార్‌కి ఘన సత్కారం ఐఎన్‌టియుసి తీగల క్రాంతి



**సత్తుపల్లి సెప్టెంబర్05(ప్రజా జ్యోతి)** సత్తుపల్లి ఏరియా సివిల్ డిపార్ట్మెంట్లో సీనియర్ ఇంజనీర్ గా విధులు నిర్వహిస్తూ, బదిలీపై శ్రీరాంపూర్ ఏరియాకు వెళుతున్న రవికుమార్ ను సత్కరించి,అభినందనలు తెలియజేసిన ఐఎన్టీయూసీ ఉప ప్రధాన కార్యదర్శి తీగల క్రాంతి కుమార్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సత్తుపల్లి ఏరియా సింగరేణి క్వార్టర్, కమ్యూనిటీ హాల్, ఇండోర్ స్టేడియం, జేవియర్ ఓపెన్ కాస్ట్ వర్క్ షాప్, కిష్టారం కాలనీ, కిష్టారం ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టు లో వివిధ నిర్మాణాల ఏర్పాటులో క్రియాశీలక పాత్ర పోషించారు.అదేవిధంగా సివిల్ అధికారి రవికుమార్ విధుల పట్ల అంకితభావం, సంస్థ పై అపారమైన గౌరవం వృత్తినే దైవంగా భావించి , క్రమశిక్షణ, నీతి, నిజాయితీ పట్టుదల లాంటి అనేక గుణ గణాలు కలిగిన అత్యుత్తమ అధికారిగా గుర్తింపు పొందిన ఆయన కార్మికులతో పాటు తోటి అధికారులతో మంచి సత్సంబంధాలు కలిగి ఉన్నాడని కార్మిక సంక్షేమానికి ఎంతగానో దోహద పడ్డాయని ఈ సందర్భంగా తెలియచేశారు. ఏరియా ఉత్తమ అధికారిగా ప్రతిభ కనబరిచి యాజమాన్యంతో సత్తుపల్లి ఏరియా ఉత్తమ అధికారిగా అవార్డు అందుకున్నారని ఈ సందర్భంగా క్రాంతి కుమార్ అభినందించారు. అనంతరం సత్తుపల్లి ఏరియా అడిషనల్ ఇంజనీర్ గా బాధ్యతలు స్వీకరించిన సంతోష్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసి స్వాగతం పలికారు. సత్తుపల్లి ఏరియా ఉద్యోగులకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని కోరారు.

## ఉపాధ్యాయులే సమాజానికి నవనిర్మాతలు డాక్టర్ మట్టా



**సత్తుపల్లి సెప్టెంబర్05(ప్రజా జ్యోతి)** విశిష్ట తత్వవేత్త, భారత మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని సత్తుపల్లి పట్టణంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహానికి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం సత్తుపల్లి పట్టణంలోని మెయిన్ రోడ్డులో ఉన్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే పాత సెంటర్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఉత్తమ సేవలు అందిస్తున్న ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు,విద్యార్థులకు విద్యాబోధనతో పాటు సమాజానికి విలువలు, క్రమశిక్షణ, నైతికతను అందిస్తూ భావి తరాల నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్నారని కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు పేర్కొన్నారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణను ఆదర్శంగా తీసుకొని ప్రతి విద్యార్థి చదువులో ముందుండాలని భవిష్యత్తు నిర్ణయించుకొని చదవాలని, మంచి చదువుతోనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ రెహానా కమల్ పాషా, మున్సిపల్ వైస్ చైర్మన్ బొంతు సుమలత వేణు, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, వార్డు కౌన్సిలర్లు, మందపాటి ప్రభాకర్ రెడ్డి, జొన్నలగడ్డ శ్రీనివాసరావు,మండల విద్యాశాఖ అధికారి నక్కా రాజేశ్వరరావు,సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు గాదె చెన్నారావు,షరీఫ్, కార్యకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సదాశివుని పాలెంలో ఉపాధ్యాయుల దినోత్సవ వేడుకలు

● ప్రతి విద్యార్థి గొప్ప వాళ్లను ఆదర్శంగా తీసుకొని చదవాలి: హెచ్‌ఎం కమల కుమారి



**సత్తుపల్లి సెప్టెంబర్05(ప్రజా జ్యోతి)** దివంగత మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి వేడుకలను, మండల పరిధిలోని సదాశివుని పాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు దమ్మాలపాటి కమల కుమారి ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారతదేశానికి రెండవ రాష్ట్రపతిగా బాధ్యతలు తీసుకున్న తర్వాత, ఆయన పుట్టిన రోజు సెప్టెంబర్ 05, 1888లో జన్మించినారు. ఆయన జన్మదిన వేడుకలు గొప్పగా జరుపుకోవాలని అందరికీ గుర్తు ఉండాలి అనే ఉద్దేశం తోటి,గురువులను పూజించటం గొప్ప విషయమని ఆయన పుట్టినరోజును గురుపూజోత్సవ దినోత్సవం గా ప్రకటించాలని, ఆయన ఆదేశించడంతో సెప్టెంబర్ 5 గురుపూజోత్సవ దినోత్సవ వేడుకలను జరుపుకున్నారని అన్నారు. ప్రతి విద్యార్థి గొప్ప వాళ్లను ఆదర్శంగా తీసుకొని చదువుకుంటే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, సుదర్శన్, పుల్లారావు,గౌరీ కుమారి,శిరీష,రజిని, సుకన్య, వెంకటేష్,విద్యార్థులు ఉన్నారు.

## క్రమశిక్షణే విజయానికి తొలిమెట్టు: మాడిశెట్టి

**కల్లూరు, సెప్టెంబర్ 5 : ప్రజా జ్యోతి** ప్రపంచంలో పలు రంగాలలో విజయ దుందుభి మోగిస్తూ రాణిస్తున్న పలువురు ప్రముఖుల విజయానికి క్రమశిక్షణ మొట్టమొదటి కారణమని నవ్య జ్యోతి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మాడిశెట్టి దుర్గాప్రసాద్ అన్నారు. శనివారం పట్టణంలోని స్థానిక నవ్య జ్యోతి జూనియర్ కాలేజ్ ఆవరణమునందు ఆడంబరంగా ఫ్రెషర్స్ డే మరియు గురుపూజోత్సవాన్ని ఘనంగా జరుపుకొనుట జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాడిశెట్టి దుర్గాప్రసాద్ క్రమశిక్షణ తద్వారా జీవిత విజయం అనే అంశంపై మాట్లాడి విద్యార్థులను చైతన్యపరిచారు. తధానంతరం కల్లూరు మండల స్థాయిలో నిర్వహించిన పలు పోటీలలో ప్రధమ స్థానం మరియు ద్వితీయ స్థానం సాధించిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతుల ప్రధానము చేశారు. మరియు గురుపూజోత్సవము సందర్భముగా గురువులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. కళాశాల ఆవరణంలో నిర్వహించిన ఈ ఫ్రెషర్స్ డే వేడుకలలో విద్యార్థిని విద్యార్థులు ఉత్సాహభరితంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.



# మణుగూరులో రక్తపుటేరులు..!

● మరో ఉత్తరప్రదేశ్‌గా మారానున్న మణుగూరు.? ● ఎంకె గ్యాంగ్ హత్య మరువకముందే మళ్లీ పోలీస్ స్టేషన్ సాక్షిగా బాహాబాహీ ● భయంలో మణుగూరు ప్రజలు! ● మణుగూరులో శాంతిభద్రతలు పూర్తిగా విఫలం ● వరుస ఘర్షణలతో ప్రజల్లో వణుకు! ● ప్రజాజ్యోతి ప్రతినిధిపై ఎస్సై అరాచకం ● ప్రతినిధి ఫోన్ గుంజుకొని ఫోటోలు ఎందుకు తీశావ్ అంటు డిలీట్ చేయాలని బెదిరింపు! ● వార్త కథనం కోసం ఫోటోలు తీస్తే నేరమా? ● మణుగూరులో పత్రికా స్వేచ్ఛపై పోలీస్ దాడి! ● పోలీసులు ఉన్నారా? లేరా? అని స్థానికుల ప్రశ్న! ● ఒక వైపు హత్య..మరో వైపు ఘర్షణ..ఇంకో వైపు విలేకరిపై బెదిరింపు ● విధుల్లో మణుగూరు పోలీస్ పూర్తిగా ఫెయిల్యూర్! ● జిల్లా ఎస్పీ జోక్యం చేసుకోవాలని కోరుతున్న మణుగూరు ప్రజలు!







భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు పరిస్థితి రోజురోజుకూ దిగజారుతోంది. నిన్న మొన్నటి వరకు ప్రశాంతంగా ఉండే మణుగూరు పట్టణం ఇప్పుడు నేరాలకు, గ్యాంగ్ వార్ లకు అడ్డాగా మారింది. కొద్ది రోజుల క్రితమే ఎంకె గ్యాంగ్ చేతిలో శివ అనే యువకుడు దారుణ హత్యకు గురైన ఘటన మరువకముందే, నడిరోడ్డుపై మరోసారి యువకులు రక్తం వచ్చేలా కొట్టుకోవడం కలకలం రేపుతోంది. అందరు చూస్తూ ఉండగానే ఓ ఆటో డ్రైవర్, మ్యాజిక్ ట్రాలీ డ్రైవర్ నడిరోడ్డుపై బాహిబాహిగా కొట్టుకొని రక్తపుటేరులు పారిస్తుంటే పోలీసులు ఏం చేస్తున్నారని...? ప్రజలు విమర్శలు కురిపిస్తున్నారు.

**భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్ ప్రతినిధి/ మణుగూరు, సెప్టెంబర్ 05, (ప్రజాజ్యోతి) :** ఒకప్పుడు ప్రశాంతతకు, కార్మికుల కష్టానికి, ఆప్యాయతకు నిలయంగా ఉండే మణుగూరు పట్టణంలో ఇప్పుడు యువకుల ఆగడాలతో అలజడి మొదలైంది. సోషల్ మీడియా రీల్స్, సినిమాల ప్రభావం, విచ్చలవిడి స్వేచ్ఛతో యువత దారి తప్పుతున్న తీరు తల్లిదండ్రులను, ప్రజలను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. మద్యం, గంజాయి మత్తులో గ్యాంగులుగా ఏర్పడి, తామే పెద్ద రౌడీలమన్న భ్రమలో అమాయకులపై దాడులకు పాల్పడటం ఇప్పుడు మణుగూరులో ఫ్యాషన్ గా మారింది. శుక్రవారం రాత్రి అంబేద్కర్ కూడలిలో పోలీస్ స్టేషన్ కూతవేట దూరంలో ముగ్గురు యువకులు నడి రోడ్డుపై విచక్షణ రహితంగా అందరు చూస్తుండగా, ట్రాఫిక్ ను సైతం స్థంబింపజేసి దాడికి పాల్పడిన ఆ సమయంలో స్టేషన్ నుంచి పోలీసులేవరు రాకపోవడం గమనార్హం. అది మరువకముందే శనివారం స్టేట్ బ్యాంక్ సమీపంలో ఆటో డ్రైవర్ మరో వ్యక్తి పై దాడి చేశాడు.ఇరువురు మధ్య ఘర్షణ చోటు చేసుకుంది.సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు వారిని చెదరగొట్టి పంపివ్వడం జరిగింది.పోలీసుల అలసత్వం వల్లే గొడవలు, అల్లర్లు, హత్య, రౌడీ గ్రూప్ లు ఏర్పడుతున్నాయని స్థానిక ప్రజానీకం వాపోతున్నారు.

**మరో ఉత్తరప్రదేశ్‌గా మారానున్న మణుగూరు...?**
పట్టణంలో గస్తీ లేదు, అల్లర్లు చేసే యువకులపై నిఘా లేదు, గొడవలు అదుపు చేయడం అంతకన్నా లేదని స్థానికుల చర్చ అంబేద్కర్ సాక్షిగా చర్చనీయంశంగా మారింది. రానురాను మణుగూరులో ఇదే పరిస్థితి కొనసాగితే ప్రశాంతంగా ఉన్న మణుగూరు మరో ఉత్తరప్రదేశ్ రాష్ట్రంగా మారడం ఖాయమని పట్టణ ప్రజలు ఆందోళన చెందుతున్నారు. అంతేగాక మణుగూరులో శాంతిభద్రతలు పూర్తిగా అదుపు తప్పయానే విమర్శలు జోరుగా వ్యక్తమవుతున్నాయి. యువత మాదకద్రవ్యాలకు, గ్యాంగ్ కల్చర్ కు అలవాటుపడి ఇలా అదుపు తప్పుతున్నారా? అనే చర్చ జరుగుతోంది. పట్టణంలో పోలీసులు సరైన గస్తీ, నిఘా ఏర్పాటు చేయకపోవడంతోనే ఇలాంటి ఘటనలు పునరావృతం అవుతున్నాయని స్థానిక మేధావులు చర్చించుకుంటున్నారు. ఏ ప్రభుత్వంలో లేని హత్యలు, గొడవలు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మణుగూరు పట్టణంలో రౌడీయిజం, మాదకద్రవ్యాలకు, గ్యాంగ్ కల్చర్ కు మారిందని మేధావులు చర్చుకుంటున్నారు.

**ఫోటోలు ఎందుకు తీశావ్ అని ప్రజాజ్యోతి క్రైమ్ ప్రతినిధిపై ఓ ఎస్సై దౌర్జన్యం..**
పోలీసులు చేయాల్సింది నేరాన్ని అదుపు చేయడం, కానీ మణుగూరు పట్టణంలో సీన్ రివర్స్ అయింది. నడిరోడ్డుపై జరిగిన ఘర్షణను తన విధి నిర్వహణలో భాగంగా ఫోటోలు తీస్తున్న ప్రజాజ్యోతి క్రైమ్ ప్రతినిధి పై ఓ ఎస్సై దౌర్జన్యానికి దిగడం ఇప్పుడు పెద్ద వివాదంగా మారింది. పోలీస్ స్టేషన్ సాక్షిగా ప్రతినిధి చేతిలో ఉన్న ఫోన్ ను బలవంతంగా గుంజుకొని, “ఫోటోలు ఎందుకు తీశావ్” అంటూ ఫోన్లో ఉన్న ఫోటోలను డిలీట్ చేశారు. కర్తవ్యంలో భాగంగా ఫోటోలు తీసిన సదరు పాత్రికేయున్ని బెదిరించడం ఏంటని జర్నలిస్ట్ సంఘాలు మండిపడుతున్నాయి. ఇది పత్రికా స్వేచ్ఛపై నేరుగా దాడి చేయడమేనని వాపోతున్నారు. బొంబాయి హైకోర్టు పోలీస్ స్టేషన్ నిషిద్ధ ప్రదేశం కాదని, ఫోటోలు తీయొచ్చని స్పష్టంగా చెప్పినా, ఎస్సై ఇలా ప్రవర్తించడం చట్టాన్ని ఉల్లంఘించడమే తెలుస్తోంది. గ్యాంగ్ లను అదుపు చేయాల్సిన పోలీసులు, గ్యాంగ్ స్టర్లకు వత్తాసు పలుకుతున్నారా అనే అనుమానాలు కూడా వ్యక్తం అవుతున్నాయి. దీన్ని కప్పిపుచ్చుకోవడానికే పోలీసులు వార్తలు రాసే విలేకరులపై పగబట్టడం మణుగూరు పోలీసింగ్ తీరుకు అద్దం పడుతోందని ప్రజలు విమర్శిస్తున్నారు.

**జిల్లా ఎస్పీ జోక్యం చేసుకుంటారా..! లేక మణుగూరు పోలీస్ వింగ్ ను మారుస్తారా..?**
మొత్తంగా మణుగూరులో పరిస్థితి చేయి దాటిపోయింది. మొన్న హత్య, నిన్న నడిరోడ్డు పై ఘర్షణ ఆపై దాడి దీంతో శాంతిభద్రతలు పూర్తిగా ప్రశ్నార్థకంగా మారాయి. ఇకనైనా జిల్లా ఎస్పీ స్వయంగా జోక్యం చేసుకొని శాంతిభద్రతలను పటిష్ఠంగా అములు చేస్తారా..? లేక మణుగూరు పోలీస్ వింగ్ ను పూర్తిగా మారుస్తారా అనేది చర్చనీయంశంగా మారింది. మణుగూరులో రోజురోజుకూ పెరుగుతున్న గ్యాంగ్ కల్చర్ పై ఉక్కుపాదం మోపి, రౌడీషీటర్లపై నిఘా పెట్టాలని మండల ప్రజలు, మేధావులు డిమాండ్ చేస్తున్నారు. అంతేకాకుండా విధి నిర్వహణలో ఉన్న ప్రజాజ్యోతి ప్రతినిధిపై దౌర్జన్యం చేసి, ఫోన్ గుంజుకున్న ఎస్సై పై తక్షణమే విచారణ జరిపి శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని జర్నలిస్ట్ సంఘాలు డిమాండ్ చేస్తున్నారు. లేకపోతే ప్రశాంతమైన మణుగూరు కాస్తా నేరాలకు నిలయమైన మరో ఉత్తరప్రదేశ్ రాష్ట్రంగా మారడం ఖాయమని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## కాంగ్రెస్ పై బీఆర్‌ఎస్ యువసేన ఫైర్

● అంబేద్కర్ సెంటర్ వద్ద దద్దరిల్లిన నినాదాలు..!
● కాంగ్రెస్ మోసపూరిత పథకాలపై బీఆర్‌ఎస్ రగడ...
● తహసీల్దార్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ.!
– హామీలు ఏమయ్యాయి? అంటు కాంగ్రెస్ సర్కార్ పై యువజన సంఘం నిప్పులు..!





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా క్రైమ్ ప్రతినిధి./ మణుగూరు సెప్టెంబర్ 05 (ప్రజాజ్యోతి)** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తూ ప్రవేశపెడుతున్న మోసపూరిత పథకాలకు వ్యతిరేకంగా పోరుబాటలో భాగంగా శనివారం మణుగూరు లో బీఆర్ఎస్ పార్టీ యువజన సంఘం ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. మణుగూరు పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ నుండి ప్రారంభమైన ఈ ర్యాలీ ప్రధాన రహదారి మీదుగా తహసీల్దార్ కార్యాలయం వరకు సాగించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ యువ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. “కాంగ్రెస్ హఠావో – తెలంగాణ బచావో”, “మోసపూరిత హామీలు నశించాలి” అంటూ నినాదాలతో అంబేద్కర్ సెంటర్ వద్ద దద్దరిల్లించారు.అనంతరం వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీ లు ఏమయ్యాయని ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చి నెలలు గడుస్తున్నా ఒక్క హామీని కూడా సక్రమంగా అమలు చేయలేదని, ప్రజలను నట్టేట ముంచారని ఆగ్రహం వ్యక్తం చేశారు.బీఆర్ఎస్ హయాంలో అమలైన అభివృద్ధి, సంక్షేమ పథకాలను కాంగ్రెస్ తుంగలో తొక్కుతోందని, నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు ఇవ్వకుండా మోసం చేస్తోందని మండిపడ్డారు. కాంగ్రెస్ తీరును ప్రజలు గమనిస్తున్నారని, రాబోయే రోజుల్లో తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.ఈ ర్యాలీలో యువజన నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎక్సైజ్ సీఐ, ఎస్ఐ

● ఎమ్మెల్యే పాయంను మర్యాదపూర్వక కలిసిన అధికారులు
● ఎక్సైజ్ అధికారులకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

**మణుగూరు, సెప్టెంబర్ 05 (ప్రజాజ్యోతి) :** మండలంలో నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన ఎక్సైజ్ అధికారులు శుక్రవారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును



మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నూతన ఎక్సైజ్ సీఐ కె.నాగేశ్వరరావు, ఎక్సైజ్ ఎస్ఐ ఆర్. విజయ్ భాస్కర్ లు ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అధికారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన ప్రాంతంలో వారి పదవీకాలం విజయవంతంగా ఉండాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా సజావుగా ఉద్యోగం సాగాలని ఆయన ఆకాంక్షించారు. మండలంలో అక్రమ మద్యం, గంజాయి వంటి వాటిపై ఉక్కుపాదం మోపి, యువత చెడుదారి పట్టకుండా చూడాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అధికారులకు సూచించారు.

## నవ సమాజ రూపశిల్పులు ఉపాధ్యాయులే

● వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం
● వాసవీ క్లబ్ అధ్యక్షులు మిట్టపల్లి శ్యామ్

**మణుగూరు, సెప్టెంబర్ 05 (ప్రజాజ్యోతి):** ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని బండారుగూడెం యుపిఎస్ పాఠశాల ఉపాధ్యాయులను శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వాసవీ క్లబ్ అధ్యక్షుడు శ్యామ్ మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయవృత్తి ఎంతో పవిత్రమైనదని, నవ సమాజ రూపశిల్పులు ఉపాధ్యాయులేనని అన్నారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ ను ఆద ర్శంగా తీసుకుని, అంకితభావంతో విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలన్నారు. సమాజానికి మంచి పౌరులను అందించాలన్నారు. అనంతరం హెచ్ ఎం సావిత్రి, ఉపాధ్యాయులను శాలువాతో సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో వాసవీ క్లబ్ ముఖ్యులు బండారు నర్సింహారావు, కడవెండి విశ్వనాథ గుప్తా, చిత్తలూరి రమేష్ బాబు, దింటకుర్తి బ్రహ్మయ్య, సముద్రాల కిషోర్, సుగ్గల సూర్యం, కొల్లూరి గౌరీ శంకర్ తదితరులు పాల్గొన్నారు.



### అంగన్వాడి కేంద్రాలకు
## మదర్ తెరిసా ఫౌండేషన్ చేయూత



**కల్లూరు, సెప్టెంబర్ 05 : ప్రజా జ్యోతి**దగురుపూజోత్సవం సందర్భంగా చంద్ర పట్ల గ్రామపంచాయతీ పరిధిలో మదర్ తెరిసా ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఆరు అంగన్వాడీ కేంద్రాలకు చాపలు, దుప్పట్లు అందజేశారు. అలాగే వృద్ధులకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మదర్ తెరిసా సేవలను స్మరించుకుంటూ ఆమె సేవా స్ఫూర్తిని కొనియాడారు. గురుపూజోత్సవాన్ని పురస్కరించుకొని అంగన్వాడీ ఉపాధ్యాయులను ఫౌండేషన్ నిర్వాహకులు వేము బాబురావు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ పర్యవేక్షకురాలు సుజాత ఉపాధ్యాయులు జ్యోతి, పద్మ, యశోద, మంగమణి, కృష్ణవేణి, ఆయాలు, తల్లులు పాల్గొన్నారు.

## విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించడంలో ఉపాధ్యాయుల కృషి ఎనలేనిది: కొండవీటి ఆరోగ్యం

మెదక్ సెప్టెంబర్ 5 (ప్రజా జ్యోతి)
విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించడంలో ఉపాధ్యాయుల కృషి ఎనలేనిదని ప్రధానోపాధ్యాయురాలు కొండవీటి ఆరోగ్యం అన్నారు. శనివారం గురుపూజోత్సవం సందర్భంగా మెదక్ జిల్లా పాపన్నపేట మండలం కొడపాక గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురుపూజోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించి, ఉత్తమ ఫలితాలు సాధించిన ఉపాధ్యాయు





లను ఘనంగా సన్మానించారు.
ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కొండవీటి ఆరోగ్యం మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ, వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తున్న ఉపాధ్యాయుల సేవలు మరువలేనివని కొనియాడారు. ఇలాంటి ప్రతిభావంతులైన ఉపాధ్యాయులు తమ పాఠశాలలో పనిచేయడం గర్వంగా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన స్థానిక సర్పంచ్ మాట్లాడుతూ ఉత్తమ గురువుల శిక్షణలో విద్యార్థులు విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. తల్లిదండ్రులకు, గ్రామానికి, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఉపాధ్యాయ వృత్తి ఎంతో గౌరవప్రదమైనదని, విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో గురువుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. 2024–25, 2025–26 విద్యా సంవత్సరాల్లో పదో తరగతి విద్యార్థినులు ఉత్తమ ఫలితాలు సాధించి పాపన్నపేట మండలంతో పాటు జిల్లా స్థాయిలోనూ ప్రతిభను చాటారని తెలిపారు. అలాగే పీరియాడిక్ టేబుల్ సాధనలో గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించడం పాఠశాలకు, గ్రామానికి గర్వకారణమని పేర్కొన్నారు. గురుపూజోత్సవం సందర్భంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవిత చరిత్రను స్మరించుకుంటూ, విద్యార్థులు ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఎంత ఎత్తుకు ఎదిగినా ఒదిగి ఉండే స్వభావాన్ని అలవరచుకోవాలని, గురువుల మార్గదర్శకత్వంలో మంచి వ్యక్తిత్వాన్ని నిర్మించుకోవాలని కోరారు. స్వయంగా తన కాళ్లపై తాను నిలబడే స్థాయికి ఎదిగి, సమాజానికి, దేశానికి ఉపయోగపడే గొప్ప పౌరులుగా తీర్చిదిద్దుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం ప్రధానోపాధ్యాయురాలు కొండవీటి ఆరోగ్యం జడ్పీహెచ్ఎస్ మరియు ఎంపీపీఎస్ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## 22-ఏ భూముల సమస్యపై 'చలో ఇందిరాపార్క్'లో పాల్గొన్న ఎమ్మెల్యే పాయల్ శంకర్

### రైతుల భూముల సమస్య కు శాశ్వత పరిష్కారం చూ పాలి ఎమ్మెల్యే పాయల్ శంకర్

ఆదిలాబాద్ బ్యూరో , సెప్టెం బర్ 5: (ప్రజా జ్యోతి )
22–ఏ భూముల జాబితా నుంచి రైతుల భూములను తొలగించి, వారికి పూర్తిస్థా యి హక్కులు కల్పించాలనే డిమాండ్‌తో బీజేపీ ఆధ్వ ర్యంలో శనివారం హైదరా బాద్‌లో నిర్వహించిన 'చలో ఇందిరాపార్క్' కార్యక్రమం



లో ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ పాల్గొని ప్ర సంగించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ 22–ఏ భూ ముల సమస్య కారణంగా రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది రైతులు తీవ్ర ఇబ్బం దులు ఎదుర్కొంటున్నారని అన్నారు.రైతుల భూముల ను 22–ఏ జాబితాలో చేర్చ డం వల్ల రిజిస్ట్రేషన్లు, క్రయ విక్రయాలు తదితర అంశా ల్లో రైతులు అనేక సమస్య లు ఎదుర్కొంటున్నారని తె లిపారు.రైతుల సమస్యలపై ప్రభుత్వం తక్షణమే స్పందిం చి, క్షేత్రస్థాయిలో వాస్తవ ప రిస్థితులను పరిశీలించి అ ర్హులైన రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశా రు. రైతుల భూములకు సం పూర్ణ హక్కులు కల్పించే వ రకు బీజేపీ తరఫున తమ పోరాటం కొనసా గుతుందని స్పష్టం చేశారు.ఈ సమస్య ను ఇక్కడితో వదిలిపెట్టేది లేదని, ఎల్లుండి జరిగే అసెం బ్లీ సమావేశాల్లో కూడా 22– ఏ భూముల సమస్యపై బీజే పీ ఎమ్మెల్యేలం పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని, ప్రభు త్వాన్ని ప్రశ్నించి రైతుల తర ఫున బలంగా మా వాణిని వినిపిస్తామని ఎమ్మెల్యే పా యల్ శంకర్ అన్నారు. రైతు లకు న్యాయం జరిగే వరకు అసెంబ్లీ వేదికగా కూడా త మ పోరాటాన్ని కొనసాగిస్తా మని స్పష్టం చేశారు.రైతుల భూముల సమస్యకు శాశ్వ త పరిష్కారం చూపి, వారికి న్యాయం చేయాల్సిన బా ధ్యత ప్రభుత్వంపై ఉందని ఎమ్మెల్యే పాయల్ శంకర్ పేర్కొన్నారు.

## కేసీఆర్ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలి

### రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్

హైదరాబాద్,సెప్టెంబర్5(ప్రజాజ్యోతి): బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తన ఎమ్మెల్యే పదవికి తక్షణమే రాజీనామా చేయాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు. ప్రజాప్రతినిధిగా తన బాధ్యతలు నిర్వర్తించని వ్యక్తి ఆ పదవిలో కొనసాగడం సమంజసం కాదని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ విషయమై ఈ నెల 6న హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద 'మహా ధర్నా' నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ ధర్నాకు సంబంధించిన సన్నాహక సమావేశంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో రాష్ట్రానికి వందేళ్ల నష్టం వాటిల్లిందని విమర్శించారు. "వెయ్యి రోజులుగా ఎమ్మెల్యేగా వేతనం తీసుకుంటున్న కేసీఆర్ అసెంబ్లీకి రావడం లేదని, కనీసం తన నియోజకవర్గ ప్రజలకు కూడా అందుబాటులో ఉండటం లేదు. ప్రతిపక్ష నేతగా ఆయన పూర్తిగా విఫలమయ్యారు" అని ఆరోపించారు. కేసీఆర్ వైఖరిని ప్రజల దృష్టికి తీసుకెళ్లడానికే ఈ నిరసన కార్యక్రమం చేపడుతున్నామని మంత్రి స్పష్టం చేశారు.

# కేసీఆర్ రాజీనామా చేసి ప్ర జా తీర్పును ఎదుర్కోవాలి

**కాంగ్రెస్ నేతల డిమాండ్**

**గత పదేళ్ల పాలనపై ప్రజల కు సమాధానం చెప్పాలి**

**డీసీసీ అధ్యక్షుడు డాక్టర్ నరేశ్ జాదవ్**

**కాంగ్రెస్ 1000 రోజుల పాల న పై ఆదిలాబాద్ లో భారి బైక్ ర్యాలీ**

ఆదిలాబాద్ బ్యూరో , సెప్టెం బర్ 5: (ప్రజా జ్యోతి )
తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రె స్ ప్రభుత్వం ప్రజా సంక్షే మం, అభివృద్ధికి ప్రాధాన్య తనిస్తూ సాగిస్తున్న పాలన



కు 1,000 రోజులు పూర్త యిన సందర్భంగా ఆదిలా బాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం భారీ ఎత్తున 1,000 రోజుల ప్రజా పాలన బైక్ ర్యాలీ నిర్వహిం చారు. కాంగ్రెస్ పార్టీ నాయ కులు, కార్యకర్తలు, యువ జన కాంగ్రెస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని ర్యాలీని విజయవంతం చేశారు.జిల్లా కాంగ్రెస్ కార్యాలయం నుం చి ప్రారంభమైన బైక్ ర్యాలీ కోమరం భీమ్ చౌక్, ఎన్టీఆర్ చౌక్, వినాయక్ చౌక్, డీటీసీ చౌక్, గాంధీ చౌక్, అంబేద్క ర్ చౌక్, నెహ్రూ రోడ్డు, నేతా జీ చౌక్, గర్ల్స్ హైస్కూల్ మీ దుగా తిరిగి డీసీసీ కార్యాల యానికి చేరుకుంది. మార్గ మధ్యంలో కాంగ్రెస్ శ్రేణులు ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వి వరించారు.

కేసీఆర్ రాజీనామా చేయా లి

అంబేద్కర్ చౌక్‌లో ఏర్పాటు చేసిన సభలో డీసీసీ అధ్య క్షుడు డాక్టర్ నరేశ్ జాదవ్ తో పాటు పలువురు కాంగ్రె స్ నాయకులు ప్రసంగించా రు. ఈ సందర్భంగా గత ప దేళ్ల బీఆర్ఎస్ పాలనపై కాంగ్రెస్ నాయకులు విమ ర్శలు చేశారు.పదేళ్ల పాటు రాష్ట్రాన్ని పాలించిన కేసీ ఆ ర్ తన పాలనకు సంబంధిం చిన ప్రజా సమస్యలపై స మాధానం చెప్పాలని, రాజ కీయ బాధ్యత స్వీకరించి రా జీనామా చేసి ప్రజా తీర్పు ను ఎదుర్కోవాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశా రు. రేషన్ కార్డులు, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు తదితర అంశాల్లో ప్రజలు ఎదుర్కొ న్న సమస్యలకు గత ప్రభు త్వం సమాధానం చెప్పాల్సి న అవసరం ఉందన్నారు.
డీసీసీ అధ్యక్షుడు డాక్టర్ న రేశ్ జాదవ్ మాట్లాడుతూ గ త ప్రభుత్వ హయాంలో పెం డింగ్‌లో ఉన్న ప్రజా సమస్య లను కాంగ్రెస్ ప్రభుత్వం ఒ క్కొక్కటిగా పరిష్కరించే ది శగా చర్యలు చేపడుతోం ద న్నారు. సంక్షేమ పథకాల ప్ర యోజనాలను అర్హులైన ప్ర జలకు అందించడంతో పా టు అభివృద్ధి కార్యక్రమాల కు ప్రభుత్వం ప్రాధాన్యత ఇ స్తోందని తెలిపారు.



వ్యక్తిగత విమర్శలు కాకుం డా ప్రజా సమస్యలపై చర్చ

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పై బీఆర్ఎస్ నాయ కులు చేస్తున్న విమర్శలకు కాంగ్రెస్ నాయకులు స్పం దించారు. వ్యక్తిగత విమర్శ లకు పరిమితం కాకుండా ప్రజా సమస్యలు, నిరుద్యో గం, రైతుల సమస్యలు, సం క్షేమం, అభివృద్ధి వంటి అం శాలపై రాజకీయ చర్చ జర గాలని వారు పేర్కొన్నారు.
కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ విధానాలపై కూడా కాంగ్రెస్ నాయకులు తమ అభిప్రా యాలను వెల్లడించారు. ధ రల పెరుగుదల, నిరుద్యో గం, రైతుల సమస్యలు, సా మాన్య ప్రజల సంక్షేమం వం టి అంశాలపై కేంద్ర ప్రభు త్వం మరింత దృష్టి సారిం చాల్సిన అవసరం ఉంద న్నారు.కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేసి రాహుల్ గాంధీ ని ప్రధానమంత్రి గా చేయటమే కాంగ్రెస్ పార్టీ నా యకుల కార్యకర్తల లక్ష్యం అని అన్నారు. రాబోయే రో జుల్లో పార్టీ నాయకులు, కా ర్యకర్తలు ఐక్యంగా పనిచేసి కాంగ్రెస్ పార్టీని గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేయాలని నాయకులు పి లుపునిచ్చారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసు కెళ్లాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ సోయం బాపురావు, బోథ్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆడే గజేందర్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లెపూల నరస య్య, మార్కెట్ కమిటీ చైర్మ న్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి, మాజీ డీసీసీ అధ్యక్షుడు సా జిద్ ఖాన్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గండ్రత్ సుజాత, అల్లూరి సంజీవరెడ్డి, ఐ ఎన్ టీయూసీ నాయకుడు ము నిగేలా నర్సింగ్,యూత్ కాం గ్రెస్ నాయకుడు చరణ్ గౌ డ్, జిల్లా మీడియా కో ఆర్డి నేటర్ మేకల జితేందర్, ఎ స్సీ సెల్ చైర్మన్ పరమేశ్వర్ కాంగ్రెస్ నాయకులు, కార్యక ర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొ న్నారు.

## ఉయికె శిరీష హత్య ఘట న దోషిని వెంటనే ఎన్ కౌంట ర్ చేయాలి -

### ఆదివాసీ సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కోవ దౌల త్ రావు మొకాశి డిమాండ్

### గుడిహత్నూర్ లో భారీ కొవ్వొత్తుల ర్యాలీ

గుడి హత్నూర్, సెప్టంబర్ 5, (ప్రజా జ్యోతి ) :
తుక్కుగూడ ప్రైమ్ కేర్ హా స్పిటల్ లో నర్సుగా విధులు నిర్వహిస్తున్న ఆదివాసీ ఆడ బిడ్డ ఉయికె శిరీషను అత్యా చారం చేసి అత్యంత దారు ణంగా, కిరాతకంగా హింసిం చి హత్య చేసిన దుండగుడి ని వెంటనే ఎన్ కౌంటర్ చే యాలని డిమాండ్ చేస్తూ ఆ దివాసీ సేన, ఆదివాసీ



మ హిళా సేన ఆదిలాబాద్ జి ల్లా కమిటీల ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి గుడి హ త్నూర్ లో భారీ కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాల జవహర్ నగర్ నుండి గుడి హత్నూర్ బస్ స్టాండ్ వరకు వందలాది మంది వి ద్యార్థులు, యువకులు, మ హిళ లు కొవ్వొత్తులతో నిర సన తెలిపారు. "ఉయికె శిరీ షకు న్యాయం చేయాలి, దో షుల ను ఉరితీయాలి" అం టూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆ దివాసి సేన తెలంగాణ రా ష్ట్ర అధ్యక్షులు కోవ దౌలత్ రావు మొకాశి మాట్లాడు తూ శిరీష హత్య ఆదివాసీ సమాజానికే అవమానమ ని, ఇది కేవలం ఒక హత్య కాదు ఆదివాసీ ఆడబిడ్డల ఆత్మగౌరవం పై దాడి అని అన్నారు. ప్రైమ్ కేర్ హాస్పి టల్ యాజమాన్యం నిర్లక్ష్యం వల్లే ఈ దారుణం జరిగింద ని ఆరోపించారు.

ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన అంశాలు:

నిందితుడు హాసం ను వెం టనే ఎన్ కౌంటర్ చేయాలి. ప్రైమ్ కేర్ హాస్పిటల్ యా జమాన్యంపై ఎస్సీ ఎస్టీ అ ట్రాసిటీ కేసు నమోదు చే యాలి. హాస్పిటల్ లైసెన్స్ రద్దు చేసి వెంటనే సీజ్ చే యాలి. బాధిత



కుటుంబా నికి కోటి రూపాయల పరి హారం, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి.
భవిష్యత్తులో ఇలాంటి ఘ టనలు జరగకుండా కఠిన చ ట్టాలు తీసుకురావాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో ఆదివాసీ సేన రా ష్ట్ర అధ్యక్షులు కోవ దౌలత్ రావు మొకాశి, జిల్లా అ ధ్య క్షులు రాయిసిడాం జంగు ప టేల్, యువ నాయకుడు ఉ ర్వేత రోహిత్, జిల్లా కోశా ధి కారి ఉయిక శ్యాంరావు, వి ద్యార్థి సేన జిల్లా అధ్యక్షులు కోట్నక గణేష్, కార్యదర్శి కుంరం చత్రుఘున్, ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా ఉపా ధ్యక్షులు మేస్రం మోహన్, గుడిహత్నూర్ పట్టణ అధ్య క్షులు తోడషం లక్ష్మణ్, కుం రం విష్ణు, నైతం గణేష్ మ హిళా సేన నాయకురాళ్లు తోడషం ధనలక్ష్మి , గేడం సా యికుమారి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పాలనలో భూముల కష్టాలు..

మొదటిపేజీ తరువాయి..

నిర్ణయాల వల్ల ప్రజలకు అందిన భూముల విషయంలో ప్రస్తుతం ఇబ్బందులు ఎదురవుతున్నాయని హరీష్ రావు ఆరోపించారు. కేసీఆర్ ప్రభుత్వం హయాంలో మంచిర్యాల జిల్లాలో ప్రజలకు పట్టాలు అందించేందుకు జీవో 76ను తీసుకువచ్చామని హరీష్ రావు తెలిపారు. ఈ జీవో ద్వారా అర్హులైన పలువురు ప్రజలకు భూములకు సంబంధించిన పట్టాలు పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. ప్రజలకు సౌకర్యం కల్పించడం, భూములపై వారికి హక్కులు కల్పించడమే లక్ష్యంగా అప్పటి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని ఆయన అన్నారు. అయితే ప్రస్తుతం అధికారంలో ఉన్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం జీవో 22ఏను తీసుకువచ్చి గతంలో పంపిణీ చేసిన పట్టా భూములను నిషేధిత జాబితాలో చేర్చిందని హరీష్ రావు ఆరోపించారు. దీనివల్ల పట్టాలు ఉన్నప్పటికీ ఆయా భూములకు సంబంధించిన లావాదేవీలు, ఇతర వ్యవహారాల్లో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన పేర్కొన్నారు. తమ భూముల విషయంలో స్పష్టత లేకపోవడంతో పలువురు ప్రజలు ఆందోళన చెందుతున్నారని హరీష్ రావు తెలిపారు. ప్రభుత్వం వెంటనే ఈ సమస్యను పరిష్కరించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని డిమాండ్ చేశారు. గతంలో ప్రభుత్వం జారీ చేసిన పట్టాలకు సంబంధించిన అంశాలను పరిగణనలోకి తీసుకుని తగిన నిర్ణయం తీసుకోవాలని కోరారు. మంచిర్యాల జిల్లాతో పాటు కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలోనూ హరీష్ రావు పర్యటించి స్థానిక పరిస్థితులను పరిశీలించారు. ప్రజల నుంచి సమస్యలను తెలుసుకుని వారికి అండగా ఉంటామని తెలిపారు. భూములు, పట్టాలకు సంబంధించిన సమస్యలపై బీఆర్ఎస్ ప్రజల తరఫున పోరాటం చేస్తుందని చెప్పారు. జీవో 76, జీవో 22ఏకు సంబంధించిన అంశంపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని హరీష్ రావు కోరారు. పట్టా భూములను నిషేధిత జాబితాలో చేర్చడం వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఆయన అన్నారు.

## ఈనెల 7 నుంచి అసెంబ్లీ సమావేశాలు

మొదటిపేజీ తరువాయి..

తీసుకోవాలని శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ఆదేశించారు. సభ్యులు కోరిన సమాచారాన్ని సాధ్యమైనంత త్వరగా అందించాలని అధికారులకు సూచించారు. సమావేశాల నిర్వహణ, వసతులు, భద్రతా ఏర్పాట్లపై స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి శాసన వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఆర్థిక శాఖ అధికారులు, డీజీపీ, పోలీసు ఉన్నతాధికారులు హాజరయ్యారు. గత సమావేశాల కంటే వేగంగా, సమన్వయంతో పనిచేయాలని అధికారులకు ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి సూచించారు. ఈసారి అసెంబ్లీ సమావేశాలు హాట్ హాట్‌గా జరిగే అవకాశం ఉందని గుత్తా అన్నారు.సభకు సంబంధించిన అన్ని శాఖల అధికారులు సమావేశాల సమయంలో అందుబాటులో ఉండాలని శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ఆదేశించారు. సభ్యులకు అందించే మెటీరియల్‌ను తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ భాషల్లో ముందుగానే అందించాలని సూచించారు. సభ లోపల, బయట ప్రశాంత వాతావరణం ఉండేలా చర్యలు తీసుకోవాలని స్పీకర్, ఛైర్మన్ ఆదేశాలు జారీ చేశారు. ధర్నాలు, రాస్తారోకోలు జరగకుండా పోలీసు శాఖ అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇంటెలిజెన్స్ సమాచారం వేగంగా అసెంబ్లీ అధికారులకు చేరేలా సమన్వయం చేయాలని ఆదేశించారు. సమావేశాల నిర్వహణ కోసం నోడల్ అధికారులను నియమించాలన్నారు.సభ్యుల ప్రశ్నలకు సంబంధించిన సమాధానాలను ఒకరోజు ముందే అందించాలని అధికారులను మంత్రి శ్రీధర్ బాబు ఆదేశించారు. ప్రతి శాఖ నుంచి ఒక అధికారి ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఉభయ సభల సమావేశాలు ప్రభుత్వ కార్యనిర్వాహక వ్యవస్థ సమర్థతకు నిదర్శనమని శ్రీధర్ బాబు అన్నారు. ప్రభుత్వం తరఫున సమావేశాలకు పూర్తి స్థాయిలో సహకారం అందిస్తామని శ్రీధర్ బాబు హామీ ఇచ్చారు. ఈ వర్షాకాల సమావేశాల్లో పలు కీలక బిల్లులు ప్రవేశపెట్టడంతో పాటు, ప్రజలు ఎదుర్కొంటున్న పలు ముఖ్యమైన సమస్యలపై సుదీర్ఘంగా చర్చించే అవకాశాలు ఉన్నాయి. మరోవైపు, ప్రజా సమస్యలపై ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు విపక్షాలు కూడా సిద్ధమవుతున్నాయి. దీంతో ఈసారి వర్షాకాల సమావేశాలు వాడీవేడిగా సాగే సూచనలు కనిపిస్తున్నాయి. వర్షాకాల సమావేశాలు ఎన్ని రోజుల పాటు కొనసాగుతాయనేది బిజినెస్ అడ్వైజరీ కమిటీ–బీఏసీ సమావేశంలో నిర్ణయించనున్నారు. రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలు, కొత్త బిల్లుల ఆమోదం లాంటివి ప్రభుత్వ అజెండాగా ఉంటాయి.



# 264 ఎకరాల్లో భారీ ప్రాజెక్ట్..

మొదటిపేజీ తరువాయి..

ఈ మౌలిక సదుపాయాలను నిర్మించి నిర్వహించేందుకు హైపర్‌వాల్ట్, దాని భాగస్వాములు కలిసి రూ.70,000 కోట్ల వరకు పెట్టుబడి పెట్టనున్నారు. కస్టమర్ల అవసరాలు, టెక్నాలజీలో వచ్చే మార్పులను బట్టి ఈ ప్రాజెక్ట్‌ను దశలవారీగా చేపట్టనున్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఈ ప్రాజెక్ట్‌ను రాష్ట్రానికి, దేశానికి "చారిత్రాత్మకమైనది"గా అభివర్ణించారు. ఏఐ విప్లవంలో హైదరాబాద్ ఇప్పుడు ప్రపంచ స్థాయిలో ముందంజలో ఉందని ఆయన అన్నారు. ముఖ్యంగా ఏఐకి అవసరమైన మౌలిక సదుపాయాలపై హైదరాబాద్ దృష్టి పెడుతోందని చెప్పారు. "ఈ దశాబ్దం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ది. ఏఐ మోడల్స్, వాటిని నడిపించే కంప్యూటింగ్ సామర్థ్యం వేగంగా ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలుగా మారుతున్నాయి. ఈ కంప్యూటింగ్ సదుపాయం తెలంగాణలో ఉండటం మనకు ఒక అదనపు ప్రయోజనం" అని రేవంత్ రెడ్డి అన్నారు. డేటా సెంటర్ క్యాంపస్ నిర్మాణంలో గ్రీన్ ఎనర్జీని ఉపయోగించడంతో పాటు, నీటి వినియోగాన్ని సమతుల్యం చేసే డిజైన్ విధానాలను పాటించనున్నట్లు కంపెనీ తెలిపింది.టీసీఎస్ సీఈఓ, మేనేజింగ్ డైరెక్టర్ కె. కృతివాసన్ మాట్లాడుతూ, ఈ ప్రాజెక్ట్ తమ "ఇన్‌ఫ్రాస్ట్రక్చర్–టు–ఇంటెలిజెన్స్" వ్యూహాన్ని మరింత ముందుకు తీసుకెళ్తుందని చెప్పారు. ఏఐకి సిద్ధంగా ఉండే మౌలిక సదుపాయాలను టీసీఎస్ క్లౌడ్, ఏఐ, ఎంటర్‌ప్రైజ్ సామర్థ్యాలతో కలిపి ఈ ప్రాజెక్ట్‌ను అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. "ప్రపంచవ్యాప్తంగా ఉన్న కస్టమర్ల అవసరాలను తీర్చేందుకు హైదరాబాద్‌కు అవసరమైన స్థాయి, ప్రతిభ, టెక్నాలజీ ఎకోసిస్టమ్ ఉన్నాయి" అని కృతివాసన్ అన్నారు. ఈ భారీ పెట్టుబడి ద్వారా ఏఐ, డేటా సెంటర్ల రంగంతోపాటు విద్యుత్, కూలింగ్, నెట్‌వర్కింగ్, నిర్మాణం, ఇంజినీరింగ్, ఆపరేషన్స్ వంటి అనుబంధ రంగాల్లో కొత్త అవకాశాలు ఏర్పడనున్నాయి. పర్యావరణానికి అనుకూలంగా గ్రీన్ ఎనర్జీ, వాటర్–న్యూట్రల్ డిజైన్‌తో ఈ క్యాంపస్‌ను అభివృద్ధి చేయనున్నారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన చర్చలకు 2026 జనవరిలో దావోస్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, టాటా సన్స్ ఛైర్మన్ ఎన్.చంద్రశేఖరన్ మధ్య జరిగిన సమావేశం నాంది పలికింది. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం, టీసీఎస్ ప్రతినిధులతో పలుమార్లు చర్చలు జరిపి కొద్ది నెలల్లోనే ప్రాజెక్టును కార్యరూపంలోకి తీసుకొచ్చాయి.దేశంలోని మరో ఐదు రాష్ట్రాల నుంచి పోటీ ఉన్నప్పటికీ తెలంగాణ ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టును సాధించింది. ఈ ప్రాజెక్టుతో హైదరాబాద్‌ను గ్లోబల్ ఏఐ, డేటా సెంటర్ హబ్‌గా తీర్చిదిద్దాలన్న ప్రభుత్వ లక్ష్యం మరింత చేరువైంది. ఈ కీలక సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, ప్రభుత్వ సలహాదారు కె. రామకృష్ణారావు, ఇన్వెస్ట్ తెలంగాణ సీఈఓ బి.అజిత్‌రెడ్డి, టీజీఐఐసీ ఎండీ కె. శశాంక, పరిశ్రమల శాఖ ప్రత్యేక కార్యదర్శి కృష్ణాదిత్య, డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రీస్ నిఖిల్ చక్రవర్తి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.




Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967